VISALAANDHRA Phone No. 75301 ఉదయం ☆★☆ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

704784

సంపుటి 26 సంచిక 119 | విజయవాడ 23—8—76 సోమవారం | 6 పేజీలు 25 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7_60	రు. 8_10
3 నెలలకు	22_60	24_30
6 నెలలకు	44_00	47_60
సంవత్సరమునకు	88_00	95_20

ఈరేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును

ఫిలిప్పైన్సు భూకంపంలో 8 వేల మంది మృతి

మనీలా, ఆగస్టు 22

గత వారంలో దక్షిణ ఫిలిప్పైన్సులో సంభవించిన భూకంపంలో మొత్తం మృతుల సంఖ్య వాస్తవమని వార్తాసహా 8 వేలు వుంటుందని అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ నేడిక్కడ తెలియజేశారు.

పత్రికా స్వేచ్ఛ అంటే పశ్చిమదేశాల స్వేచ్ఛకాదు

ఇంటర్ ప్రెస్ విలేకరి మందలింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 22

పశ్చిమ దేశాలకు సాంకేతిక శక్తి ఉంది గనుక "పత్రికా స్వేచ్ఛ అంటె ఈ అంశాన్ని కంట్రోలు చేసేందుకు పశ్చిమ దేశాలకు స్వేచ్ఛకు మారు పేరు కాదు" అని ఇంటర్ ప్రెస్ సర్వీస్ లండన్ విలేకరి నేడు మందలించారు.

లండన్ పత్రిక డైలీ టెలిగ్రాఫ్‌లో ఆయన ఒక లేఖ రాశారు. సమాచార స్వేచ్ఛకు అసలు ప్రమాదం వచ్చేది పైన్ని పేరు యాజమాన్యాన వున్న పశ్చిమ వార్తా సంస్థలకు వక్కాణ్యాయం ఏర్పరిచే దేశాల నుండికాదు. "తమ రైఫిళ్లతోపాటు సిద్ధాంత ప్రచారాన్ని ఎగుమతి చేసే" పశ్చిమ విలేకరుల నుండే అసలు ముప్పు వస్తోందని ఫిలిప్ కెల్లి రాశారు.

పోటీ అనేది సమాన ప్రాతిపదికపై మొదలు కావడం అసాధ్యం. ఎందుకంటె కొత్తగా వచ్చేవారు చరిత్రతో పోటీ పడాలి. పశ్చిమ దేశాలకు పేరుకుపోయిన వనరులతో పోటీ పడడానికి తగిన సాధన సంపత్తి కావాలంటే తృతీయ ప్రపంచంలో ప్రభుత్వాలే ప్రధానమైనవి.

"ఆ మాటకొస్తే పశ్చిమ వార్తాసంస్థలే నిష్పాక్షికంగా వార్తలివ్వడం, ఇతరులు మాత్రమే తమ వాదనను వార్తల్లో రుద్దడం అనేది జరగడంలేదు. ప్రపంచ సంఘర్షణలకు అతీతంగా నిలిచి, వాటిని వివరించే మహాద్భుతశక్తి పశ్చిమదేశాల్లో ప్రధాన పత్రికలకు సంపాదకత్వం వహించేవారికి ఎలా వచ్చిందో కాస్త చెప్పగలిగితే బాగుంటుంది"

"తమ వార్తలను లండన్, పారిస్, న్యూయార్కుల్లో తిరగ రాసిన వార్తలు చదివితే తమ గురించి తామే సరిగా తెలుసుకోవాలని తృతీయ ప్రపంచ దేశాలు అనుకుంటే పశ్చిమ పత్రికలవారి అహం దెబ్బ తింటుందేమో"

"అమెరికా గురించి రష్యనులు రాసింది రష్యా గురించి అమెరికన్‌లు రాసిన సమాచారం మాత్రమే మీ పత్రికల్లో వస్తుందంటే మీకెలా వుంటుంది?"

"తమ కోవ భావాలకు పశ్చిమ పత్రికల యాజమానులూ ఎడిటర్లు, ప్రయోజనాలకూ అనుగుణంగా వార్తలు రాసిచ్చే పరిస్థితి రంగంలో పెట్టుకోవడాన్ని పశ్చిమ దేశాలు మరిగాయి. కానీ ఈ దేశంలో అలాంటి కోవ భావాలను ఎంతో మంది పట్టించుకోవడం లేదు"

"ఇప్పుడున్న వార్తాసంస్థలూ, పత్రికల సమాచారం ఎవరికైనా నచ్చకపోతే కష్టంగానైనా పోటీకి దిగక తప్పేదిలేదు ప్రస్తుత ప్రచార సాధనాలకు దశాబ్దాలుగా పేరుకున్న నిల్వలున్నాయి" అని స్పష్టం చేశారు,

ఉటోపియాపై వైకింగ్ దిగేందుకు నిర్ణయం

పసడేనా, ఆగస్టు 22

వైకింగ్ - 2 అంతరిక్ష నౌకను అంగారక గ్రహంపై మైదాన ప్రాంతం వంటి "ఉటోపియా ప్లానిటి"లో దింపాలని అమెరికన్ శాస్త్రజ్ఞులు నిర్ణయించారు.

ఆగస్టు 7 నుండి ఆ గ్రహం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న ఆ నౌకా ఉటోపియాలో దిగితే ప్రయోగం జయప్రద మవుతుందని ఆశిస్తున్నారు.

సెప్టెంబర్ 3న అంగారక గ్రహంపై వైకింగ్ - 2 దిగుతుందని గత రాత్రి ప్రకటించారు.

భారత్ చెకోస్లోవేకియా దేశాలమధ్య పెంపొందిన వాణిజ్యం

ప్రాగ్, ఆగస్టు 22

గత సంవత్సరం చెకొస్లొవేకియాతో భారత్ రు. 95 కోట్ల వ్యాపారం చేసింది. ఇది గత 15 సంవత్సరాల్లో రెండు దేశాల మధ్య వాణిజ్యం మూడు రెట్లు పెరిగిపోయింది

రెండు దేశాల మధ్య వాణిజ్యం, ఆర్థిక సంబంధాలు 1957లో ప్రారంభమయ్యాయి పరస్పర ప్రయోజనాలతో మొదటి వాణిజ్య, చెల్లింపుల ఒప్పందం దిగ్విజయంగా నెరవేరింది

భారత్‌లో సుమారు 60 పారిశ్రామిక ప్రాజెక్టుల నిర్మాణంలో చెకొస్లొవేకియా పాలుపంచుకొంది వాటిలో మెటల్ వర్కింగ్ యంత్రాలు భారీవిద్యుత్ ఉత్పాదక పరికరాలు ట్రాక్టర్ల ఉత్పత్తి, మోటారు సైకిళ్ళ ఉత్పత్తి మొదలగువాటిలో ఆ దేశం సహాయపడింది.

ఈ 15 సంవత్సరాల కాలంలో 2 వేల మందికిపైగా వివిధ రంగాల్లోని ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చింది. భారత్‌నుండి, జనపనార, ఇనుము, మాంగనీస్, నూలు, తోళ్లు, ఇతర విడిభాగాలను కూడా అదేశం దిగుమతి చేసుకొంది. ఇంకా అనేక రంగాల్లో పరస్పర సహకారాలు పెంపొందాయి.

బోటు ప్రమాదంలో 15 మంది మృతి

లక్నో, ఆగస్టు 21

హమీర్‌పూర్ జిల్లాలోని బెత్వా నదిలో నేడు ఒక పెద్ద బోటు మునిగిపోవడంతో 15 మంది ప్రయాణీకులు నీట మునిగిపోయారు.

శాంతియుతంగా కొరియా పునరేకీకరణ: అలీనసభ పిలుపు

కొలంబో, ఆగస్టు 22

ఉత్తర దక్షిణ కొరియాలు "శాంతియుతంగా బయటి జోక్యం లేకుండా" పునరేకీకృతం కావాలని అలీన శిఖరాగ్ర సభ పిలుపిచ్చింది.

రాజకీయ ప్రకటనకు ఉత్తర కొరియా ప్రతిపాదించిన సవరణ మేరకు ఈ అంశంపై తీర్మానం ఆమోదించబడింది. 1972 జూలై 4న రెండు కొరియాల సంయుక్త ప్రకటన ప్రాతిపదికగా పునరేకీకరణ జరగాలని తెలిపింది.

దక్షిణకొరియానుండి విదేశీ సేనలన్నీ వైదొలగాలి. అక్కడ విదేశీ సైనిక స్థావరాలను ఐ.రా.స సైనిక కమాండ్‌ను రద్దు చేయాలి. కొరియా సైనిక సంధిస్థానే సుస్థిర శాంతి ఒప్పందం జరగాలని కోరింది,

అమెరికా కవ్వింపు

కొరియా సంధి గ్రామం పాన్‌ముంజోమ్‌లో నిన్న అమెరికా సేనలు మళ్ళీ కవ్వింపుకు తలపడ్డాయని ఉత్తరకొరియా వెల్లడించింది.

అమెరికా దళాలతోసహా 300 మందికి పైగా సైనికులు ఆ సంయుక్త భద్రతామండలంలో ప్రవేశించి, ఒక చెట్టునరికి, తమపక్షంలోని గస్తీ కేంద్రాలను ధ్వంసంచేసి, పెద్ద ట్రక్కుతో అక్కడి తీగలన్నీ నాశనం చేశారని పేర్కొంది. కొత్తగా ఘర్షణలు జరిగినట్టు తెలపలేదు

చెట్టు కొట్టిన విషయాన్ని సియోల్‌లోని ఐరాస కమాండ్ నిన్న ఉదయం ప్రకటించింది. గత బుధవారం ఇలాగే చెట్టుకొట్టగా జరిగిన ఘర్షణలో ఇద్దరు అమెరికా ఆఫీసర్లు మరణించారు. ఫలితంగా మొదట దక్షిణ కొరియా, తర్వాత ఉత్తర కొరియాలు యుద్ధ సన్నద్ధమయ్యాయి. దక్షిణ కొరియాకు కొద్ది రోజుల నుండే ఆయుధ సరఫరా ఉధృతంచేసిన అమెరికా యుద్ధ విమానాల రవాణా ఉధృతం చేసింది. ఉత్తర కొరియాను బెదిరించి లొంగదీసేందుకు అమెరికా విమానాల వాహక నౌక 'మిడ్వే' ఇంకా యుద్ధ నౌకల దిశం పయనమయ్యాయి

మిర్చి సేకరణ; పశుగ్రాసం సప్లయి

తుత్తికూడి జిల్లాలో

తుత్తికూడి, ఆగస్టు 22

తుత్తికూడిజిల్లాలో ధరలు పడిపోయినందున, రైతులనుండి మిర్చిని సహేతుకమయిన ధరలకు సేకరించాలని తమిళనాడు ప్రభుత్వం రాష్ట్ర పౌర సరఫరాల శాఖను ఆదేశించింది.

ప్రారంభంలో 2000 టన్నుల మిర్చి సేకరిస్తామని ఈ సేకరణ కార్యక్రమం రేపటి నుండి శంకరన్ కోయిల్, పావూర్ సత్రం కేంద్రాల్లో ప్రారంభిస్తామని జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణ నేడు సమాచార విలేకరికి చెప్పారు.

ఇటీవల గవర్నర్ పర్యటన సందర్భంగా రైతులు తెలుపుకొన్న ఇబ్బందులను పరిశీలించి ఈ చర్య తీసుకున్నట్లు ఆయన చెప్పారు.

జిల్లాలోని వర్షాభావ ప్రాంతంలో పశుగ్రాసం కొరతను తీర్చేందుకుకూడా ఏర్పాటు చేసినట్టు ఆయన తెలియజేశారు.

మద్రాసులోని రాజస్తాన్ అసోసియేషన్ పశుగ్రాసం సేకరణకు అంగీకరించింది. దానిని ప్రస్తుత ధరలో 50 శాతానికి అంటే కిలో 30 నుండి 35 పైసలకు సప్లయి చేస్తారు. రైతుకు కనిష్ఠంగా 30 కిలోలు, గరిష్ఠంగా 300కిలోలు ఇస్తారు.

రు. 58 లక్షల వజ్రాల పట్టివేత

న్యూఢిల్లీ, ఆగస్టు 22

సుమారు రు. 58 లక్షల విలువగల వజ్రాలను భారత్ నుండి దొంగరవాణా చేస్తుండగా రెండువిమానాలనుండి స్వాధీనం చేసుకున్నారు. వీటిని బొంబాయి నుండి ఢిల్లీకి ఆగస్టు 19వ తేదీన తీసుకొని వచ్చినట్లు విమానాల, రెవిన్యూ డైరెక్టరేట్ అధికార్లు తెలిపారు.

గత అనేక సంవత్సరాల్లో ఇంత పెద్ద మొత్తంలో ఒకేసారి లభించడం ఇదే మొదటిసారి అని చెప్పారు.

పథకం ప్రకారం ఒకగ్రూపు బొంబాయి ఢిల్లీ, హాంకాంగ్, లండన్ మధ్యస్మగ్లింగ్ కార్యకలాపాలు సాగిస్తున్నట్లు వారు అభిప్రాయపడ్డారు.

గుడలోప్‌లో అగ్ని పర్వతం ప్రేలుడు, భూకంపం ముప్పు

పాయింట్-ఎ-పీటర్ (గుడలోప్) ఆగస్టు 22

కరేబియన్ సముద్రంలోని ఈ దీవిలో అగ్నిపర్వతం బద్దలు కానుండగా 52 భూప్రకంపనలు సంభవించాయి.

సౌఫ్రియర్ అగ్ని పర్వతం నిన్న 60 మీటర్ల ఎత్తున పొగలు కక్కిందని శాస్త్రజ్ఞులు చెప్పారు. దీవిచుట్టు ప్రక్కల ప్రాంతాల్లోని 2000 మంది ప్రజలు ఇళ్ళు ఖాళీ చేసి దూరంగా వెళ్ళి అత్యవసర శిబిరాల్లో తలదాచుకున్నారు

గుడలోప్‌లో సాధారణ స్థితి రాగలదని ఫ్రెంచి వలస పాలక మంత్రి స్టర్న్ ఆశాభావం ప్రకటించారు.

దేశంలోకల్లా పెద్ద ఇనుప ఖనిజ నిక్షేపం

బీహార్‌లోని చిరియా వద్ద

దుర్గాపూర్, ఆగస్టు 22

బీహార్‌లోని మనోహరపూర్ సమీపంలోని చిరియా వద్ద ఇనుపఖనిజ నిక్షేపాన్ని ఉన్నట్లు ఖనిజాల అన్వేషణ కార్పొరేషన్ ఈ విషయాన్ని వెల్లడించిందని భారత ఉక్కు అధికార వర్గాలు వెల్లడించాయి. బహుశా దేశంలో అతిపెద్ద నిక్షేపం కావచ్చునని భావిస్తున్నారు.

మొదటి దశ సర్వేగా ఈ ప్రాంతంలో 6,900 మీటర్ల లోతుగా డ్రిల్లింగ్ కార్యక్రమం ముగిసింది రెండవ దశ కార్యక్రమం త్వరలో ప్రారంభమవుతుంది.

అక్కడ కనీసం 197 కోట్ల టన్నుల ఇనుప నిక్షేపాలు ఉండవచ్చునని ఆ వర్గాలు తెలిపాయి.

హరిజనులకు రుణాల పంపిణీ ఖమ్మంజిల్లా కలెక్టరుచే

ఖమ్మం, ఆగస్టు 22

ఆర్థిక తోడ్పాటు పథకాల క్రింద ఖమ్మం పంచాయతీసమితిలోని చెరువు మాధారం చెందిన 132 హరిజన కుటుంబాలకు షెడ్యూల్డు కులాల ఆర్థిక కార్పొరేషన్ మంజూరు చేసిన రు. 47,600 మేరకు స్వల్పకాలిక రుణాలను జిల్లా కలెక్టర్ శ్రీ పి.వి.ఆర్.కె. ప్రసాద్ నిన్న పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ జిల్లాలో బలహీన వర్గాలవారి కుటుంబాలకు 30 వేల ఇళ్ళ స్థలాల సౌకర్యం కల్పించే కార్యక్రమాన్ని ఈ సంవత్సరాంతానికి పూర్తి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

కనీస పెట్టుబడులతోనే వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించవలసిందిగా ఆయన హరిజనులకు, సన్నకారు రైతులకు ఉద్బోధించారు.

జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శ్రీ జె. కొండలరావు సభకు అధ్యక్షత వహిస్తూ, హరిజనుల సంక్షేమానికై ప్రభుత్వం చేపట్టిన వివిధ ఆర్థిక తోడ్పాటు పథకాలను వివరించారు.

అంతకుముందు, గ్రామ హరిజన నాయకుడు శ్రీ యన్. వెంకటరత్నం అతిథులకు స్వాగతం పలికారు.

శ్రీ వీరభద్రరావు మృతి

హైదరాబాద్, ఆగస్టు 22

ఎ. పి. యస్. ఆర్. టి. సి. కార్పొరేషన్ కార్యదర్శి శ్రీ పి. వీరభద్రరావు గుండెపోటువల్ల ఈ మధ్యాహ్నం 2 గంటలకు గాంధీఆస్పత్రిలో మరణించారు, ఆయన వయస్సు 43 సంవత్సరాలు.

ఆయనకు భార్య నలుగురు పిల్లలున్నారు. రేపు అంత్యక్రియలు జరుగుతాయి

ఆయన ఆంధ్రప్రభ మాజీ ఎడిటర్ శ్రీ నండిశాస్త్రుల నాగేశ్వరరావు కుమారుడు

(వి ఎ.)

ప్రత్యేక రైళ్లద్వారా ఎరువుల సరఫరా

మద్రాసు, ఆగస్టు 22

ప్రభుత్వ రంగంలో మద్రాసు ఫర్టిలైజర్ కంపెనీ ఆంధ్రప్రదేశ్‌లోని రైతుల సత్వర అవసరాల దృష్ట్యా "సత్వర రవాణా పథకం" ద్వారా ప్రత్యేక రైళ్లలో ఎరువులను పంపుతున్నారని అధికార ప్రకటన తెలియజేస్తున్నది.

ఈ సత్వర రవాణా పథకం ద్వారా ఎరువులు రాష్ట్రంలోని వివిధజిల్లాలకు చేరుకునేందుకు ఎక్కువలో ఎక్కువ మూడు రోజులు మాత్రమే పడుతుంది. ఇదే విధంగా ఈ ఎరువులను కర్నాటకలోని వివిధ జిల్లాలకు పంపుతున్నది

20 అంశాల పథకం క్రింద రైతులకు ఎరువులు సకాలంలో అందేందుకు మద్రాసు ఫర్టిలైజర్ కంపెనీ, దక్షిణరైల్వే ఈ సత్వర రవాణా పథకాన్ని రూపొందించాయి.

పాలకల్తీకి జరిమానా

వరంగల్, ఆగస్టు 22

హనుమకొండకు చెందిన వ్యాపారి అల్లం ఉప్పలయ్యకు పాలకల్తీ నేరానికి గాను సికండ్ అడిషనల్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ ఈనెల12నరు 500 జరిమానావిధించారు.

లండన్‌లో షేక్ ముజిబుర్ ప్రథమ వర్ధంతి సభ

లండన్, ఆగస్టు 22

బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు కీర్తిశేషులు షేక్ ముజిబుర్ రహమాన్ ప్రథమ వర్ధంతి ఇక్కడ గత ఆదివారం జరిపారు. సభలో ఆయనకు జోహార్లర్పించారు.

బ్రిటన్‌కు చెందిన బంగ్లా జాతీయ యాక్షన్ కమిటీ నిర్వహించింది.

ఆఫ్రికా విముక్తి పోరాటాలకు భారత్ పాదార్థిక సాయం

విదేశాంగ మంత్రి శ్రీ చావన్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ ఆగస్టు 22

నాంబియా, జింబాబ్వే విముక్తికి వారు సాయుధ పోరాటం సాగించాలని నిర్ణయిస్తే భారతదేశం నైతికంగానూ, 'బహుశా పాదార్థికంగా కూడా" సాయం చేయగలదని విదేశాంగ మంత్రి శ్రీ చావన్ చెప్పారు.

"దూరదర్శన్"కు ఆయన నిన్న ఇక్కడ ఇంటర్వ్యూ ఇచ్చారు ఆఫ్రికా దక్షిణాన విముక్తి పోరాటాలకు సాయం చేయడం అలీన దేశాల కర్తవ్యం. దక్షిణాఫ్రికా పరిస్థితి నానాటికీ దిగజారుతుందన్నారు.

అలీన సభ ఆర్థిక కార్యాచరణ పథకం అమలుకు సమన్వయ దేశాలైన భారత్ ఇండోనేషియాలు వివరాలను యోచించి వివిధ దేశాలతో చర్చించాల్సి ఉందన్నారు.

ప్రణాళికా రంగంలో, ఎంతో అనుభవాన్ని, అనేక రకాలుగా నైపుణ్యాన్ని పెంపొందించిన భారత్ ఇతర దేశాలకు సాయం చేయగలదు; చేయాలని ఉంది కూడా అన్నారు.

రెండు నెలల్లో నగరంలోని 60 విలాస భవనాలసోదా

మద్రాసు, ఆగస్టు22

గత రెండు మాసాలుగా పట్టణంలోవిలాస భవనాలపైన ఆదాయం పన్నుశాఖ అధికార్లు జరిపిన దాడుల్లో 16 కేసులకు సంబంధించి 12 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు.

మొత్తం 60 భవనాలపైన అధికార్లుదాడి చేసి సోదా చేశారు.

ఇది 16 కేసులకు సంబంధించిన పన్ను చెల్లించని ఆస్తుల విలువ 55 లక్షల రూపాయలు వుంటుందని అధికార ప్రకటనలో తెలిపారు.

పరిశ్రమలతో పరిశోధన, విద్య సమన్వయం

రెండు కమిటీలేర్పరచినట్లు పాయ్ వెల్లడి

బెంగుళూరు, ఆగస్టు 22

దేశంలోని ప్రయోగశాలలు, పరిశ్రమల మధ్య, విద్యా పరిశ్రమల మధ్యా సమన్వయానికి రెండు వేర్వేరు కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ నేడిక్కడ ప్రకటించారు.

ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజి కొత్త భవనాలకు ఆయన ప్రారంభోత్సవం చేశారు.

ఈ కమిటీలలో సాంకేతిక అభివృద్ధి డైరెక్టర్ జనరల్, ఛాంబర్ ఆఫ్ కామర్స్, పరిశ్రమలు, ప్రయోగశాలలు, విద్యాశాఖ ప్రతినిధులుంటారు.

పరిశ్రమలలోని మానవ వనరులను ఎలా వినియోగించాలో పరిశీలించి సాధ్యమయ్యే పథకాన్ని యీ కమిటీలు రూపొందిస్తాయన్నారు.

విద్యార్థులు కళాశాలలో ప్రవేశించే ముందుగానే భవిష్యత్తుపై నిర్ణయించుకోవాలి. తమ కెదురైన అవకాశాలను కొత్త తరం స్వీకరించకపోతే వారికే ప్రభుత్వమూ సాయం చేయలేదన్నారు

ఇప్పుడు దేశంలో డాక్టర్లు ఇంజనీర్లకు ఉన్న విద్య వారిని విదేశాలకు పంపడానికి బాగా పనికొస్తుందిగానీ, భారతదేశ పరిస్థితులకు సరిపడదన్నారు.

విద్యకు పరిశ్రమకు సన్నిహిత సంబంధం ఉండాలి. దానివల్ల కాలేజీలనుండి బయటికి రావడం, వారికి ఉద్యోగాలు దొరకడానికి మధ్య ఉన్న వ్యవధి తగ్గుతుంది. పెద్ద జీతాలొచ్చే ఉద్యోగాలకోసం ఇంజనీర్లు ఎదురు చూడకూడదు. ఏ ఉద్యోగమైనా ఒప్పుకోవాలి అని సలహా యిచ్చారు.

10 వర్షపు కోట్లు బహుమానం

వరంగల్, ఆగస్టు 22

హరిజన రిక్షా కార్మికులు బ్యాంకు ఆఫ్ బరోడాకు వాయిదాలను సక్రమంగా చెల్లించినవారికి 10 వర్షపుకోట్లను శ్రీకొండూరు జగదీశ్వరయ్య బహూకరించారు.

పసికందును ఖండాలుగా నరికిన మారుటి తండ్రి

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, ఆగస్టు 22

మొదటి భర్త కుమారుడిని తన భార్య వద్ద వుండటం సహించలేని 28 సంవత్సరాలయువకుడు అనుమానంగా ఆ పసికందును హత్యచేసిన ఘటన వెలుగులోకి వచ్చింది.

30 సంవత్సరాల శ్రీమతి సత్యా-నరసమ్మ రెండు సంవత్సరాల క్రితం భర్తను కోల్పోయింది. సంవత్సరం నుండి ఆమె 28సంవత్సరాల పల్లి వెంకటేశ్వరరావు భార్యాభర్తలుగా జీవిస్తున్నారు. నరసమ్మకు మొదటి భర్తవలన ఇద్దరు కుమార్తెలు, ఒక నాలుగేళ్ళ కుమారుడు వున్నారు. కుమారుడు వెంకటేశ్వరరావు యింటో వుండటాన్ని వెంకటేశ్వరరావు సహించలేకపోతున్నాడు. దీనిపై భార్యాభర్తలకు తరచుగా కీచులాటలు జరుగుతున్నాయి. బాలుడిని రెండుగా నరికి వేస్తానని వెంకటేశ్వరరావు గత కొద్దిరోజులుగా అంటున్నాడట. ఆమె మున్సిపల్ స్వీపర్. అతను ఎడ్లకు కూడా కొట్టి జీవిస్తున్నాడు.

భయపడిన నరసమ్మ పిల్లలతో ఇంటిలో తలదాచుకున్నది. ఈనెల 18న అతను రాత్రి అందరు నిద్రిస్తున్న సమయంలో బాలుడిని తీసుకు వెళ్ళాడు. బాలుడిని కత్తితో రెండుగా నరికాడు. అత్యంత అమానుషంగా ప్రవర్తించి ముక్కలుగా కత్తితో V ఆకారంలో కోసివేశాడు. తల, చేతులు వున్న భాగాన్ని కంపాలిపేటలో గల ఆంజనేయస్వామి గుడిఆవరణలో పడవేశాడు. కాళ్ళు వున్న భాగాన్ని ఆ గుడి ఆవరణలోని బావిలో పడవేశాడు. పోలీసులు శవ ఖండాలను నిన్న కనుగొన్నారు.

డి. యస్. పి. శ్రీ టి. యస్. జోసెఫ్ పర్యవేక్షణలో యస్. ఐ. శ్రీ హనుమంతరావు తోడ్పాటుతో దర్యాప్తు చేస్తున్న ఇన్‌స్పెక్టర్ శ్రీ పోతారెడ్డి యీ హత్య వివరాలను తెల్పారు.

అలీన ఉద్యమ విచ్ఛిన్న యత్నాలకు ప్రతిఘటన

ప్రధాని శ్రీమతి గాంధీ వివరణ

కొలంబో, ఆగస్టు 22

అలీన ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయడానికి జరిపిన ప్రయత్నాలను జయప్రదంగా ప్రతిఘటించామని భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ స్పష్టీకరించారు.

శ్రీలంక 'సండే అబ్జర్వర్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పై విషయం స్పష్టీకరించారు.

అయిదవ అలీన మహాసభ ఉద్యమ ఐక్యతకు ఎంతగానో తోడ్పడిందన్నారు.

వివాదగ్రస్తమైన అంశాలేమైనా ఉన్నాయా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ "ఉండడం సహజమే. ఇందులో చాలా దేశాలు వున్నాయి కాబట్టి ద్వైపక్ష అంశాలకు సంబంధించి వివాదాలు వుండడం సహజమే" అని శ్రీమతి గాంధీ వివరించారు,

అయిదవ మహాసభలో సహారా సమస్య ఒకానొక వివాదగ్రస్త సమస్యగా తలెత్తిన మాట వాస్తవమే అన్నారు.

ప్రశ్న: తన సరిహద్దు సమస్యలగురించి బంగ్లాదేశ్ ముసాయిదా తీర్మానం ప్రతిపాదించిందా? ఆ సరిహద్దు సమస్యలు భారత్‌కు సంబంధించినవేనని అనుకోవడం జరగలేదా?

సమా: ద్వైపక్షవ్యవహారాలకుసంబంధించి ఇది సముచితమైన వేదిక కాదన్నదే మా అభిప్రాయం

ప్రశ్న: మొత్తంమీద ఉప ఖండంలో పరిస్థితి మెరుగుపడిందని చెప్తారా? ఉదాహరణకు భారత - పాకిస్తాన్ పరిస్థితి మాటేమిటి?

సమాధానం: మొత్తానికి అవుననే చెబుతాను, ముఖ్యంగా కొన్ని మానవతా వాద సమస్యలు పరిష్కారమైనవని మాటనిజం.

భారత్‌లో షాపింగ్‌పై విదేశీ యాత్రికుల ఉత్సాహం

న్యూఢిల్లీ ఆగస్టు 22

భారత్ షాపుల్లో కొనుగోలు చేసేందుకు 80 శాతం విదేశీ యాత్రికులు చాలా ఉత్సాహాన్ని ప్రదర్శిస్తారు.

టూరిజం శాఖలోని మార్కెట్ పరిశోధనా భాగం జరిపిన శాంపుల్ సర్వేలో ఈ విషయం వెల్లడైంది

అయితే 11.8 శాతం యాత్రికులు భారత్‌లో షాపింగ్ మామూలు వ్యాపారమేనని 6.2 శాతం మంది చాలా కష్టతరమని" అభిప్రాయ పడినట్లు ఆ సర్వేలో వెల్లడైంది.

1974 సంవత్సరంలో సర్వే జరిపారు విదేశీ యాత్రికులు భారత్‌లో చేసే ఖర్చులో 26 శాతం షాపింగ్‌కు ఖర్చు చేస్తున్నట్లు 1972-73 లో జరిపిన సర్వే అభిప్రాయ పడింది.

అసాధారణ చారిత్రక ప్రాధాన్యతగల సభ

పులా (యుగోస్లేవియా), ఆగస్టు 22

కొలంబో అలీన సభ "అసాధారణ చారిత్రక ప్రాధాన్యత" గల ఘటన అని యుగోస్లావియా అధ్యక్షుడు టిటో అభివర్ణించారు.

"అంతర్జాతీయ సంబంధాలపై ఈ సభ నిర్ణయాత్మకమైన శాశ్వత ప్రభావం కలిగిస్తుందని మా నమ్మకం" అని కొలంబోనుండి తిరిగివచ్చిన తర్వాత ఆయన చెప్పారు. అంతర్జాతీయ సంబంధాల్లో అలీన దేశాల స్వతంత్రశక్తిని ఈ సభ ప్రదర్శించిందన్నారు.

మొక్కల నుండి నిత్యావసర నూనెలు

శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనా మండలి రూపకల్పన

న్యూఢిల్లీ ఆగస్టు 22

శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధనా మండలి [illegible] ప్రయోగశాలలు మొక్కల నుండి నిత్యావసర నూనెను తయారుచేసే పద్ధతిని రూపొందించారు

ఈ నిత్యావసర నూనెలు సెంట్లు సౌందర్య పోషక పదార్థాలు, సుగంధ ద్రవ్యాలు తయారు చేసేందుకు వినియోగించవచ్చు

సహజ నిత్యావసరనూనెలకు ప్రత్యామ్నాయంగా కొన్ని సందర్భాల్లో ఈ ప్రయోగశాలలు రసాయనాలను కూడా అభివృద్ధి చేశాయి

ఉదాహరణకు పూనాలో జాతీయ రసాయనశాల ప్రయోగశాల డైహైడ్రో యుటోజాస్మోన్ అనే రసాయనాన్ని తయారు చేసింది. ఇది జాస్మోన్‌కు ప్రత్యామ్నాయం. జాస్మోన్ అనేది మల్లెపూవు నుండి లభించే సుగంధ ద్రవ్యంలో భాగం. ఆముదపు నూనెకు ప్రత్యామ్నాయంగా జాస్మిన్‌ను ఈ ప్రయోగశాల ఉత్పత్తి చేసింది. దీనికి మనదేశంలో వాణిజ్య పరమైన ఉత్పత్తి జరుగుతున్నది.

పాల్మారోసా అనే గడ్డినుండి పాల్మారోసా అనే నిత్యావసర నూనెను తయారు చేయటం జరిగింది ఈ నూనెను సబ్బులు సౌందర్య పోషక వస్తువులలో సువాసనకు వాడుతారు.

హైదరాబాదులోని ప్రాంతీయ పరిశోధనశాల పాల్మారోసా గడ్డిని పండించడంలో కృషిసల్పింది, దీనినుండి నాణ్యమైన నూనెను పొందగల్గింది కూడా దీనికి సంబంధించిన వివరాలను దేశ సుగంధ పరిశ్రమకు అందజేసింది.

హైదరాబాద్‌లోని ప్రయోగశాల లాంజిలిన్ అనే సుగంధ ద్రవ్యాన్ని తయారు చేసింది. ఇది వానిల్లాకన్నా 16 నుండి 20 రెట్లు ఎక్కువ వాసన వుంటుంది.

లాంజిలిన్ అనే సుగంధ ద్రవ్యం వానిల్లా ఆకునుండి లేదా మొగ్గనుండి లభిస్తుంది. ఈ సుగంధ ద్రవ్యాన్ని బిస్కట్లు, ఐస్ క్రీమ్ సారాయిలు, ఆహార పదార్థాలలో వాడుతారు

సుగంధ పరిశ్రమలో వినియోగించే బెంజైల్ అసిటేట్, బెంజైల్ బెంజోయేట్ పదార్థాలను కోరిన్, టొల్యూన్ నుండి తయారుచేసే సాంకేతిక పద్ధతిని హైదరాబాదు పరిశోధనశాల అభివృద్ధి చేసింది.

Best Compliments To Annapurna (A. C.)

SRI KRISHNA & Co.,
Katurivari Street, VIJAYAWADA-1
Wholesale Pipe Dealers, Distributors : Zenith Steel Tubes
Phone : 75142 :: Resi. : 77583

అన్నపూర్ణ (ఎ. సి.) ప్రారంభోత్సవ
సందర్భముగా మా శుభాకాంక్షలు
జయా సప్లయి కంపెనీ
Phone: No. 74938
వివాహాది శుభకార్యములకు కావలసిన స్టీలు, ఇత్తడి, అల్యూమినియం వంటసామాగ్రి, టేబుల్సు, కుర్చీలు మరియు షామియానాలు సరసమైన ధరలకు అద్దెకు యివ్వబడును
కమ్మవారిసత్రం ఎదుట, గవర్నరుపేట, విజయవాడ-2

BEST COMPLIMENTS to ANNAPURNA A.C.)
★ ★ ★
JAYANT MEDICAL STORES
KUMAR ELECTROSTRAT
PRASAD MEDICALS
VIJAYAWADA-2 *Phone No. 62025*

గ్రంథసమీక్ష

మహోజ్వల చారిత్రక నవల

అతడు - ఆమె

(మూడవ భాగం)

డా॥ ఉప్పల లక్ష్మణరావు

వెల : రు. 7-50

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, చంద్రం బిల్డింగ్స్, విజయవాడ - 4.

1942 ఆగస్టులో ప్రారంభమైన క్విట్ ఇండియా ఉద్యమం దేశచరిత్రలో ఒక కీలక ఘట్టం.

ఫాసిస్టు సేనలు సోవియట్ యూనియన్‌లోకి చొచ్చుకు పోతున్న రోజులు తూర్పున జపాన్ ఆగ్నేయాసియా నంతా కబళించి, బర్మాను ఆక్రమించుకుని, భారతదేశంపై బాంబుదాడులు మొదలు పెట్టిన కాలం. ఈ అదను జైత్ర వ్యూహంలో భారత దేశాన్ని నొక్కి వేయాలన్నది ఫాసిస్టుల సంకల్పం.

ప్రపంచానికి ఫాసిజం వల్ల ఎట్టి ప్రమాదం ఏర్పడగలదో గ్రహించిన వారందరూ, భారత ప్రజానీకాన్ని ఫాసిస్టు వ్యతిరేక పోరాటంలో సమీకరించవలెనని గుర్తించారు.

కాని ఒక పెద్ద ఆటంకం బ్రిటిష్ సామ్రాజ్యవాదం, మన నెత్తిన కూచుంది దానిని ముందు వదలించుకోవాలి. దేశం స్వతంత్రం పొందాలి. అప్పుడు స్వతంత్ర భారతదేశం ఫాసిస్టు వ్యతిరేక పోరాటంలో సముచితపాత్ర నిర్వహించగలదు.

కాని బ్రిటిష్ సామ్రాజ్యవాదులు యుద్ధం ముగిసే వరకు భారత స్వాతంత్ర్యం సంగతి ఎత్తటానికి వీలు లేదని మొరాయించారు. ఇక అప్పుడు ఏమిచేయాలి?

ఈ చారిత్రక విషమఘట్టంలో కాంగ్రెసు క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించింది కమ్యూనిస్టుపార్టీ ప్రజాయుద్ధనినాదాన్ని చేపట్టింది. ఈ రెండు పార్టీలూ పరస్పర వ్యతిరేక వైఖరులను అవలంబించినట్లే స్థూలదృష్టికి కన్పిస్తుంది.

కాని ఈనాడు 34 ఏండ్ల తర్వాత, ప్రపంచ ఘటనలు, భారతదేశంలోని పరిణామాలు, అనేక విషమ సమస్యలను, చిక్కులను విడదీశాయి. ఈ పరిణతమైన అవగాహనతో 1942 ఘటనలను పర్యాలోకించినప్పుడు, పై రెండు ఉద్యమాలలోని మంచి, చెడ్డలను నిరావేశంగా, దేశ ప్రయోజన దృష్టితో అంచనావేయటం సాధ్యం.

ఇందుకు ఎంతో రాజకీయ అనుభవం కావాలి. విజ్ఞత ఉండాలి. దూరదృష్టి అవసరం. దురహంకారానికి లోనుగాని జాతీయతా దృష్టి, జాతిప్రయోజనాలను విస్మరించని అంతర్జాతీయతా దృష్టి ఉండాలి.

ఈ రాజకీయ సమస్యను నవలా వస్తువుగా స్వీకరించి, కథ నడపాలంటే, ఇంకా ఎంతో నైపుణ్యం, చాతుర్యం జీవిత సమస్యలపట్ల లోతైన అవగాహన ఉండాలి.

ఈ నవలా రచయిత శ్రీ ఉప్పల లక్ష్మణరావుగారికి ఈ లక్షణాలన్నీ ఉన్నాయి. 1920 నుండి ఈనాటివరకు జరిగిన అన్ని జాతీయోద్యమాలలోను వీరు భాగస్వాములు. కమ్యూనిస్టు ఉద్యమంతో సన్నిహిత సంబంధమున్నవారు. ఈ రెండు ప్రవాహాలు ఏకముఖం కాలేనిస్థితి ఎందుకు కలిగిందా అని ఎంతో సానుభూతితో పరిశీలన చేసినవారు.

కనుక ఈ నవలలో ఎన్నో జటిలమైన రాజకీయ సమస్యలను ఆయా పాత్రలద్వారా కథా గమనానికి భంగం కలగని విధంగా [illegible] చర్చింపారు.

క్విట్ ఇండియా ఉద్యమంలో ప్రజలు టెలిగ్రాపు తీగెలు తెంచాలనీ, రైలుపట్టాలు పీకాలనీ, ప్రభుత్వ కార్యాలయాలను, దస్త్రాలను తగులబెట్టాలనీ ఆదేశమిస్తూ వెలువడిన ఆంధ్రా సర్క్యులర్‌కి గాంధీగారి ఆశీస్సులున్నాయా? అసలు గాంధీగారి అహింసతో ఎలా పొసగుతుంది? అహింసకి కట్టుబడిన కాంగ్రెసువాదులు యీ కార్యక్రమాన్ని అమలు జరపడానికి మార్గాంతరమేమీ యింకా వుందా? ఒక వేళ ఈ కార్యక్రమమంతటినీ అమలు జరిపినంతమాత్రాన బ్రిటిష్‌వారు దేశం విడిచివెళ్ళిపోతారా? భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చేస్తుందా? ఇలా ఎక్కుమంది దేశభక్తులు మనసుల్లో మథనపడిపోతున్న సమయమది. గాంధీగారి చివరిమాట ప్రకారం ఎవరికివారే నాయకులు. ఎవరిమార్గానికి వారే సేనాపతులు అయిన తరుణమది.

సుభాష్‌బోసు జర్మనీకి తప్పించుకుపోయి సుమారొక పదివేల భారతీయ సిపాయిలను చేరదీసి ఆజాద్ హింద్ ఫౌజ పేర, జర్మనీ జపాన్ల సహాయంతో భారతదేశం మీదికి దండెత్తి వచ్చి, భారతదేశాన్ని విముక్తం చెయ్యగలనని కలలు గంటున్నాడు.

దేశంలో కొందరు, బ్రిటిష్‌వాళ్ళు మన శత్రువులు కదా, వాళ్ళకి శత్రువులైన జర్మనీ, ఇటలీ జపాన్లు మనకి మిత్రదేశాలనుకునే దాకా వెళ్ళారు.

బ్రిటన్ కష్ట సమయంలో వుండగా మనమూ ఒక్క తోపు తోసితే దేశం నుండి వాళ్ళని తరిమెయ్యవచ్చునన్న భ్రమలో కొందరున్నారు.

అటువంటి పరిస్థితిలో ఫాసిస్టులు గెలిస్తే ప్రపంచానికే ముప్పు, దానితోబాటు భారత దేశానికి చేటే, ఫాసిస్టు రాక్షస పాలనలో కనీస పౌర హక్కులూ, ప్రజాతంత్ర హక్కులూ మృగ్యమే అవుతాయి. ప్రపంచంలోనే ప్రప్రథమ సోషలిస్టు ప్రభుత్వమూ సోషలిస్టు శిబిరానికి అగ్ర నాయకురాలూ అయిన సోవియట్ యూనియను ఓడిపోవడం, యావత్ప్రపంచానికి, భారత స్వాతంత్ర్యోద్యమానికి గొప్ప హాని అనే గుర్తింపుతో కమ్యూనిస్టుపార్టీ వ్యవహరించింది. యుద్ధ స్వభావం మారిందని తెలియజేసింది.

అయితే ఈ అంశాన్ని ప్రజలచే ఆనాడు గుర్తింపచేయటం చాలా కష్టం. ఏటికి ఎదురీదటమే ఐనా కమ్యూనిస్టుపార్టీ ఆ పని చేసింది. ఇలా చేయటంలో కొన్ని పొరపాట్లు తొందరపాటు నినాదాలు, ఎత్తుగడలు, వైఖరులు ప్రదర్శించినమాట నిజం. అందువలన ఆ తర్వాత కాలంలో ఎన్నో కష్టనష్టాలకు గురైన విషయమూ చరిత్రలో అంతర్భాగం.

యుద్ధకాలంలో ప్రజలు జీవితావసర వస్తువులు అందక, వ్యవసాయ పరికరాలు అందక, కరువు కాటకాలతో నానాబాధలూ పడినప్పుడు వాళ్ళకి బాసటగా నిలబడి, కంట్రోలు వస్తువుల సక్రమ పంపిణీకి తోడ్పడి, సాంస్కృతిక ప్రదర్శనం ద్వారా వారిలో నైతిక స్థైర్యం సడలిపోకుండా కాపాడి కమ్యూనిస్టుపార్టీ నిగ్గు దేలింది. ఏమైనా జాతీయప్రజావెల్లువనుంచి విడివడిన లోటు చాలాకాలం దాన్ని వెన్నంటి వస్తూనే వుంది.

తను రాసిన "ది ఇండియన్ స్ట్రగుల్" అన్న పుస్తకంలో, జవహర్లాల్ నెహ్రూ 1938 చివరి రోజుల్లో అన్న మాటలను సుభాష్‌బోసు ఉటంకించాడు. వాటిని మనమీ సందర్భంగా గమనించడం అవసరం.

"ఈనాడు ప్రపంచం ఎదుట వున్న సమస్య ఏదో ఒక రకమయిన కమ్యూనిజమా, లేదా ఏదో ఒక రకమయిన ఫాసిజమా అని ఎంచుకోవడం కాదు. నేనెంచుకొనేది మొదటి దానినే, అనగా కమ్యూనిజాన్నే. నాకు ఫాసిజమంటే పరమ అసహ్యం. అసలు అది పెట్టుబడిదారీ విధానాన్ని ఎంత మూల్యమైనా చెల్లించి నిలబెట్టేందుకు మొరటైనట్టి పాశవికమైనట్టి యత్నమే తప్ప మరేదీ కాదని నేను అనుకుంటాను. ఫాసిజానికీ కమ్యూనిజానికీ నడుమ మధ్యేమార్గం లేనేలేదు"

అంతేకాదు, కలకత్తాపైన జపాన్ బాంబుదాడులు చేసినప్పుడు జైలునుండి నెహ్రూ బైటకు ఒక లేఖ రాస్తూ ఇలా అన్నారు:

'నన్ను ఈ సమయంలో బైటకువదిలితే కత్తిపట్టుకుని జపాన్‌కు వ్యతిరేకంగా పోరాడతాను. ప్రజలను జపాన్‌కు వ్యతిరేకంగా సమీకరిస్తాను"

జపాన్ భారత దేశాన్ని ఆక్రమించటమే జరిగితే, దేశ భవిష్యత్తుకు ఎంత ప్రమాదం వాటిల్లుతుందో గ్రహించిన దూరదృష్టిగల నాయకుడు నెహ్రూ, కనుకనే పైమాటలు అనగలిగారు.

కాని నెహ్రూను బ్రిటిష్‌వారు వదలలేదు. ఫాసిజానికి వ్యతిరేకంగా భారత ప్రజలను సమీకరించే అవకాశం కాంగ్రెసు నాయకులకు కల్పించలేదు.

కాని ఫాసిజం ఓడిపోయింది. స్టాలిన్ గ్రాడ్ యుద్ధంలో సోవియట్ సేనలు, నెలల తరబడి వీరోచిత పోరాటం జరిపి, తమ ప్రాణాలనొడ్డి హిట్లర్ సేనలను ఓడించాయి. ఫాసిస్టులపైన వెనకడుగు పట్టింది. సోవియట్ యూనియన్ గెలిచింది. ఆసియా ఖండంపై అలముకున్న ఫాసిస్టు మేఘాలు చెదిరిపోసాగాయి. భారతప్రజల స్వాతంత్ర్య పోరాటానికి, 1945 తర్వాత భారతదేశంలో వచ్చిన బ్రిటిష్ సామ్రాజ్య వ్యతిరేక వెల్లువకు స్టాలిన్‌గ్రాడులో సోవియట్ విజయం పునాది.

ఈ వాస్తవాన్ని ఆనాడు కాంగ్రెసు నాయకులలో బహుకొద్దిమంది గుర్తించారు, కాని ఈనాడు ముఖ్యంగా జయప్రకాశ్ ఉద్యమాన్ని చవిచూచిన మీదట, కాంగ్రెసు నాయకులలో చాలామంది, దూరదృష్టిగలిగిన నాయకులు గుర్తిస్తున్నారు.

ఆనాడు చరిత్ర, కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీలను ప్రతిద్వంద్వులుగా నిలిపింది 30 ఏండ్ల తర్వాత ఈనాడు చరిత్ర రెండు పార్టీలను, ఒకటొక ఉమ్మడి శత్రువుపై సహయోధులనుగా నిలిపింది.

ఈ చారిత్రక గతి తర్కాన్ని ఆలోచనాశీలు రందరూ గుర్తిస్తున్న సమయమిది.

అటువంటి రాజకీయ దశను 'అతడు ఆమె' ఆవిష్కరిస్తుంది. ఇందులో రాజకీయ పదవులకు ఎగబాకాలనుకునే కాంగ్రెసు నాయకుడు శాస్త్రి బార్-ఎట్-లా. శుద్ధ కాంగ్రెస్‌వాది (శాస్త్రి భార్య) కాంతం. గదర్ వీరుల్లా, భగత్సింగులా, బెంగాల్ టెర్రరిస్టుల్లా క్విట్‌ఇండియా ఉద్యమంలో తనూ ఏ వంతెననో కూల్చివేసి ఆ వీరోచిత కృత్యంద్వారా బ్రిటిష్‌వాళ్ళని దేశం నుండి తరిమెయ్యాలనుకునే కాంగ్రెసు యువతరం ప్రతినిధి సుభ ఆనాటి ఉడుకు కమ్యూనిస్టుల దుడుకు ప్రతినిధి కాంతం శాస్త్రుల కూతురు లక్ష్మి. సూటిగా మోటుగానే గాని సున్నితంగా నాజూకుగా మాట్లాడే అలవాటే లేని వ్యక్తి లక్ష్మి. ఏ సంగతైనా కుండ బద్దలు కొట్టినట్లు ముఖంమీదనే అనేసే తత్వం.

సుభని పెళ్ళి చేసుకోవాలని ఆమెచుట్టూ పరిభ్రమించే పాత్రలు అసిస్టెంట్ ఇంజనీరు సీతారాం, కలెక్టరు మదనం, ఇంజనీరు జనార్దనంలు.

సుభకోసం, తను ప్రభుత్వోద్యోగి అయి కూడా ఏ విధ్వంస కార్యాన్ని చేసి పెట్టడానికైనా సిద్ధపడతాడు సీతారాం. బ్రతుకు తెరువు తెలిసిన మనిషి. కంట్రాక్టరు కింద పారేసే కాసింత పుచ్చుకోవాలనుకునే వాడికి, సిద్ధాంతాలు అడ్డుపెట్టవు

కలెక్టరు పెంపుడు బిడ్డ కాబట్టి ఒకటి రెండు లకారాల కట్నం [illegible] ఒళ్ళో పడుతుందని ఆశపడే రకం మదనం. యుద్ధం మరి కొంతకాలం కొనసాగితే మరింత హాయిగా వుండొచ్చుననుకునే, మరింత పంట పండించుకోవచ్చుననుకొనే తరహా వ్యక్తి మదనం.

జనార్దనం అలాకాదు భావుకుడు. నీళ్ళ బిందెలు మోసే వంటలాండే అన్నమ్మకొడుకు, స్వయం కృషితో ఇంజనీరైనవాడు దేశభక్తి, చిత్తశుద్ధిగలవాడు. దేశంలో విధ్వంసచర్యలు జరుగుతూ స్వాతంత్ర్యమెలా వస్తుందని విస్తుపోతాడు దేశభక్తితోబాటు ఫాసిస్టు వ్యతిరేకభావాలు కలవాడు. సుభని క్విట్‌ఇండియా ఉద్యమం నుంచి మళ్ళించి ఆమె ప్రేమను చూరగొని పెళ్ళి చేసుకోవాలని కోరుకునే సంస్కారి

దేశంలో పెచ్చుపెరిగిపోతున్న బంధుప్రీతి అవినీతి, లంచగొండితనం, లాభాపేక్షలను తలచుకొని ఎంతో క్షోభపడతాడు జనార్దనం. ఈ ఆర్థికం, ఈ సమాజమూ పైశాచికంగా ఉందనుకుంటాడు. తను నిజాయితీకే కట్టుబడుండాలని నిర్ణయించుకుంటాడు.

"ఇది 1942 అక్టోబరుకదా ఈ యుద్ధం మరో ఏడాది కొనసాగితే ఈ లెఫ్టినెంట్ కర్నల్ గిరి, జీతం, ఎలవెన్సులూ నెలకో వెయ్యి రూపాయలు - అంటే ఏడాదికి ఎంత లేదన్నా పదివేలు - అదనంగా సంపాదన," వుంటుందనుకుంటాడు. అంతలోనే "ఛీ ఛీ! ఇదేంపని? పదివేలు సంపాదించడం కోసం - యీ మహా మారణ హోమం మరో ఏడాది సాగాలని నేను కోరుకుంటున్నానా? నేనేం, మనిషినా రాక్షసుణ్ణా?' అనుకొని తనని తను చీవాట్లు పెట్టుకునే ఉదాత్తమైనపాత్ర జనార్దనం.

అవధాని అనే తన మిత్రుడు పెద్దపెద్ద కట్నాలతో సంబంధాలు కుదురుస్తానని ఎంత ప్రలోభపెట్టజూచినా లొంగని స్థిత ప్రజ్ఞుడు జనార్దనం.

అన్నట్టు ఈ అవధానిపాత్ర చాలా విచిత్రమైనది. ఇతడిని ఆధునిక గిరీశమనవచ్చు. ఏదిమాట్లాడినా గిరీశం స్టైలులోనే మాట్లాడతాడు. ప్యూర్ తెలుగులో మాట్లాడటం ఇతనికి నామోషీ. ప్రతి విషయాన్ని "ఏ మేటర్ ఆఫ్ రుపీస్, ఎనాస్ అండ్ పైస్" గానే తీసుకునే భౌతికవాది.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పోస్టొచ్చినా తిరస్కరిస్తాడు. "ఎగ్జిక్యూటివ్ ఇంజనీరవుతే యేముంది? [illegible] శ్రీ ఆర్ ఫోర్ హండ్రెడ్ మొత్తం కడిగేసిన రూపాయలు - ఎవడి వ్యాకాలోయ్? మనకి (ఆపసోసు ఇంజనీరుగా) డబుల్ ది ఫిగర్ గిట్టబాటవుతుందేను ప్రమోషన్‌కి కన్సిడరేషన్ అట్టర్ ఫూలిష్‌నెస్ అంటావా కాదంటావా?" అని జనార్దనాన్ని ప్రశ్నిస్తాడు

"జనార్దనం! వై నాట్ వుయ్ గో టు తిరుపతి అండ్ ప్రే టు వెంకటేశ్వరా ఈ వార్ మరో ఫోర్ ఇయర్స్ సాగు కంటిన్యూ చెయ్యమని? ఈ పేడ్ పే ప్లస్ సీతో బి కమ్ ఈజిలీ డబుల్ మై ఇన్‌కమ్. యు వుడ్ బి కర్నల్ అయిపోతావు' అంటాడు. ఈ యుద్ధం కొనసాగేందుకు సూక్ష్మంగా ఈ క్రింది ప్రోగ్రాంకూడా సజెస్టుచేస్తాడు

"మనం తిరుపతిలో తలనీలాలిచ్చేసి శ్రీ మంత్స్ వెయిట్ చేసి, వాటెవర్ గోన్ విల్ ఆవర్ టుది లార్డ్ ఎట్ వంహా చేసి. తరువాత మళ్ళీ శ్రీ మంత్స్‌కి అన్నవరం సత్యనారాయణమూర్తి దర్శనం చేసుకుని తర్వాత క్రాప్ ఆఫ్ తలనీలాలు సివిల్ ఆఫర్ టు హిమ్-మనం యాజ్ సిన్సియర్ భక్తాస్- విల్ నాట్ బార్గెయిన్. మా కోర్కెలు ఫుల్‌ఫిల్ అవుతేనే మా హెయిర్ సాక్రిఫైస్ చేస్తామని- బేరం పెట్టడం మనం. విల్ ఎంప్లీ (అన్నదిగాడ్స్ ఎండ్ పే) విత్ అవరీ హెయిర్ ఇన్ అడ్వాన్స్. వాట్ డూ యూ సే, జనార్దనం?" అంటాడీ చిత్రమైనపాత్ర.

కాంతిని కాంక్షించే జనార్దనం యీ ఆఫర్‌ని తిరస్కరించాడనుకోండి.

గిరీశం తర్వాత ఇటీవల తెలుగు సాహిత్యంలో యింత చక్కని హాస్య రసోత్పాదమైన పాత్ర మరొకటి లేదేమో ననిపించక మానదు,

సూరమ్మ పిన్ని (వరుసకు) బాల వితంతువు. వేషం ఎంత సనాతనమో భావాలు, ప్రేమలు, పెళ్ళిళ్ళ విషయంలో అంత అధునాతనం.

యువతీ యువకులు కలిసి మెలిసి తిరిగి ఒకళ్నొకళ్ళు అర్థంచేసుకుని, ప్రేమ ప్రగాఢమైనప్పుడే పెళ్ళిళ్ళు చేసుకోవాలంటుంది.

'తలలు బోడులైన తలపులు బోడులవునా' అన్న వేమన పద్యానికి తన జీవితంలో తటస్థపడిన ఓ ఘటనను ఉదహరించి వేమన యీ పద్యాన్ని వితంతువులను ఉద్దేశించి రాయలేదనీ, బహుశా భక్త శిఖామణుల నుద్దేశించి రాసినదనీ కొత్తభాష్యం చెప్పే గొప్ప తత్వజ్ఞాని. వాపిన పోలి, ఉప్పుడు పిండి, ఉప్పొంగరాలు వగైరా తెలుగు వంటకాల తయారీలో దిట్ట. ఒక మాదుకదినితేనరవులగొప్పపాత్ర అన్నట్లు నీళ్ళ బిందెలు మోసేదాన్నని తక్కువతనం పీలుకాని వ్యక్తిత్వం కలిగినది.

"అతడు-ఆమె" నవలా క్రమంలో ఇది మూడవభాగమైనా, దీనికిదిస్వతంత్ర రచన. మొదటి రెండు భాగాలూ చదవకపోయినా, ఈ నవలను స్వతంత్రంగానే చదివి పాఠకులు అర్థంచేసుకోగలరు, ఆనందించగలరు.

రచయిత ఉప్పల లక్ష్మణరావుగారు మన జాతీయోద్యమ చరిత్ర చిత్రణలో గొప్ప నేర్పును, శిల్పాన్నీ, గొప్ప ఇన్‌సైటునీ, చక్కని అవగాహననూ ప్రదర్శించారు. కమ్యూనిస్టు భావాల ఆవిర్భావాన్ని, కమ్యూనిస్టుల సేవా నిరతినీ, చిత్తశుద్ధినీ, నిబ్బరాన్నీ కళ్ళకు కట్టినట్లు చిత్రించారు. తనకి సంగీత సాహిత్యాల్లో ఇంజనీరింగు మొదలైన శాస్త్రాల్లోకల అపారమైన పరిజ్ఞానాన్ని పూర్తిగా వినియోగించుకున్నారు. విదేశాల్లో తటస్థపడిన ఎన్నో అనుభవాలను చిత్రవిచిత్ర అత్యంత ఆసక్తిదాయక కథారూపంలో ఆవిష్కరించారు- హాస్యరస స్ఫోరకంగా, మనోజ్ఞంగా.

ఆయా ఘట్టాలకు అనువుగా రచయిత త్యాగరాజాదుల కృతులను, వేమనాదుల తెలుగు పద్యాలను, కన్నడ, భాగాలను ఉదహరించిన తీరు అత్యంత ప్రతిభావంతంగాను, రసవత్తరంగాను వుంది

అంతేకాదు కథా కథనంలో కూడా ఇదొక అపూర్వమైన రచన. అతడు-ఆమె ఆదిలో శాస్త్రి కాంతం తర్వాత జనార్దనం - సుభ యిలా ఆయా పాత్రలు తమ తమ అంతరంగాల్లో ఆయా ఉద్యమాలను (జాతీయ, సోషలిస్టు, కమ్యూనిస్టు) గురించి, సాంఘిక ఉద్యమాల సమస్యల్ని గురించి అలాగే, వైయక్తికమైన ప్రేమాదులను గురించి ఏమేమి అనుకుంటున్నారో (ఎటువంటి సంకోచమూ, ఇన్‌హిబిషన్సూ లేకుండా) డైరీలో రాసుకున్నట్లు సాగిన అపూర్వమైన రచన యిది. ఇందులో రాజకీయ సాంఘిక సమస్యలతో బాటు, వ్యక్తిగత ప్రేమ శృంగారాద్యనేక సమస్యల చిత్రణా వివరణా వున్నాయి,

ఎంతో చక్కని వ్యావహారిక శైలీ విన్యాసం, సామెతలు, ఆమెతలు కలిగి ఆద్యంతం ఆసక్తి దాయకంగా చదివించ గలిగిన నవల అతడు - ఆమె.

నిజానికిదొక గొప్ప చారిత్రక నవల. ఏ కాలంలోనో ఏ రాణీ ప్రేమ పురాణమో తీసుకొని అప్పటి వాతావరణాన్ని కృత్రిమంగా సృష్టించబూనుకున్న నవలలు మాత్రమే చారిత్రక నవలలుగా యింతకాలమూ చలామణీ అవుతూవచ్చాయి. అలా కాకుండా ఆయా దశల్లో ప్రజా ఉద్యమాలను యితివృత్తంగా తీసుకొని, వాటి ప్రభావం ఆయా కుటుంబాలపైనా, వ్యక్తులపైనా ప్రతిబింబించిన తీరును చిత్రించిన నవలలు తెలుగులో తక్కువ. ఆ కోవకి చెందిన ఉన్నవవారి 'మాలపల్లి' తరవాత పేర్కొనదగిన నవల ఉప్పలవారి 'అతడు. ఆమె' అంటే అతిశయోక్తి కాదేమో! ఈ దిశగా మరెంతో కృషి జరగాల్సి వుంది,

"ఆంధ్రజ్యోతి" లో సీరియల్‌గా వెలువడిన ఈ నవలను, మొదటి రెండు భాగాలూ ప్రచురించిన విశాలాంధ్ర ప్రచురణాలయం వారే వెలువరించే అవకాశం కల్పించి రచయిత లక్ష్మణరావుగారు ఈ నవల్కు యింకొక క్రమబద్ధతను సృష్టించారు.

తరువాతి ఆంధ్ర రాజకీయ, సాంఘిక ఘట్టాలను కూడా తీసుకొని, వాటికి నవలా రూపం యిచ్చేందుకు లక్ష్మణరావుగారు పూనుకుంటారని ఆంధ్ర పాఠకలోకంతో బాటు నేనూ ఆశిస్తాను.

—ఉమారాజ్

'శిలలో సెలయేరు'

— కథా సంపుటి —

విహారి & శాలివాహన

వెల : 4 రూపాయలు

ప్రతులకు : స్పందన సాహితీ సమాఖ్య (రిజిస్టర్డు) 23/182 E న్యూ మునిసిపల్ క్వార్టర్స్, మచిలీపట్టణం.

ఎనిమిది కథానికలున్న ఈ సంపుటి స్పందన సాహితీ సమాఖ్య వారి మూడవ కథానికల సంపుటి వైవిధ్యంగల రచనలెన్నో సమాఖ్య వెలువరిస్తున్నది. హర్షించదగిన కృషి.

'ఇదీ అసలైన కథ' ఇతివృత్తం పాతదే చాలీ చాలని జీతాల్తో బ్రతికే ఒక కుటుంబం కథ చాలనిజీతాలమీదనోటిల్తోసాగితెల్లవారితే పాలపేపాకు డబ్బుల్లేకపోయినా సినిమాకెళ్ళిన ఇంటి యజమానిని ఇల్లాలు దులపరించటంతోనూ...అన్నం పెడుతూ కొత్త చీరకు డబ్బిబాడిగినందుకు ఆగ్రహ ఆయన దులపరించటంతోనూ ముగిసిన సాదా కథ. చర్విత చర్వణం.

'గొంగళి పురుగు' ఒక నగ్నసత్యం. రోడ్డప్రక్కన బొమ్మలుగీసే మురుక్కాలవల్లో బంగారం కోసం వెతికే ఆకలితో అలమటిస్తూ బతికే అభాగ్యుడి కథ అభాగ్యుడికి కూడా రేపటికోసం దాచుకుందామన్న ఆలోచన వస్తుంది. దొరికిన పావలా దాచి, కుళ్ళు మామిడికాయలు తిని చచ్చిపోతాడు.

'పక్కమనిషి నవ్వడేం?' ఆఫీసుల్లో పనిచేసే యంత్రాల్లాంటి మనుష్యులమీద చక్కనిసెటైరు. హీరో ఈకుర్చీను విదిలించుకుని పనిపావలకు పాఠాలు చెప్పుకోవటానికి వెళ్ళిపోతాడు. ఇదొక రకం పరిష్కారం కాని పరిష్కారం!

'నీతి కథ' : లోటి గుమాస్తాల దగ్గర లంచం తినటం (బిలులు పాస్ చేయటానికి) దేశం సాధించిన ప్రగతి. ఇది అందరకూ తెలిసిన సత్యమే అయినా అందరూ మర్యాదస్తులే! పచ్చి నిజాన్ని కాగితం మీద పెట్టి

"అవును. అందుకని ఇపుడిక విత్తనే కుళ్ళగించి తీసి మార్చి అవతల పారెయ్యటానికి ప్రయత్నించాలి. జాతికి నవజీవనం సమకూర్చాలి" అని ప్రబోధించటంతో ముగుస్తుంది

మెత్తని పులులు : ఇది ఆస్తి కథ పెట్టుబడిదారి సమాజంలో ఆస్తులు మనిషికీ మనిషికీ మధ్య అగాధాన్ని ఎలా సృష్టిస్తాయో కళ్ళు తెరిచిచూసే వాళ్ళందరికీ తెలుస్తుంది. స్వార్థం, స్వపరభేదాన్ని విస్మరిస్తుంది. అలా జరిగిపోయిన ఓ పైసుద్యోగి ఉమ్మడికథ, వంచించిన అన్నకథా యిది. వాస్తవానికి ఎంతో దగ్గరగా వున్నది.

కర్త-కర్మ-క్రియ : ఎవరివ్యక్తిత్వాన్ని విలబెట్టుకోవటానికి వాళ్ళు ప్రయత్నించే, సంసారంభర్తులైన, ఒకసహృదయ మూలంగా అనుకోకుండా కలసిపోయిన దంపతుల, కొసమెరుపు కథ.

విజేత : ఒక మామూలు - మరొక నిరుద్యోగి ఆత్మహత్యా ప్రయత్నం కథ. కదిలించాల్సినంతగా కదిలించదు

శిలలో సెలయేరు : చివరిది కథ ఉత్తమమైన కథ. "టీ" కొట్టు వ్యాపారంలో పోటీపడి కొట్టుకున్న "రాఘవులు-ఈరమ్మ"ల కథ. ఈరమ్మ పట్ల తన ద్వేషాన్ని మరచిపోయి దిక్కులేని ఈరమ్మ పిల్లల్ని పెంచాలని రాఘవులు దేవుడై నిర్ణయం తీసుకోవటంతో కథ ముగుస్తుంది,

గొంగళిపురుగు చదవగానే రెండు పాత కథలు ఇతివృత్తం దృష్ట్యా స్ఫురణకొస్తాయి రోడ్డుపక్కన బొమ్మలుగీసే వాళ్ళ గురించి శ్రీ అవసరాల సూర్యారావు రాసిన కథ, మురదలో బంగారంకోసం వెతికేవాళ్ళ గురించి శ్రీకొనకళ్ల రాసినకథ ఆ స్థాయికి ఈ కథ రాలేదనిపిస్తుంది.

చెయ్యి తిరిగిన రచయితలు గనుక, చదివిస్తాయి. చాలకాలంపాటు మనసులో వుండేది 'సెలయేరు' కథ ఒకటే.

— ప్రజారామ్

రంగస్థలి

జాడ్యంగా మారిన నేటి కళా పరిషత్తుల పోటీలు; నటనలో, రచనాశిల్పంలో విలక్షణతకు, లక్ష్యశుద్ధికిఅవి దోహదం చేయాలి!

నటుడు, దర్శకుడు, అనుభవమున్న నిర్వాహకులు శ్రీ విశ్వేశ్వరరావుతో ఇంటర్వ్యూ

ఈనాడు కళాపరిషత్తులపేరుతో నాటక, నాటికల పోటీలు తెలుగు నాటక రంగం వికాసానికి కాక, సమాజాల విచ్ఛిత్తికి నటులలో అహంభావం పెంపొందుటకు మాత్రమే తోడ్పడుతున్న జాడ్యంగా తయారయ్యాయి. కళాకారునికి ఒక లక్ష్యం, మంచి లక్షణాలు అబ్బేందుకు నటనలో, రచనా శిల్పంలో విలక్షణతను అర్జించేందుకు అవి దోహదం చేయాలి అప్పుడే కళాకారుడు, రచయిత సమాజానికి దగ్గరవుతాడు. అప్పుడే కళకు, పరిషత్తులకు విలువ పెరుగుతుంది. ప్రయోజనం వుంటుంది.

నటునిగా, దర్శకునిగా, అంతకు మించి మంచి నిర్వాహకునిగా అనుభవమున్న శ్రీ విశ్వేశ్వరరావు ఆవేదనతో, ఆశావాదంతో అన్న మాటలివి

లలిత కళలకు కేంద్రం

సాహితీ ఆర్ట్ థియేటర్ వ్యవస్థాపకుల్లో ఒకరు శ్రీ విశ్వేశ్వరరావు ఆయన పేరు వినగానే గుంటూరులో బాలానంద కేంద్రం గుర్తుకు రాక తప్పదు బాల బాలికలలో కళా జిజ్ఞాస, నైపుణ్యం పెంపొందించాలను సంకల్పంతో 1951 లో పట్టాభిపురంలో బాలానంద కేంద్రాన్ని స్థాపించారు ఈనాడు బాలానంద కేంద్రం గుంటూరులో 5 కేంద్రాల్లో బాల బాలికలకు విద్యాలయాలను నిర్వహిస్తున్నది. 3 సంవత్సరాల వయస్సుగల చిన్నారి పాపల నుండి 12 సంవత్సరాల వయసు వచ్చిన బాల బాలికల వరకు విద్యను లలిత కళలద్వారా లలిత మనోజ్ఞంగా బోధించటం ఈ బాలానంద కేంద్రం ప్రత్యేకత,

ఇంతేకాక సంగీతం, నృత్యం, నటన చిత్రలేఖన తరగతులు ప్రతిరోజూ సాయంత్రం 5.30 గంటలవరకు నిర్వహిస్తారు. 350 మంది విద్యార్థినీ విద్యార్థులు నాట్యాన్ని 25 మంది సంగీతాన్ని ప్రత్యేకంగా అభ్యసిస్తున్నారు. ఈ కృషి అంతా శ్రీ విశ్వేశ్వరరావు నేతృత్వంలోనే జరుగుతున్నది.

రంగస్థల ప్రవేశం

వెంకటగిరి (సెకండరీ గ్రేడ్ టీచర్స్ ట్రైనింగును గుంటూరులో చేస్తున్న రోజుల్లోనే సాటి ఉపాధ్యాయులతో కలసి శ్రీ అనిశెట్టి సీతారామాంజనేయులు రచించిన మార్కండేయం నాటికలో పాత్రపోషణతో శ్రీ విశ్వేశ్వరరావు రంగస్థల ప్రవేశం చేశారు. ఆ నాటిక ప్రదర్శన విజయవంతం కావటంతో శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులు, సమాజంగా ఏర్పడి 'ఉపాధ్యాయులు" అను నాటికను ప్రదర్శించారు. ఆ రోజులలో హిందూ కళాశాల ప్రిన్సిపాలుగా పని చేస్తున్న డా॥ శ్రీ॥ పల్లె భజోరమేశసుర్మా రావుగారు నాటిక ప్రదర్శనను చూచి ముగ్ధులయ్యారు.

సాహితి ఆర్టు థియేటర్

అనంతరం శ్రీ విశ్వేశ్వరరావు పాఠశాల ఉపాధ్యాయునిగా పనిచేస్తూ 1959 అక్టోబరు 2వ తేదీన కొందరు మిత్రులతో కలసి సాహితీ ఆర్టు థియేటర్ అనే అసోసియేషన్ స్థాపించారు. ఆంధ్ర నాటక కళాపరిషత్ పోటీలలో ప్రథమ బహుమతి పొందిన ఎదురీత ఆచార్య ఆత్రేయ రచించిన యన్. జి. వో, డి. వి. నరసరాజు రచించిన నాటకం, పవిత్రే [illegible] ఇంకా కప్పలు బావను, సుడి అను నాటికలు ప్రదర్శించి గొప్ప నటునిగా స్థిరమైన స్థానం సంపాదించారు.

ఆ రోజుల్లో ఔత్సాహిక సమాజాలకు నాటకాల ప్రదర్శనకు రంగస్థల సమస్య కొట్టవచ్చేట్లు ఎదురవటంతో ఈ ఇబ్బందిని అధిగమించుటకు [illegible] థియేటర్ [illegible] వీధి నాటక ప్రదర్శనలను ఆర్గనైజు చేయటం శ్రీ విశ్వేశ్వరరావు విలక్షణమైన కృషికి తార్కాణం

ఒక్క సాంఘిక నాటకములలోనే శ్రీ విశ్వేశ్వరరావు సంతృప్తి చెందలేదు చంద్రగుప్త నాటకంలో చాణుక్యునిగాను, బలరామవిజయం అను పౌరాణిక నాటకంలో బలరామునిగాను వేణీ సంహారం అను నాటకంలో భీమునిగాను నటించి క్యారెక్టరు యాక్టర్ అయ్యారు.

దర్శకునిగా

విశ్వేశ్వరరావు నటునిగాను, ఆర్గనైజరుగానే నిలవిపోక, గురజాడవారి కన్యాశుల్కం నాటకాన్ని ప్రదర్శనకు అనుకూలంగా ఎడిట్ చేయించి తాను దర్శకత్వ బాధ్యతను నిర్వహించాడు. బాలానంద కేంద్రం బాల బాలికలచేత గురజాడ వారి "పూర్ణిమ" కథను నృత్య నాటికగా రూపొందించి ప్రదర్శించుటకు తమ పాఠశాల విద్యార్థినులకు శిక్షణ నిచ్చారు.

రంగస్థలానుభవాల 'తీర్పు'తో రంగులతెరకు....

ఈ విశ్వేశ్వరరావు విశ్వశాంతి బ్యానర్ క్రింద శ్రీ యు. విశ్వేశ్వరరావు నిర్మించిన తీర్పు చిత్రంలో భూషణరావు (రాజకీయ నాయకుని పాత్ర) తో రంగుల తెరకుకూడా ఎగబ్రాకాలని కాకపోయినా, తన రంగస్థలానుభవాల విలక్షణతకు అదో మంచిఅవకాశంగా అందుకున్నాడు. నిర్మాతలను దర్శకుని ఆకర్షించిన ఆయననటనతీరిగినిర్మాత విశ్వేశ్వర రావునిర్మించదలచిన "మార్పు"చిత్రంలో ఒక ప్రముఖ పాత్రకు అర్హత సందుకుంది.

మంచి నాటకాలను రచించుటకు రచయితలకు, మంచి నాటకాల ప్రదర్శించుటకుసాంకేతిక పరికరాలు, లైటింగ్, సెట్టుమున్నగునవి ఏర్పాటు చేసుకొనేందుకు సమాజాలకు ఆంధ్ర నాటక అకాడమీ ఆర్థిక సహాయాన్ని కూడా అందించగలిగినప్పుడే తెలుగు నాటకరంగం పురోగమించి విజయాల్ని ప్రయాణాలు చేయగలుగుతుందన్నారాయన.

ఏమైనా సరైన రంగ స్థలావకాశాలు లేనందునే కళాపరిషత్తుల కలుషిత వాతావరణంలో రంగస్థల కళాకారులు కసరత్తులు చేస్తున్నారంటారాయన

హావభావ ప్రకటనా చాతుర్యం, అందుకు అనువైన విశాల వదనం. వగరు పొగరున్న కంఠస్వరం వున్నా, [illegible] కోసం పోటీల తెప్పుడూ ఎగబ్రాకలేదని, ఏమైనా తిరిగి రంగంలో దిగిన ప్రజానాట్యమండలే మళ్ళీ తెలుగు నాటక రంగంలో వెలుగులు విరజిమ్మగలవని ఆశగా వుందంటారాయన,

ఆ ఆశతోనే ముందడుగువేసే కళాకారులకు కార్యకర్తలకు తన దీక్ష, దక్షతలను యూ విశ్వేశ్వరరావు చేయూతగా యిస్తారని ఆశిద్దాం,

—గుమ్మడి కుటుంబరావు

నిడదవోలులో 'హిరోషిమా'

రాఘవ కళా నిలయం (రిజిస్టర్డు) నిడదవోలు వారు ఆగస్టు 15 రాత్రి స్థానిక సంస్థల వేటుడు శ్రీ జవ్వాది రామారావు నిర్వహణలో స్థానిక జయన్నూక్లబ్ ఆడిటోరియం ముందు శ్రీ యండమూరి వీరేంద్రనాథ్ వ్రాసిన నూతన నాటకం "హిరోషిమా"ను ప్రథమ ప్రదర్శనగా శ్రీ బి. వి. రామారావు దర్శకత్వంలో సమర్పించారు.

ఇందులో సీతగా శ్రీమతి రాజకుమారి, స్వాతంత్రంగా బి వి రామారావు, మనిషిగా టి. సత్యనారాయణరెడ్డి, గుమస్తాగా చిట్టూరి చక్రం, నాయకుడిగా పి యస్. అప్పారావు, దాదాగా జి. సుబ్బారావు నటించారు.

అయన్ను అడిటోరియం నిర్మాణానికి కృషి సల్పిన శ్రీయుతులు కొత్తపల్లి శ్రీరాములు, కొత్తపల్లి రామారావు ఎ. అచ్యుత రామారావులను, నాటకరచయిత శ్రీవీరేంద్రనాథ్, దర్శకుడు బి. వి. రామారావులను శ్రీ రాఘవ కళానిలయం తరపున జవ్వాది రామారావు పూల మాలలతో సత్కరించి మెమెంటోలను బహూకరించారు.

గుంతకల్లు నాటక పోటీల తేదీలలో మార్పు

గుంతకల్లు రైల్వే ఇన్‌స్టిట్యూట్ కళా సమితి నాటక, నాటిక, ఏకపాత్రాభినయ పోటీలు ఈనెల 22 నుండి 28 వరకు గాక, అక్టోబరు మొదటివారంలో జరుగుతాయని, సెప్టెంబరు 5వ తేదీ వరకు పోటీలకు ఎంట్రీలు స్వీకరించబడ్తాయని, ఏకపాత్రాభినయం పోటీకి "సత్య హరిశ్చంద్ర" నిర్ణయించబడిందని కళా సమితి కార్యదర్శి శ్రీఎం.వి. ఓబయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఏకపాత్రాభినయం అంటే...

'అంతులేని కథ' విజయోత్సవంలో జరిగిన పోటీల్లో వ్యక్తమైన ధోరణులు

అంతులేని కథ విజయోత్సవంలో జరిగిన ఏకపాత్రాభినయం పోటీలకు ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుండి 150 పైగా దరఖాస్తులు వచ్చాయి. వాటిలో 72 మందిని ప్రాథమిక పోటీలకు ఎన్నిక చేశారు. 10 మంది ఫైనల్సుకు ఎన్నికయ్యారు.

ప్రాథమిక ఎన్నికలకు విచ్చేసిన 72 మంది పాత్రలను పరిశీలించితే చాలా మంది తీసుకున్న విషయం ఒక ఉద్దేశం లేకుండా ఏవో కొన్ని పదాలు పోగుచేసిన విధానం అగుపించింది. ముఖ్యాంశంలో ఆకలి, నిరుద్యోగం, భార లేదపోవడం, అసమర్థత, పిచ్చివాడు, చెల్లెలు చెరచబడటం - మొదలగునవి చూడలేనంత దుర్భరంగా చిత్రించే పన్ని వేశాలు, అర్థం లేకుండా సమాజాన్ని దుమ్మెత్తి తిట్టడం, బాధామయంగా చిత్రీకరించడం జరిగింది. నటనలో, రచనలో 'అతి, పాలు ఎక్కువ అయింది. కొన్ని సరదాగా వున్న సబ్జెక్టులో కులాలను ఎగతాళిచేయడం కనిపించింది. ప్రేక్షకులను రంజింపచేయాలనే దృష్టి వుంది గాని, చూచే వారిలో స్త్రీ ప్రేక్షకులు కూడా వుంటారన్న విషయం గమనించలేదనిపిస్తోంది. సమాజంపై అర్థంలేని వ్యాఖ్యానాలు వినదల్ల ఎక్కువగా వున్నాయి. ప్రేక్షకుల నుండి కరతాళధ్వనులు వస్తాయన్నభావనతో ఏకపాత్రాభినయం అంటే అతిగా నటిస్తూ మాట మీద మాట దొర్లించడంలా భావించారు కొందరు. పాత్రలను నటించడం గాక - ప్రముఖ సినీనటుల నటుల్ని కాపీ చేయడము ఎక్కువగా కనిపించింది. తనకు గల రూపాన్ని (పర్సనాలిటీని) దృష్టిలో పెట్టుకోకుండా పాత్రలను ఎన్నుకొని నటించడం జరిగింది.

ఈ పోటీలో స్త్రీలు ఒక్కరు కూడా పాల్గొనలేదు.

ఫైనల్సుకు శ్రీ కె. బాలచందర్ న్యాయమూర్తిగా వుండి నలుగురిని ఎన్నిక చేశారు నటనతో పాటు కొంతమైమింగ్ వుండాలనీ ఏకపాత్రాభినయంలో కొంత మైమింగ్ వుంటే మంచిదని భావించారు.

ఈ సందర్భంలో ప్రదర్శించిన ప్రేమ, పెళ్ళి సినిమా స్టైయిల్లో అనే శ్రీ కె. బాలచందర్ వ్యంగ్యనాటిక ప్రేక్షకులను బాగా ఆకర్షించింది. ఈ నాటికలో మైమింగ్ బాగా ఆకర్షించింది. రంగస్థల కళాకారులనుండి ఈ విధమైన కొత్త ప్రయోగాలు తెలుగులో రావడానికి ఉత్సాహం కలిపించింది.

ఇరవై సూత్రాలపై నాటికల పోటీ

రాజమండ్రి కళాపరిషత్ 6వ నాటికల పోటీ 1976 నవంబరు 19, 20, 21 తేదీలలో 20 సూత్రాల పథకముపై జరుపుటకు భారీ సన్నాహాలకు పూనుకున్నది.

ఆంధ్రప్రదేశ్‌లోని ఔత్సాహిక సమాజాలు నటీనటులు ఈ పోటీలలో నిర్మాణాత్మక నాటికల ప్రదర్శనలతో పాల్గొనవచ్చును. ఇతివృత్తం 20 సూత్రాలఅంశము పాతిపదికపై ఉండాలి ఉత్తమ, ద్వితీయ, తృతీయ ప్రదర్శనలకు రు. 300/- రు. 200/- రు. 100/- నగదు బహుమతులు, రచనకు రు. 116/-లు ఇవ్వబడతాయి.

దరఖాస్తులకు తుది గడువు 1976 అక్టోబరు 11. ప్రాథమిక పరిశీలన అక్టోబరు 15 నుండి ప్రారంభించబడుతుంది వివరాలకు పి. వి వీరాచార్యులు, కార్యదర్శి) స్థానిక కళాపరిషత్. కప్పావీధి, రాజమండ్రి.3కు వ్రాయవచ్చును.

లేబర్ కేసులకు ప్రత్యేక బెంచి ఏర్పాటుపట్ల హర్షం

హైదరాబాద్, ఆగస్టు 21

లేబర్ కేసులను చూసేందుకు రాష్ట్ర హైకోర్టులో ప్రత్యేక బెంచిని ఏర్పాటు చేసినందుకు ప్రదేశ్ ఆల్‌షాప్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, ఆర్గనైజింగ్ కార్యదర్శి అయిన శ్రీ పి. వాసుదేవ్, శ్రీ ఇ. భద్రయ్య, శ్రీ అమరనాథ బర్మన్‌లు హర్షం వెలిబుచ్చారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమం క్రింద ఇటువంటి బెంచిని ఏర్పాటుచేసినందుకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు,

20అంశాల కార్యక్రమం అమలుకు ప్రజాకమిటీల ఏర్పాటు ఆవశ్యకత

కడపజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యస్. శివరామిరెడ్డి పునరుద్ఘాటన

ప్రొద్దుటూరు, ఆగస్టు 19

20 అంశాల కార్యక్రమం సక్రమంగా అమలుజరగడానికిగాను కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీలు యితర ప్రజా సంఘాలతో కూడిన ప్రజా కమిటీలను ఏర్పాటు చేయాల్సిన అవశ్యకత ఎంతైనా వుందని కడప జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శిశ్రీయస్. శివరామిరెడ్డి నొక్కి చెప్పారు.

ప్రొద్దుటూరు తాలూకా 20 అంశాలకార్యక్రమం అమలు సదస్సు స్థానిక శ్రీ తలం వీరయ్య మెమోరియల్ హాల్లో ఈనెల 17 వ తేదీన జరిగిన సందర్భంగా అధ్యక్షతవహిస్తూ ఆయనపై విధంగా అన్నారు.

ఈ సదస్సుకు తాలూకాలోని 30 గ్రామాల నుండి పేద ప్రజలు, వ్యవసాయ కార్మికులు హరిజనులు, గిరిజనులు పెద్ద సంఖ్యలో హాజరయినారు.

భూ సంస్కరణల అమలు, వెట్టిచాకిరీ రద్దు, ఇళ్ళులేనివారికిఇళ్ళస్థలాలు హరిజన గిరిజన, ఇతర వెనుకబడిన కులాల వారికి బంజరు భూముల పంపిణీ కార్యక్రమం ఆశించినంతగా అమలు జరగడంలేదని ఆయన వెల్లడించారు.

అనంతరం, పంచాయతీ సమితి మాజీ అధ్యక్షులు శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ, ఆర్థిక కార్యక్రమం పేద ప్రజలు అభ్యున్నతికై ప్రకటించబడిందని ప్రజలకు ఉపయోగకరమైన కార్యక్రమం ఏదైనా ప్రభుత్వం చేపట్టినట్లయితే దానికి సంపూర్ణ మద్దతు నివ్వవలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు,

20 అంశాల కార్యక్రమం అమలుకు కమ్యూనిస్టుపార్టీ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.

ప్రముఖ స్వాతంత్ర యోధుడు శ్రీ రావులమునిరెడ్డి, ప్రసంగిస్తూ అత్యవసరపరిస్థితి ప్రకటించడం వల్ల క్రమశిక్షణ నెలకొందని పేర్కొన్నారు,

కమ్యూనిస్టుపార్టీ నిర్వహించిన పాదయాత్ర అనుభవాలను శ్రీ ఎ. సుబ్బారెడ్డి వివరించారు.

జిల్లా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ జె. వెంకట్రామరెడ్డి, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వై. పక్కిరారెడ్డి పట్టణ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అర్లగడ్డ వెంకటేశ్వర్లు, శ్రీ మందరం తదితరులు ప్రసంగించారు.

అనంతరం శ్రీ పక్కిరారెడ్డి కన్వీనర్‌గా 26 మందితో ఐక్య కార్యాచరణ కమిటీని ఎన్నుకున్నారు,

శ్రీ చౌడూరు బాలయ్య వందన సమర్పణతో సభ ముగిసింది.

భీమవరంలో

భీమవరం తాలూకా 20 సూత్రాల అమలు మహాసభ జరిగింది.

ఈ సభకు ప్రముఖ న్యాయవాది శ్రీ మంతెన రామలింగరాజు, శ్రీ కొండేపూడి కృష్ణమోహన్‌లు అధ్యక్షత వహించారు,

రాష్ట్ర రైతుసంఘ నాయకులు శ్రీసంకు అప్పారావు మాట్లాడుతూ ధనేశ్వరం ఆనకట్టవిషయంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే కలుగజేసుకొని పునర్నిర్మాణం చేయాలని అన్నారు.

అనంతరం జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఇందుకూరి సుబ్బారాజు మాట్లాడుతూ అభివృద్ధి నిరోధకుల నూతన ఎత్తుగడలను వివరించారు.

ఇంకా స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ కొత్తపల్లి నర్సరాజు పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సాగిరాజు సుబ్బారావు, తాలూకా యూత్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కొండపేటి వీరన్న, పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీనీరవల్లిసత్యనారాయణ, తాలూకా కమ్యూనిస్టునాయకులు శ్రీ బోనపాటి వెంకట రెడ్డి నాయుడు, భీమవరంమున్సిపల్ స్పెషల్ ఆఫీసరు శ్రీ యం. ధర్మారెడ్డి, పట్టణ ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ హైదర్ మొహియుద్దీన్, తాలూకా కార్యవర్గసభ్యులు శ్రీనాగిడి సాంబమూర్తి,తదితరులు మాట్లాడినారు.

వివిధ ప్రదేశాల్లో స్వాతంత్ర్య దినోత్సవాలు

ఏలూరులో

ఏలూరు, ఆగస్టు 22

30 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఏలూరులో కాంగ్రెస్-కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యాన స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. సంయుక్తంగా పట్టణంలో ఊరేగింపు జరిపారు.

ఈ సందర్భంగా జాతీయ జండాను శ్రీ మాటే వెంకటనారాయణ, అరుణ పతాకాన్ని శ్రీ పి. అప్పలస్వామి ఆవిష్కరించారు వివిధ క్రీడల పోటీలు జరిగాయి. శ్రీయుతులు కె. కోటేశ్వరరావు, బి కొండలరావు పరుగు పందెంలోను, పి. రాఘవులు, సి సైదులు ఈతలోను, ఎస్.వి.వి. ప్రసాద్ మెమోరియల్ సంకా శివయ్య మెమోరియల్ టీములు చెడుగుడులోను ప్రథమ ద్వితీయ బహుమతులు పొందాయి.

ఆ రోజు రాత్రి జరిగిన బహిరంగ సభకు శ్రీ పెంగవరపు అచ్యుతరావు అధ్యక్షత వహించారు. సభలో శ్రీయుతులు ఎ. సర్వేశ్వరరావు, మాటే వెంకట నారాయణ పూడి అప్పలస్వామి, జి. సింహాచలం, సి. హెచ్. సింహాచలం, పి. ఆర్. కామరాజులు ప్రసంగించారు,

సాంఘిక సంక్షేమ-గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహాలు, దుస్తుల తయారీ కేంద్రా సంయుక్తంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరిపాయి. శ్రీమతి నిర్మలా కుమారి స్వామిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పిల్లలకు, పుస్తకాలు, దుస్తులు పంచారు. జిల్లా సంక్షేమ శాఖాధికారిణి శ్రీమతి రామకృష్ణమ్మ, సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి శ్రీ కృష్ణమూర్తిలు పాల్గొన్నారు.

తణుకులో చలం

చిత్రకళా ప్రదర్శన

ఈ సందర్భంగా 'భారతీ విద్యాలయానికి సంబంధించిన బాలల చిత్ర కళా ప్రదర్శనలను జరిపారు. శ్రీయుతులు విశ్వేశ్వరరావు, ఎస్వాల రాజసింహం, యింకా అనేకమంది పాల్గొని బాలలకు బహుమతులు పంచారు.

అంతకు ముందు వర్కర్సు యూనియన్ ఆఫీసువద్ద జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యిందుకూరి సుబ్బరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, శాసనసభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ ప్రసంగించారు. మధ్యాహ్నం అక్కమాంబ స్టాఫ్ వర్కర్సు యూనియన్, సత్యనారాయణ స్పిన్నింగ్ వర్కర్సు యూనియన్‌ల ఆధ్వర్యాన శ్రీ మారెళ్ళ నరసింహారావు అధ్యక్షతన జనరల్‌బాడీ సమావేశం జరిగింది.

సమావేశంలో వివిధసంఘాల నాయకులు శ్రీమారెళ్ళనరసింహారావు కలిదిండిభీమరాజు శ్రీ యం. శ్రీపతి, శ్రీచిట్టూరి ప్రభాకరచౌదరి తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ మద్దాల వెంకటస్వామి తదితరులు ప్రసంగించారు.

అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

పెరవలి గ్రామంలో తాలూకా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ చింతకాయల చంద్రరావు వర్కర్సు యూనియన్ ఆఫీసు వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

సిరిసిల్లలో

వివిధ కార్యాలయాలపై జాతీయ పతాకాలను ఎగురవేశారు. కళాశాల ఆవరణలో జరిగిన బహిరంగ సభకు శాసనసభ్యులు శ్రీ జె నరసింగరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యువజన సమాఖ్య తరపున ఆటల పోటీలు నిర్వహించారు. లయన్స్‌క్లబ్‌వారు సైకిల్ రన్నింగ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు తహసీల్దారు బహుమతులు పంచారు.

హుజూర్‌నగర్‌లో

భూమి పంపిణీ

ఈ సందర్భంగా స్థానిక తాలూకా కార్యాలయం వద్ద మేజిస్ట్రేట్ శ్రీ రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో డిప్యూటీ కలెక్టర్ శ్రీ బి సూర్యారావు 7 ఎకరాల 67 సెంట్ల మిగులు భూమిని పంపిణీ చేశారు. తహశీల్‌దారు శ్రీ బి రాంరెడ్డి ప్రసంగించారు. శాసనసభ్యులు శ్రీ కె జితేందర్ రెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ జి ఎస్. రెడ్డి మాజీ సమితి సభ్యులు శ్రీ కె. ఓంకారం ఇంకా తదితరులు ప్రసంగించారు. కోదాడు సమితి వద్ద బి డి ఓ శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీవద్ద శ్రీ ఎం.నాగేశ్వరరావు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

హుజూర్‌నగర్‌కు చెందిన గోవిందపురం హరిజన కాలనీ విద్యుదీకరణకు శ్రీ జి ఎస్. రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తహసీల్దారు శ్రీ బి రాంరెడ్డి విద్యార్థులకు బహుమతులు పంచారు.

ఈ సందర్భంగా లైన్స్‌క్లబ్ వారు ఉచిత హోమియో క్లినిక్‌ను ఏర్పాటు చేశారు

ప్రొద్దుటూరులో

స్థానిక శాఖా గ్రంథాలయంవద్ద కడప జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ వి. సుబ్రహ్మణ్యంరెడ్డి జాతీయ జండాను ఎగురవేశారు ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. కె బాబూ గ్రంథాలయంలో పాఠ్య పుస్తకాల విభాగానికి ప్రారంభోత్సవం చేశారు.

అనంతరం శ్రీ వి. పుల్లారెడ్డి అధ్యక్షతన సభ జరిగింది.

సభలో ప్రిన్సిపాల్ ఆర్ కె బాబు, సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ రవిశంకర్, బి. డి వో శ్రీ వేదాద్రియ్య అడ్వొకేట్ శ్రీ బి సుబ్బారెడ్డి తదితరులు ప్రసంగించారు.

సాయంకాలం రేడియో ఆర్టిస్టు శ్రీ శ్రీనివాసుల వీణా వాయిద్య సంగీత కచేరి జరిగింది, అనంతరం విద్యార్థినులకు వక్తృత్వ పోటీలు జరిగాయి. సోషలిజం, గ్రంథాలయాలు, "గ్రంథాలయాలు-స్త్రీ" అనే అంశాలపై జరిగాయి. విజేతలకు బహుమతులు పంచారు. ఈ కార్యక్రమాల్లో కళాశాల లెక్చరర్లు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ళలో

గ్రామ పంచాయితీ కార్యాలయం భవనంపైన సర్పంచ్ శ్రీ బి వెంకటసుబ్బయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు ఈ సందర్భంగా ఉప సర్పంచ్ శ్రీ జి. అబ్దుల్‌ఖాదర్ ప్రసంగించారు. సమితి భవనంపైన హరిజన మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి ఎం. మార్తమ్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

రేపల్లెలో

గుంటూరు జిల్లా రేపల్లెలో స్వాతంత్ర్య ఉత్సవాలు వైభవంగా జరిగాయి పురపాలక సంఘ ఆఫీసుమీద కమిషనరు శ్రీ యస్. ఆర్. మోహనరావు జండా ఎగురవేశారు. ఆ కార్యక్రమానికి పుర ప్రముఖులు శ్రీ అల్లవర్తి ఆదిశేషయ్య, కొట్టూరు చిన్న కోటేశ్వరరావు, శ్రీ మేకా రామకోటేశ్వరరావు, పురపాలక సంఘ సిబ్బంది హాజరయ్యారు.

నిత్య సహాయ మాతా కాన్వెంట్‌లో పురపాలక సంఘ కమిషనర్ అధ్యక్షతన సభ జరిగింది శ్రీమతి యస్. ఆర్. సరోజిని మోహనరావు జండా ఎగుర వేశారు,

ఇంకా పట్టణంలో తాలూకా ఆఫీసు. సమితి ఆఫీసు, కాలేజీలు, స్కూల్సు, ఆసుపత్రి, తదితర ప్రభుత్వ కార్యాలయముల వారు జండా ప్రతిష్ఠాపన చేశారు.

భట్టిప్రోలులో

భట్టిప్రోలులో గౌతమి రిక్రియేషన్ క్లబ్ వారి ఆధ్వర్యాన స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించారు. పేదలకు వస్త్రదానం చేశారు. ఆ సందర్భంగా సభ జరిగింది. సభకు క్లబ్ అధ్యక్షులు శ్రీ పులిగొండ రాధాకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. డాక్టరు జి.ఎ.ఎ. ప్రసాద్ జండా ఆవిష్కరణ చేశారు. ఆటల పోటీలలో విజేతలకు డాక్టరు జి టి. కె. వి.రంగాచార్యులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ కొలవరపు సుబ్రహ్మణ్యం, శ్రీ అక్కిరాజు హనుమంతరావు ఉపన్యసించారు. క్లబ్‌కార్యదర్శి శ్రీ రవూఫ్ ఖాన్ వందన సమర్పణ చేశారు.

కడపలో

కడప పట్టణంలోని నాగరాజుపేట మునిసిపల్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో అర్బన్ రేంజి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీమతి గీతాంజలి ఆధ్వర్యాన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం జరిగింది.

శ్రీమతి గీతాంజలి పతాకావిష్కరణ చేశారు.

ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. పి. సుబ్బారాయుడు. ఉపాధ్యాయుడు శ్రీ యస్. రాజాసాహెబ్ మాట్లాడారు.

బేతులచెర్వులో

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా బేతులచెర్వు గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఊరేగింపులు జరిపారు.

ప్రధానోపాధ్యాయులు శ్రీ జె రంగయ్య సహాయ ఉపాధ్యాయులు శ్రీ కె వి. యస్. ఆచార్యులు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.

ఆటల పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

పరుచూరులో

ప్రకాశంజిల్లా చీరాల తాలూకా పరుచూరు బి.ఎల్.టి.డి కంపెనీలో ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవము జరుపబడింది. మేనేజరు ఇన్‌చార్జి శ్రీ పి. హెచ్ కె శర్మ జాతీయపతాకమును ఎగురవేశారు. అనంతరం పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.

వెనుకబడిన వర్గాలు జరిపిన స్వాతంత్ర్య దినోత్సవంలో స్వాతంత్ర్య సమర యోధుడు శ్రీ యద్దనపూడి రామలింగయ్య జాతీయ పతాకమును ఎగురవేశారు

పంచాయితీ సమితి ఆఫీసుపై బి డి వో ఇన్‌చార్జి శ్రీ వి బి లక్ష్మణం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

ఎలిమెంటరీ పాఠశాల ఆవరణలో శ్రీ వి. బి భాస్కరం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

మిర్యాలగూడలో

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ సినిమా ఉద్యోగుల కార్యాలయానికి శ్రీ కె రత్నయ్య ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా శ్రీ జి అనంతరాములు జెండాను ఆవిష్కరించారు,

యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఇ చందు అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీయుతులు మహమ్మద్‌ఖాన్, పి. అచారి తదితరులు ప్రసంగించారు

శ్రీ జనార్దన్ వందన సమర్పణ చేశారు.

ముమ్మిడివరంలో

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా యువజన సమాఖ్య ఆధ్వర్యాన ముమ్మిడివరంలో శ్రీ సుతాపల్లి సత్యనారాయణ అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ, రాష్ట్ర ఇస్కస్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి పి విరంజీవికుమారి, అమలాపురం తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ రెడ్డి కొండలరావు తదితరులు ప్రసంగించారు.

అనంతరం రామచంద్రపురం దళం వారిచే బుర్రకథ చెప్పబడింది.

కేశనకుర్రులో

కేశనకుర్రు గ్రామంలో వ్యవసాయ కార్మికసంఘ ఆధ్వర్యాన 510 మంది వ్యవసాయ కార్మికులు, చేతివృత్తులవారు, సన్నకారు రైతుల ప్రదర్శన జరిపారు. ఈ ప్రదర్శనకు శ్రీ గాదిరాజు సూర్యనారాయణ రాజు, శ్రీ భూపతి వెంకటనర్సయ్య, శ్రీరెడ్డి కొండలరావు, శ్రీవిట్టల భరతరావు తదితరులు నాయకత్వం వహించారు అనంతరం కచ్చేరి పావిడి సెంటరులో బహిరంగసభ జరిగింది.

అమలాపురంలో

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అమలాపురంలోని ఆర్. టి సి ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంవద్ద స్థానిక శాసనసభ్యులు శ్రీ కుడిపూడి ప్రభాకరరావు జాతీయ పతాకము ఆవిష్కరించారు.

జిల్లా మేనేజరు శ్రీ ఎ. రామిరెడ్డి, జి అప్పాజిరావు, చింతపల్లి కృష్ణమూర్తి తదితరులు ప్రసంగించారు.

ఆర్. టి. సి డిపోవద్ద మేనేజరు శ్రీ ఎ రామిరెడ్డి జెండాను ఎగురవేశారు.

అమలాపురం, కాలేజీ, హైస్కూలు మున్సిపల్ ఆఫీసు, కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ ఆఫీసు, కోనసీమ సెంట్రల్ బ్యాంకులలో యీ ఉత్సవాలను నిర్వహించారు.

ఆగ్నేయ రైల్వేలో

ఆగ్నేయ రైల్వే అంతటా స్వాతంత్ర్య దినోత్సవాలు జరిగాయి

గార్డెన్ రీచ్‌లోని రైల్వే ప్రధాన కార్యాలయంలో జనరల్ మేనేజరు జాతీయ పతాకము ఆవిష్కరించారు,

చందుపట్ల గ్రామంలో పబ్లిక్ కాల్ ఆఫీసు

నల్గొండ, ఆగస్టు 20

నల్లగొండ జిల్లా నక్రేకల్ సమితిలోని చందుపట్ల గ్రామంలో పబ్లిక్‌కాల్ ఆఫీసుకు స్వాతంత్ర్య దినోత్సవంనాడు నక్రేకల్ టెలిఫోన్ ఎక్ఛేంజి జూనియర్ ఇంజనీరు శ్రీగోపాలకృష్ణ ప్రారంభోత్సవం జరిపారు.

భుట్టో-దావూద్ చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 21

ఆఫ్ఘన్ అధ్యక్షుడు మహమ్మద్ దావూద్, పాక్ ప్రధాని జడ్ ఎ భుట్టోలు నేడు రావల్పిండిలో రెండు గంటలపాటు సమావేశం జరిపారని పాక్ రేడియో తెలిపింది.

కొలంబోలో జరిగిన అలీన దేశాల శిఖరాగ్ర సభ గురించి వారిరువురు చర్చించారని రేడియో తెలిపింది

చర్చలలో పాక్ ప్రధానికి విదేశాంగ, రక్షణమంత్రి అజీజ్ అహ్మదీ, విదేశాంగ శాఖ కార్యదర్శి ఆగాషాహిలు, ఆఫ్ఘన్ అధ్యక్షునికి, డిప్యూటి విదేశాంగ మంత్రి సీనియర్ అధికారులు సహాయపడ్డారనిపాక్ రేడియో తెలిపింది

చర్చలు యింకా కొనసాగుతాయనికూడా రేడియో తెలియచేసింది. పాక్‌లో నాలుగు రోజులపాటు అధికార పర్యటన జరిపేదుకు కొలంబోనుండి దావూద్ నిన్నఇస్లామాబాద్ చేరుకున్నారు.

గుంతకల్ డివిజన్‌లో రైళ్ళ రాకపోకలకు అంతరాయం

గూడ్సు పట్టాలుతప్పిన ఫలితంగా

మద్రాసు, ఆగస్టు 21

నేటి ఉదయం గుంతకల్ డివిజన్‌లోని గూటి-నందలూర్ బ్రాంచ్ సింగిల్ లైన్ సెక్షనలో ఒక గూడ్సు రైలు పట్టాలు తప్పిన ఫలితంగా రైళ్ళ రాకపోకలకు అంతరాయం కల్గిందని దక్షిణరైల్వే విడుదలచేసిన ఒక పత్రికా ప్రకటన తెలిపింది.

ఈ ప్రమాదంవల్ల ఎవరూ గాయపడలేదని, బొంబాయి-మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్ 7 గంటలు ఆలస్యంగా రావలసి వచ్చిందని ప్రకటన తెలిపింది

దాదర్-మద్రాసు ఎక్స్‌ప్రెస్, మద్రాసు-బొంబాయి మెయిలు కూడా ఆలస్యంగా నడుస్తున్నాయని ప్రకటన తెలిపింది.

క్రీడల స్థాయి పెంపుకై వ్యాయామ విద్యను నిర్బంధం చేయాలి

గుంటూరు సెకండరీస్కూళ్ళ లీగ్ వార్షికోత్సవంలో పలువురి సూచన

గుంటూరు, ఆగస్టు 22

గుంటూరు పట్టణ సెకండరీ పాఠశాలల లీగ్ 46వ వార్షికోత్సవ ఆటల పోటీల ముగింపు సభ ఈనెల 17వతేదీసాయంత్రం 5 గంటలకు శ్రీ పాటిబండ్ల సీతారామయ్య హైస్కూలులో జరిగింది.

సభకు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఇస్కా వసంతకుమార్ అధ్యక్షత వహించారు

సభా ప్రారంభంలో జి. టి యస్ యస్. ఎ అధ్యక్షులు శ్రీ జి. సుబ్బారావు పతాకాన్ని ఆవిష్కరించారు.

ప్రముఖ వైద్యులు డాక్టరు కె. బసవపున్నయ్య సభలను ప్రారంభించారు.

శ్రీయుతులు తోట వెంకటేశ్వరరావు (సి. బి పి ఇ హైదరాబాదు) సి హెడ్. సుబ్బారావు. (ఆర్ బి పి ఇ గుంటూరు) కె వి సుబ్బారావు యస్. పి యస్. హెచ్ స్కూలు కార్యదర్శి క్రీడల స్థాయిని పెంపొందించుటకు వ్యాయామ విద్యను నిర్బంధ విద్యగా చేయాలని తమ ప్రసంగాలలో సూచించారు.

అనంతరం సీనియరు విద్యార్థుల "షాట్‌పుట్, జూనియరు విద్యార్థుల "బ్రాడ్ జంప్" పోటీలు జరిగాయి

క్రీడాభిమానులు అనేకులు క్రీడల అభివృద్ధికి అవసరమయిన ఆర్థిక సహాయం చేయగలమని వాగ్దానం చేశారు.

అనంతరం జి. టి యస్. యస్. ఏ కార్యదర్శి శ్రీ యమ్. పుల్లారావు వందన సమర్పణ గావించారు. (వి. వి.)

తాడిపత్రి తాలూకాలో 249.70 ఎకరాల మిగులుభూమి పంపిణీ

అనంతపురం, ఆగస్టు 22

అనంతపురంజిల్లా తాడిపత్రి తాలూకాలో భూ సంస్కరణల చట్టం క్రింద లభించిన మిగులు భూమిని పంపిణీ చేసిన వివరాలను డిప్యూటీ తహసిల్‌దారు శ్రీ రామాంజనరెడ్డి ఇటీవల తెలిపారు,

చిన్న పొలమంద, పెద్ద పొలమడ, పెనగలగూడూరు, సజ్జూరు, బ్రాహ్మణపల్లె, పెద్ద మలెపల్లి, మేడిపర్తి, తదితర గ్రామాలలో 249 70 ఎకరాల భూమిని 200మందికి పంపిణీ చేసినట్లు తెలిపారు.

ఇంకా 9 గ్రామాల్లో 90 ఎకరాలు త్వరలో పంపిణీ చెయ్యనున్నట్లు చెప్పారు.

పుట్లూరు గ్రామంలో 56 86 సెంట్ల భూమిని పంపిణీచేసేసందర్భంలో హైకోర్టు నుండి స్టే వచ్చి నిలిపివేశారని, తాలూకాలో ఇంకా 4 వేల ఎకరాల భూమి లభ్యమయే అవకాశాలున్నాయని ఆయన తెలిపారు. (వి. వి)

19 జిల్లాలకు గ్రామీణాభివృద్ధి కేంద్ర కార్యాచరణ పథకం

— శ్రీ స్వామినాథన్ వెల్లడి

మద్రాసు, ఆగస్టు 20

దేశంలోని 19 జిల్లాలలో గ్రామీణాభివృద్ధి కార్యాచరణ పథకానికి కేంద్రం సన్నాహాలు చేస్తున్నది.

ఈ పథకం క్రింద వివిధ అధికారులకు శాస్త్రీయ, పారిశ్రామిక విద్య, వ్యవస్థాపన సంస్థల బాధ్యతలను వేరువేరుగా కేటాయిస్తారు.

1977 మార్చికి ముందుగానే ఈజిల్లాల్లో కార్యక్రమాల్లోని కొన్ని అంశాలు ప్రారంభించబడతాయని, ఈ 19 జిల్లాల్లో ధర్మపురి ఒకటని భారత వ్యవసాయ పరిశోధనా మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం. ఎస్. స్వామినాథన్ వెల్లడించారు.

ఇక్కడి భారత సాంకేతికసంస్థ 13 వ స్నాతకోత్సవాల్లో ప్రసంగిస్తూ శ్రీ స్వామినాథన్ పైవిషయం తెలియజేశారు.

వరిసాగులో కొత్త పనిముట్లు వాడే పథకం

న్యూఢిల్లీ, ఆగస్టు 22

వరిసాగులో మెరుగుపరచిన వ్యవసాయ పనిముట్లను వినియోగించే ఒక కొత్త పథకాన్ని ప్రచారం చేయడాన్ని కేంద్ర వ్యవసాయ, నీటి పారుదల మంత్రిత్వశాఖ ప్రారంభించింది.

వరి ఉత్పత్తిని అధికం చేయడంలో జాతీయ కార్యక్రమంలో భాగంగా యీ పథకం మొదట అస్సాం, మధ్యప్రదేశ్, ఒరిస్సా, బీహార్‌లోని చోటానాగపూర్‌లలో ఎంపికచేసిన 300 బ్లాకుల్లో యీ సంవత్సరం ప్రారంభించబడుతుంది.

నారుమళ్ళు సిద్ధం చేయడంలో, నాట్లు వేసే పద్ధతుల్లోనూ ఆ ఆధునిక పరికరాలను వినియోగించడం ద్వారా పంట దిగుబడి పెంపు చేయడానికి వీలుగా రైతులను ప్రోత్సహించడం జరుగుతుంది.

కెమిస్ట్రీలో పి.హెచ్.డి

శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యశర్మకు

వాల్తేరు, ఆగస్టు 22

శ్రీ వట్టెల సుబ్రహ్మణ్యశర్మ (యం. యస్సి)కు కెమిస్ట్రీలో పి హెచ్. డి డిగ్రీ యివ్వాలని ఆంధ్ర యూనివర్శిటి వైస్ ఛాన్సలర్ నిర్ణయించినట్లు రిజిస్ట్రార్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

అన్నారములో మత్స్య సహకార సంఘం స్థాపన

అన్నారము ఆగస్టు 22

నిజామాబాద్ జిల్లా కామారెడ్డి తాలూకా అన్నారము గ్రామంలో 60 మంది సభ్యులతో నూతనంగా మత్స్య పారిశ్రామిక శాఖ సహకార సంఘాన్ని ఏర్పాటు చేశారు. సర్పంచ్ శ్రీ వి రాజారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. జిల్లా మత్స్య మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు శ్రీ డి. నారాయణ పాల్గొని సహకార సంఘాల ఆవశ్యకత తదితర విషయాలపై ప్రసంగించారు.

అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శ్రీచినలక్ష్మిగంగయ్య, కార్యదర్శి శ్రీ బి. బాలరాజులను, మరో 7 గురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు శ్రీ బాలరాజు వందన సమర్పణ చేశారు.

నెల్లూరు తాలూకా గ్రామాల పేదలకు మిగులు భూమి పంపిణీ

నెల్లూరు, ఆగస్టు 19

నెల్లూరు తాలూకాకు చెందిన 6 గ్రామాలలోని 169 మంది హరిజనులకు, 66 మంది గిరిజనులకు 13 మంది వెనుకబడిన వర్గాలవారికి 161 ఎకరాల మెట్ట, 64 ఎకరాల మాగాణి భూములను యీ నెల 13 న జిల్లాకలెక్టర్ శ్రీ పి. అర్జునరావు పంచిపెట్టారు. ఈ భూములు భూ పరిమితిచట్టం క్రింద ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నవే.

మూటుపల్లి గూడూరులో ఆరుగురు భూస్వాములనుండి స్వాధీనం చేసుకున్న 46 ఎకరాల 12 సెంట్ల మాగాణిభూములను, కూడా జిల్లాకలెక్టరు 119మంది హరిజనులకు 18మంది గిరిజనులకు పంచిపెట్టారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు జిల్లా కలెక్టరు అధ్యక్షతవహిస్తూ భూపరిమితచట్టం ఇరవైసూత్రాల అంశాల ప్రాధాన్యతను వివరించారు.

నెల్లూరు టౌన్ స్టేట్ బ్యాంకు బ్రాంచి మేనేజరు శ్రీ ఎ. శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ మిగులు భూములు పొందినవారికి ఎద్దులను, పాడిపశువులను కొనేందుకు స్టేట్ బ్యాంకి రుణాలిస్తుందన్నారు.

ఈ భూములు పొందిన వారికి ఒక్కొక్కరికి రు. 12 విలువచేసే 10 కిలోల బొప్పెర అధిక దిగుబడి విత్తేవరి విత్తనాలను నెం 3672 (మొలగొలుకులు) కలెక్టరు పంచి పెటారు.

సర్పంచ్ శ్రీ పి. బలరామిరెడ్డి కూడా మాట్లాడారు. ముందుగా శ్రీ కె శ్రీనివాసరావు స్వాగతం చెప్పారు. ఆర్ డి. వో శ్రీ ఎస్. రంగారావు వందన సమర్పణ చేశారు.

తోడేపల్లి గ్రామానికి చెందిన 9 మంది హరిజనులకు 2 ఎకరాల 30 సెంట్ల మాగాణి భూమిని కూడా కలెక్టరు పంచారు.

తప్పెర కోడూరు గ్రామంలో 32 ఎకరాల 37 సెంట్ల మెట్టభూమిని 44 మంది జాలరులకు, కొరుటూరు గ్రామంలో 87 ఎకరాల 85 సెంట్ల మెట్ట భూములను మరో 68 మంది జాలరులకు, ఇద్దరు గిరిజనులకు పంచిపెట్టారు. 20 ఎకరాల మెట్ట భూమిని కూడా యిళ్ళస్థలాలకై 69 మంది జాలరులకు పంచారు.

మైపాడు గ్రామంలో 38 ఎకరాల 52 సెంట్ల మెట్టభూమిని 23 మంది జాలరులకు, 10 మంది గిరిజనులకు, మరో ½ ఎకరం యిళ్ళస్థలాలకై మరో 10 మంది గిరిజనులకు, కొమరిక గ్రామంలో 15 ఎకరాల 24 సెంట్ల మాగాణి భూమిని, 4 ఎకరాల 2 సెంట్ల మెట్ట భూమిని 38 మంది హరిజనులకు, 36 మంది గిరిజనులకు ఆర్. డి. ఓ. శ్రీ వి ఎస్. రంగారావు పంచిపెట్టారు.

కొల్లూరులో పశువుల ఆరోగ్య శిబిరం

కొల్లూరు, ఆగస్టు 21

తెనాలి తాలూకా కొల్లూరు గ్రామంలోని పశువుల ఆస్పత్రిలో పశువుల ఆరోగ్యశిబిరం యీ నెల 16 న నిర్వహించబడింది.

సాంద్ర పశుగణాభివృద్ధి పథకం, విజయవాడ, పశుగణాభివృద్ధి కేంద్రం పెదరావూరు, స్థానిక పశువుల ఆస్పత్రి సిబ్బందితో నిర్వహించబడిన యీ శిబిరంలో అనేక పశువులకు గర్భకోశ వ్యాధులను పరీక్షించారు. వాటిలో 48 శాతం పశువులకు జనన వ్యాధి వున్నట్లు నిర్ణయించారు. వచ్చిన పశువులన్నింటికి ఉచిత చికిత్స చేశారు.

(వి. వి.)

రేడియో

మంగళవారం ఆగస్టు 24
శక 1898 .·. భాద్ర 2

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కి. హె.)

6.00వందేమాతరం; 6.10భక్తిరంజని; అధ్యాత్మ రామాయణ కీర్తనలు; 6 55 కవితాంజలి; 7-15 చైతన్యరథం; 7-30 చిత్రసీమ; 8.3 షేక్ మస్తాన్‌సాహెబ్. క్లారినెట్; 11-45 ఉన్నత పాఠశాలలకు; 12 05 కర్ణాటక సంగీతం: 12.20 హిందీపాఠం; 1.00 చిత్రసీమ; 2.10 ఉన్నత పాఠశాలలకు; 5.30 ఈ పాట నేర్చుకుందాం; 5.45 సంగీత సుధ - అరియక్కుడి రామానుజ అయ్యంగార్ - గానం; 7.45 ఈనాటి విషయం; 8 00 గాంధీ పుట్టిన దేశమే ఇది- నాటకం; 9 30 నేషనల్ ప్రోగ్రామ్ ఆఫ్ టాక్స్; 9 45 రాగం, తానం, పల్లవి విజయవాడ నుండి; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (840 కి. హె.)

6.00 వందే మాతరం, శుభోదయం; ప్రసార విశేషాలు: 6-10 భక్తి రంజని; దేశభక్తి గేయం, రామదాసు కీర్తనలు, హనుమాన్ చాలీసా: 7-15 చైతన్య రథం; 7 45 చిత్రసంగీతి; 8.25 కొత్త పుస్తకాలు. 11.45 ఉన్నత పాఠశాలలకు: 12.05 వల్లి కృష్ణమూర్తి - వయొలిన్; 1.00 చిత్ర తరంగిణి; 2.10 ఉన్నతపాఠశాలలకు. 5-30 సంగీతశిక్షణ (దేశభక్తి గేయం); 5.45 హిందీ పాఠం: 6 30 యువవాణి - కదంబ కార్యక్రమం; 7.45 హైదరాబాదు వలె. 8.00 నాటకం. 8.30 సాన్నా - యిగడు; 9.15 స్పాట్ లైట్; 9 30 నేషనల్ ప్రోగ్రామ్ ఆఫ్ టాక్స్: 9-45 రాగం, తానం పల్లవి - నాముదరపు సుబ్బారావు - వీణ, డి. రామమోహనరావు - మృదంగం; 10-30 ప్రసార సమాప్తి.

విశాఖపట్టణం

322.6 మీ. (930 కి. హె.)

ప్రసారము I

6.00 వందే మాతరం, శుభోదయం; 6.05 భక్తిరంజని - పాండురంగాష్టకం, రామదాసు కీర్తనలు, పుష్పాంజలి - భక్తి గేయాలు; 7.30 సుద్ద సంగీతం - ఎస్. రామచంద్ర అయ్యర్ - గానం; 7.45 ఆరాధన - హిందీ భక్తిగేయాలు.

ప్రసారం-II

12.05 మధుమంజరి; 1.00 కూ మంగళం సోదరీమణులు - గానం.

(I, II ప్రసారాలలో మిగతా కార్యక్రమాలు విజయవాడ వలె)

ప్రసారము III

5.30 సంగీత శిక్షణ (దేశభక్తిగేయం) 5.45 హిందీ పాఠం: 6.50 ఉషఃకాంతులు; 8.00 నాటకం; 8.30 స్వరమాలిక: 9.30 నేషనల్ ప్రోగ్రామ్ ఆఫ్ టాక్స్ 9.45 రాగం. తానం, పల్లవి; 10 30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

(మిగతా కార్యక్రమాలు హైదరాబాదువలె).

కడప

(333.3 మీ. 900 కి. హె.)

ప్రసారము - I

6.00 వందేమాతరం: సుప్రభాతం. 6 10 భక్తి రంజని: తూము నరసింహదాసు కీర్తనలు ద్వాదశ జ్యోతి స్తోత్రం: 7.30 కర్ణాటక సంగీతం - అమలూర్ సంజీవయ్య బృందం - నాదస్వరం; 8.30 చిత్రమంజరి - ఆమె ఎవరు, సంసారం, సంసారం - సాగరం, శారద, శ్రీకృష్ణార్జున యుద్ధం, ప్రాణ మిత్రులు, పూలరంగడు.

ప్రసారము II

12.05 చిత్రలహరి - అడుగు జాడలు సుండి: 1.00 కర్ణాటక సంగీతం - అమలూర్ సంజీవయ్య బృందం - నాదస్వరం.

ప్రసారము III

5.45 చిత్రమాల - జ్యోతి, జేబుదొంగ, గౌరి. మంచి మనుషులు: 8.00 నాటిక; 9 45 రాగం, తానం, పల్లవి

(మిగతా కార్యక్రమాలు హైదరాబాదువలె)

అమ్మకము

సన్‌మైకా వ్యాపారస్థులకువర్క్‌షాపులవారికి, షోరూముల వారికి సినిమా యజమానులకు, హోటలుయజమానులకుకంట్రాక్టర్లకు,స్విచ్ బోర్డుల వారికి 20 8.76నుండి 20 9.76 వరకు సన్‌మైకా షీట్లు సగము రేటుకు ఇవ్వబడును. నవరంగ్ ఇండస్ట్రీస్, నవరంగ్‌టాకీస్‌వద్ద, విజయవాడ.2

కనకదుర్గా టాకీస్
విజయవాడ

ఉదయం ఆద్మీ
11-30 ఆట ఔర్ ఇన్‌సాన్
రోజూ 3 ఆటలు అమ్మా-నాన్న

ANDHRA UNIVERSITY

PRESS COMMUNIQUE

It is hereby notified that the latest dates for payment of fee and submitting Exemption application to appear privately for the M. A., and M. Com., Degree Examinations have been extended as follows with effect from the Examinations of May, 1977.

(i) Last date for payment of Exemption fee and for the submission of Exemption applications without late fee.	1st September preceding the year of Examination.
(ii) Last date for payment of exemption fee with a late fee of Rs. 5/-	10th September of the year.

The last dates for payment of exemption fee with late fee of Rs. 10/-, Rs. 35/- and with ihe Maximum late fee of Rs. 100/- shall remain as usual.

(BY ORDER)

University Office,
Waltair,
Dt/ 19-8-1976.

(M. GOPALAKRISHNA REDDY)
Registrar.


ప్రపంచములో మొట్టమొదటి సారిగా
ప్రీమియర్ ఎలక్ట్రానిక్స్
కలకత్తా వారి సమర్పణ
రేడియో సాంకేతిక నిపుణతకే ఘనత కూర్చు 2 బ్యాండ్ల ట్రాన్సిస్టర్లో అదనపు బ్యాండు విభజనగల మీడియం వేవ్ బ్యాండుతో
1600 1400 1200 1000 800 700 600 550
MW1 200 300 400 500 MW1
1.6 1.4 1.2 1
MW2 200 250 300 MW2
16 14 12 10 8 7 6 5
SW 19 25 31 41 49 60 SW
ప్రీమియర్
ట్రాన్సిస్టర్ పాకి
మీడియం వేవ్‌పై వచ్చు అన్ని స్టేషన్లను దూర ప్రాంతములో ఉన్న మీరు వినగలుగుట కలకాదు కాని అది ప్రీమియర్ పాకి ట్రాన్సిస్టర్‌లోనే సుస్పష్టముగా, బిగ్గరగా వినగలరు. పాకి ట్రాన్సిస్టర్‌లో ఏ రేడియో స్టేషన్ నైన మీరు వినలేక పోతే మరి ఏ యితర తయారీ రేడియోలలో కూడా మీరు వినలేరు. ఈ సత్యమును గ్రహించ గోరినవారు మీకు దగ్గరలోని ప్రీమియర్ ట్రాన్సిస్టర్ డీలరును కలుసుకొని ధృవపరచుకోండి
* 4 టార్చిసెల్సుతో పనిచేయును
* సరసమైన ధర.
* సం॥నకు రు.7-50ల లైసెన్సు మాత్రమే.
* టేకు క్యాబినెట్
SUVARN
V.S.
Premier
మహారాష్ట్ర, దక్షిణ భారతదేశానికి పంపిణీదారులు
యునైటెడ్ ఎలక్ట్రానిక్స్ ప్రకాశంరోడ్ విజయవాడ 2 ఫోను 77623 గ్రామ్స్ UNITRON
QUALITY
CALCUTTA PRODUCT

విశాలాంధ్ర విజ్ఞానసమితితరఫున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి.వెంకటేశ్వరరావు
ఎడిటర్ . సి. రాఘవాచారి. ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్,
విజయవాడ-520004.R. No. 1138/57

వ్యవసాయ ప్రాతిపదికపై పారిశ్రామికీకరణ

కృష్ణాజిల్లా అభివృద్ధిమహాసభలో వక్తల ఉద్ఘాటన: ఆర్థికాభివృద్ధిసాధనకై శాంతిఆవశ్యకత

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఆగస్టు 21

కృష్ణాజిల్లాలో వ్యవసాయాన్ని మరింతగా అభివృద్ధిచేస్తూ వ్యవసాయ వనరుల ప్రాతిపదికపై ప్రభుత్వ రంగంలో పరిశ్రమలను నెలకొల్పాలని కృష్ణాజిల్లా అభివృద్ధి మహాసభలో నేడు ప్రసంగించిన వక్తలు విజ్ఞప్తి చేశారు.

రెండు రోజులపాటు జరిగే మహాసభ నేటి సాయంత్రం ఫిల్మ్‌ఛాంబర్‌లో ప్రారంభమయింది. అధ్యక్షవర్గం తరపున మహాసభకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కొల్లి పావనవీరరాఘవరావు అధ్యక్షత వహించారు. మహాసభకు కాంగ్రెసు, కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కృష్ణాజిల్లా అభివృద్ధికై వక్తలు పెక్కు సూచనలు చేశారు.

శ్రీ చనుమోలు

రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి శ్రీ చనుమోలు వెంకట్రావు మహాసభను ప్రారంభిస్తూ కృష్ణాజిల్లాను అభివృద్ధి చెందిన జిల్లాగా పరిగణిస్తున్నారని అయితే వాస్తవంగా జిల్లాలోని కొన్ని ప్రాంతాలు చాలా వెనుకబడి వున్నాయన్నారు. 20 అంశాల కార్యక్రమంలో భాగంగా యీ ప్రాంతాల అభివృద్ధికి కృషి జరుగుతున్నదన్నారు.

తాలూకా కేంద్రాలలో రెండు, మూడు నెలలలో మార్కెటింగ్ యార్డులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లాలో దాదాపు 400 కిలో మీటర్ల రోడ్లను జిల్లా పరిషత్ నిధులతో అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. మెట్ట ప్రాంతాలలో విద్యుద్దీకరణకు కృషి జరుగుతున్న దన్నారు.

దేశభక్తి, క్రమశిక్షణ కారణంగా సోషలిస్టు దేశాలు అభివృద్ధిసాధిస్తున్నాయని, అత్యవసర పరిస్థితిఅనంతరం దేశంలో క్రమశిక్షణ ఏర్పడిందని అన్నారు. 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ శ్రీకృష్ణ

శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ ప్రసంగిస్తూ అభివృద్ధిని సాధించాలంటే యుద్ధ వాతావరణం వుండకూడదన్నారు. ఇందుకై ఇరుగు పొరుగు దేశాలతో భారతదేశం సామరస్య సద్భావ ధోరణితో వ్యవహరించుతున్న దని అభినందించారు.

మనదేశం అభివృద్ధి సాధించడానికి అలీన విధానం, ప్రభుత్వరంగం, పారిశ్రామికీకరణ అవసరమని అన్నారు. ప్రభుత్వ రంగం ఎంతగా అభివృద్ధిచెందితే దేశం అంతగా స్వయం సమృద్ధి సాధించినట్లు కాగలదన్నారు. ఈ మూడు అంశాలను వ్యతిరేకించే శక్తులు ఎక్కడున్నా అప్రమత్తత వహించాలన్నారు. ప్రయివేట్ రంగం దేశ ప్రణాళికను ఛిన్నా భిన్నం చేయటానికి ప్రయత్నిస్తున్నదని హెచ్చరించారు. విదేశీ, స్వదేశీ గుత్త సంస్థల దోపిడీని తొలగించనిదే దేశం అభివృద్ధిని సాధించటం సాధ్యంకాదన్నారు.

దేశ ఆర్థిక వ్యవస్థను ముఖ్యంగా రైతులను మధ్య దళారీల బారినుండి తప్పించాలని ఆయన కోరారు. భాషా, కుల, ప్రాంతీయ ఉద్యమాలు దేశం అభివృద్ధికి కొద్దిగా కూడా మేలుచేయకపోగా నష్టం చేకూర్చాయని అన్నారు. ఈ ఉద్యమాలను తల ఎత్తనివ్వ కూడదని ఇందుకు దేశభక్తియుత, ప్రజాతంత్ర శక్తులు కలిసి కట్టుగా వ్యవహరించాలని శ్రీకృష్ణ విజ్ఞప్తిచేశారు.

శ్రీ మండలి

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు ప్రసంగిస్తూ 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలుకు ప్రతి గ్రామంలో కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

అభివృద్ధి పనుల నిధులు దుర్వినియోగం కాకుండా ప్రజలు నిఘా వహించాలని విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయ కార్మికులలో తగాదాలు సృష్టించటానికి కొందరు ప్రయత్నిస్తున్నారని, కార్మికులు ఐక్యంగా మెలగ అన్నారు. ఇళ్ళస్థలాల పంపిణీలో అవకతవకలు జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. బంజరు భూమి పంపిణీలో కూడ పెక్కు చోట్ల అవకతవకలు జరుగుతున్నాయన్నారు ఒక చోట ఒకే బంజరు భూమిని ముగ్గురికి యివ్వటం జరిగిందని ఆయన వెల్లడించారు.

ఆర్థిక కార్యక్రమాన్ని ఎవరో అమలు చేస్తారని ఎదురు చూడకూడదన్నారు.

శ్రీ రామచంద్రారెడ్డి

ఆంధ్రప్రదేశ్ రా.శా. సంఘీభావసంఘ ప్రధానకార్యదర్శి కాంగ్రెసు శాసనసభ్యుడు శ్రీ యస్ రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ సామ్రాజ్యవాద దేశాలుబహుళజాతికార్పొరేషన్ల ద్వారా వర్ధమాన దేశాల వనరులను ఏవిధంగా దోపిడి చేస్తున్నాయో సోదాహరణంగా వివరించారు. వలస సామ్రాజ్యవాద దోపిడీ బారినుండి తప్పించుకోవటానికి నూతన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికై కృషి జరుగుతున్న దన్నారు

20 అంశాల కార్యక్రమం సమస్యలను పూర్తిగా పరిష్కరించక పోయినప్పటికీ, కనీసం దీని అమలుకు చిత్తశుద్ధితో కృషి జరగాలన్నారు.

కార్యక్రమం అమలుకు ఐక్య ప్రజా కమిటీలు అవసరమని అంటే కమిటీలు [illegible] కాంగ్రెసు, కమ్యూనిస్టు, ఇతర ప్రజాతంత్ర కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలన్నారు

కృష్ణాజిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ప్రసంగిస్తూ, జిల్లా వ్యవసాయకంగా ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటుగా కృష్ణా జిల్లాలో విద్యను అభివృద్ధి చేయాలన్నారు. వివిధ రంగాలలో జరుగుతున్న అభివృద్ధి గ్రామీణ ప్రాంతాలలోకూడ వుండాలన్నారు. ఖరీ ఇంజనీరింగ్ ప్రాజెక్టు ఏర్పాటు జిల్లా పారిశ్రామికీకరణకు తోడ్పడగలదని ఆయన అన్నారు. ఇంకా ఎక్కువ పరిశ్రమలను స్థాపించాలని కోరారు.

శాసన సభ్యుడు శ్రీ కాజా రామనాథం ప్రసంగిస్తూ మునుగు కాల్వలను అభివృద్ధి చేయాలని, వ్యవసాయ ఉత్పత్తి పెంపుకు చర్యలు తీసుకోవాలనికోరారు

చక్కెర ఫ్యాక్టరీలకు వాటా ధనాలను వెంటనే సేకరించి వాటి స్థాపనకు పూనుకోవాలన్నారు. జిల్లాలో రోడ్ల సౌకర్యాలను అధికం చేయాలన్నారు.

కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బొడ్డు దేవసుందరం ప్రసంగిస్తూ బంజరుభూములను వ్యవసాయ కార్మికులకు కేటాయించి వాటి అభివృద్ధికి నిధులియిస్తే వ్యవసాయ ఉత్పత్తి పెరగగలదన్నారు. మైలవరం ప్రాంతం. కొన తదితర ప్రాంతాలలోని బంజరు భూముల సమస్యలను పరిష్కరించాలని కోరారు. హరిజనుల ఇళ్ళ స్థలాలు కేటాయించిన తర్వాత వాటి అభివృద్ధికినిధులను మంజూరు చేయాలన్నారు.

జిల్లాలో మత్స్య పరిశ్రమ అభివృద్ధిపై కృష్ణాజిల్లా యువజనకాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ చింతా సాంబశివరావు, విజయవాడ పట్టణ అభివృద్ధిపై విజయవాడ పట్టణ అభివృద్ధి కమిటీ తరపున పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ మాలెంపాటి భాస్కరరావు, జిల్లా కోళ్ళ పరిశ్రమ, పాడి పరిశ్రమపై శ్రీ కోట తంగారావులు పత్రాలు సమర్పించారు

ఆహ్వానసంఘ అధ్యక్షులు శ్రీ వెలిశెట్టి వెంకటేశ్వరరావు స్వాగతం చెపుతూ ఆర్థిక స్వాతంత్ర్యంకోసం వర్ధమాన దేశాలు సాగిస్తున్న పోరాటానికి సోషలిస్టు దేశాలు అండగానిలుస్తున్నాయని కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లాలోని మెట్ట తాలూకాల్లో భూగర్భ జల నిధులను వెలికితీసే పథకాలను రూపొందించాలని కోరారు.

ఆహ్వానసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కిలారు శ్రీనివాసమూర్తి వక్తలను వేదికమీదికి ఆహ్వానించారు.

శ్రీకొల్లిపావన వీరరాఘవరావు, శాసన సభ్యుడు శ్రీ డి. రామారావు, కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ జె. యస్. ఆర్. ఆంజనేయశాస్త్రి రాష్ట్ర శాంతిసంఘం కార్యదర్శి శ్రీ పొన్నం వీరరాఘవయ్య, పట్టణ వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ పచ్చిపులుసు వెంకట సుబ్బారావు, జిల్లా ఇస్కస్ అధ్యక్షులు డాక్టర్ పి. పద్మనాభరావుతో అధ్యక్షవర్గాన్ని శ్రీ శ్రీనివాసమూర్తి ప్రతిపాదించగా సభ ఆమోదించింది.

రాష్ట్ర శాంతి సంఘీభావ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ గూడవల్లి నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు శ్రీమతి యస్. అన్నపూర్ణమ్మ, స్వాతంత్ర్య సమర యోధులు శ్రీ పేట బాపయ్య, పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ చింతపల్లి రామచంద్రరావు, శ్రీ వై. వి. రాఘవరావు నాయుడులు వేదిక నలంకరించారు. శ్రీ కిలారు శ్రీనివాసమూర్తి కన్వీనరుగా స్టీరింగ్ కమిటీ ఏర్పడింది.

నేడు సభా ప్రారంభంలో శ్రీ చనుమోలు వెంకట్రావు, శ్రీ వేములపల్లి శ్రీకృష్ణలు శాంతి కపోతాలను ఎగుర వేశారు.

ప్రజాస్వామ్య మూలస్తంభాలైనపార్లమెంట్, న్యాయ వ్యవస్థ పరస్పర అవగాహనతో పనిచేయడం అవసరం

రాజ్యాంగ సవరణలపై ఎ.ఐ.సి.సి. ఉపసంఘం అధ్యక్షులు శ్రీ స్వరణ్‌సింగ్ స్పష్టీకరణ

బెంగుళూరు, ఆగస్టు 21

తగు విధంగా ఆమోదించిన రాజ్యాంగ సవరణ, రాజ్యాంగంలోని మిగతా చట్టాల వలెనే మౌలికచట్టం అవుతుందని, అందుచేత దాని చెల్లుబడిని గురించి సవాలు చేసే ప్రశ్న వుదయించదని రాజ్యాంగ సవరణలపై ఎ.ఐ.సి.సి. వుపసంఘం అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు శ్రీ స్వరణ్‌సింగ్ నేడిక్కడ తెలియజేశారు.

రాజ్యాంగానికి సవరణ అన్న అంశంపై ప్రసంగిస్తూ ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా చేయటానికిగాను, రాజ్యాంగ సవరణలను న్యాయస్థానాలలో సవాలు చేయరాదని రాజ్యాంగంలోని 368 వ నిబంధన స్పష్టీకరించేటట్లు మార్పు చేయాలని సంకల్పించబడిందని అన్నారు.

దీనివల్ల పార్లమెంటు లేక న్యాయ వ్యవస్థ ఏదివున్నతమైంది అన్నవిషయంపై వాద వివాదాలకు స్వస్తి జరగగలదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలయిన పార్లమెంటు, న్యాయ వ్యవస్థలు పరస్పర అవగాహనతో పని చేయటం ప్రధానమయిన అంశమని ఆయన అన్నారు.

విశిష్ట పద్ధతిలో ఆమోదించిన రాజ్యాంగ సవరణల చట్టబద్ధతను న్యాయస్థానాలు పరిశీలించే పద్ధతి ఏ దేశంలోనైనా వుందేమో తెలియదని అన్నారు, ఏ రాజ్యాంగం కూడా సవరించరానిదేమీ కాదని అన్నారు.

రాజ్యాంగం ఉపక్రమణికలో సెక్యులరిజం సోషలిజం భావనలను స్పష్టంగా పేర్కొనే నిమిత్తం కమిటీ ప్రతిపాదన చేసిందని అన్నారు. జాతి జీవనంలో ఈ రెండు విలువలకు రాజ్యాంగపరమైన పవిత్రతను కల్పించటమే ప్రతిపాదన ఉద్దేశ్యమని అన్నారు.

విధానాలను రూపొందించడంలో ప్రభుత్వానికి సక్రమ మార్గాన్ని నిర్దేశించటానికే "సోషలిస్టు" అన్న పదాన్ని ఉపక్రమణికలో చేర్చాలని ప్రతిపాదించడం జరిగిందని అన్నారు. సామాజిక ఆర్థిక మార్పుల సాధనకు సామాజిక ఆర్థిక న్యాయం లక్ష్యాలను అమలు చేయడం ప్రధానమని ఆయన అన్నారు.

ప్రాథమిక హక్కులకంటే ప్రభుత్వ విధానాల ఆదేశిక సూత్రాలకు ప్రాధాన్యం యివ్వాలని ప్రతిపాదించబడిందని అన్నారు. దీనివల్ల మనసోషలిస్టు కార్యక్రమాలను, సోషలిస్టు భావనలను కార్యాచరణలో పెట్టే క్రమం త్వరితమౌతుందని చెప్పారు.

ఉపక్రమణికలో "ఐక్యత" అన్న పదం తరువాత "సమగ్రత" అన్న పదాన్ని చేర్చడం ఐక్యతా భావాన్ని పటిష్టపరచటం చేయటానికి వుద్దేశించబడిందని అన్నారు.

రాజ్యాంగంలో పౌరుల బాధ్యతలు, విధులను చేర్చాలన్న ప్రతిపాదనలో నూతనత్వంగాని, అసహజమైనదిగాని ఏదీలేదని అన్నారు.

ఆధునిక రాజ్యాంగాలలో ప్రాథమికబాధ్యతలు విధులు వున్నాయనిఅన్నారు; ప్రాథమిక హక్కులతోపాటు బాధ్యతలుకూడా వున్నాయన్న విషయాన్ని పౌరులకు నిరంతరం గుర్తు చేయటానికే ప్రతిపాదన ఉద్దేశించ బడిందని అన్నారు, హక్కులు బాధ్యతలు పరస్పర ఆధారితాలని అన్నారు.

బెంగుళూరు - న్యూఢిల్లీ మధ్య ఎస్. టి. డి.

బెంగుళూరు, ఆగస్టు 21

బెంగుళూరు - న్యూఢిల్లీ మధ్య 24 గంటలు పనిచేసే ఎస్. టి. డి. పద్ధతిని ఈ సంవత్సరం డిసెంబర్ లోగా ప్రవేశ పెట్టడం జరుగుతుందని బెంగుళూరు టెలిఫోన్స్ మేనేజర్ శ్రీ వి. ఆర్. వేణుగోపాల్ నేడిక్కడ తెలియజేశారు.

బెంగుళూరు - బొంబాయిల మధ్య 1977-78 లో ఈ సౌకర్యం కల్పించబడుతుందని తెల్పారు.

ప్రస్తుతం బెంగుళూరు - న్యూఢిల్లీమధ్య ఎస్. టి డి. సర్వీస్ రాత్రి 7 గంటల నుండి ఉదయం 8 గంటలవరకు మాత్రమే వుంది.

రాష్ట్రపతికి ఫోర్డు సందేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 21

భారత్ అమెరికాలు ప్రపంచ మంతటా శాంతి, సహకారాలను అభివృద్ధి చేయడానికి కలిసి కృషిసల్పగలవనే ఆశాభావాన్ని అమెరికా అధ్యక్షుడు గెరాల్డుఫోర్డు వ్యక్తంచేశారు.

భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి శ్రీ ఫకృద్దీన్ ఆలీఅహ్మదీకు పంపిన సందేశంలో ఫోర్డు పైవిధంగా పేర్కొన్నారు.

రెండుదేశాలమధ్య మైత్రీ సంబంధాలు కొనసాగగలవని అభివృద్ధి చెందగలవని ఆశిస్తున్నామనికూడా ఫోర్డు తెలియచేశారు.

తైవాన్ టాలర్లు జరిమానాపై విడుదల

మద్రాసు ఆగస్టు 21

టాలర్ యజమానులు జరిమానా చెల్లించనందున జప్తుచేయబడిన రెండు తైవాన్ టాలర్లను మద్రాసు కస్టమ్స్ అధికారులు విడుదల చేయమన్నారు.

జరిమానా చెల్లించాలి లేదా టాలర్లను వదులుకోవాలని కస్టమ్స్ అధికారులు ఒక అవకాశ మిచ్చారు. అందుకు జరిమానా చెల్లించడానికే యజమానులు అంగీకరించి రెండు టాలర్లకు రు. 60 వేలు, అందులో గల రెండు చిన్న పడవలకు రు. 6 వేలు జరిమానా చెల్లించారని మద్రాసు కస్టమ్స్ ప్రతినిధి ఒకరు సమాచారకు చెప్పారు.

హరియానా వరద బాధితులకు రెండు లక్షల మంజూరు

న్యూఢిల్లీ ఆగస్టు 21

హరియానా, మహారాష్ట్ర, పంజాబ్ వరద బాధితులకు రెండు లక్షల రూపాయల చొప్పున ప్రధానిసహాయనిధినుండి మంజూరు చేశారు.

ప్రాయోగిక గృహ నిర్మాణాలకు రు. 3 లక్షల 25 వేలు

న్యూఢిల్లీ, ఆగస్టు 21

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఒక్కొక్క విభాగానికి 10నుండి 20 ప్రాయోగిక గృహాల సముదాయంతో 6 గృహ విభాగాలను నిర్మించుటకు కేంద్ర ప్రభుత్వం రు. 32500 మంజూరు చేసింది.

ఈ విభాగాలు పశ్చిమ బెంగాల్‌లోని విధి పూర్, హౌరాలోను గుజరాత్‌లోని ఆనంద్‌లోను బెంగుళూరులోను, న్యూఢిల్లీలోను, చండీగఢ్‌లోను నిర్మాణం చేయబడతాయి

50 శాతం గ్రామాలకు ప్రతిరోజు తపాలా సౌకర్యం

కమ్యూనికేషన్స్ శాఖామంత్రి శ్రీ ఎస్. డి. శర్మ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 21

దేశంలో 50 శాతం గ్రామాలకు ప్రస్తుతం ప్రతి రోజు తపాలా సౌకర్యం ఏర్పాటు చేయబడిందని కేంద్ర కమ్యూనికేషన్లశాఖ మంత్రి శ్రీ శంకర్‌దయాళ్‌శర్మ నేడు తెలియ చేశారు.

ఆకాశవాణి "యువవాణి" కిచ్చిన ఇంటర్వ్యూలో తపాలాశాఖ దేశంలోని వెనుకబడిన ప్రాంతాలకు, కొండ ప్రాంతాలకు, గ్రామాలకు పోస్టల్, ఇతర కమ్యూనికేషన్స్ సదుపాయాలు కల్పించడానికి పూనుకొంటున్నదని తెలియ చేశారు.

అన్ని గ్రామాలకు పోస్టల్ సదుపాయాలు కల్పించినప్పటికి, ఎక్కువ గ్రామాలకు వారానికి దాదాపుమూడుసార్లు ఉత్తరాల బట్వాడా జరుగుతున్నదని అన్నారు. ప్రస్తుతం ప్రతిరోజూ ఆ సౌకర్యాన్ని కలిగించాలని ఉద్దేశించినట్లు తెలిపారు,

ఈ సంవత్సరం అఖరుకు 85 శాతం గ్రామాలకు ప్రతిరోజూ ఉత్తరాల బట్వాడా తన శాఖ కల్పించగలదనే ఆశాభావం వ్యక్తంచేశారు.

క్విక్ మెయిల్ సర్వీసు 392 కేంద్రాలకు వర్తింపచేయటం జరిగిందని దానిక్రింద ఈ రోజు ఉత్తరం పోస్టు చేస్తే మర్నాడు గమ్యస్థానానికి చేరుకుంటుందని అన్నారు

నగరాలలోపల క్విక్ మెయిల్ సర్వీసు పథకం 16 రాష్ట్ర రాజధానుల్లో ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు.

పోస్టల్ రేట్లను ప్రస్తావించి ప్రపంచంలో ఏ దేశంతో పోల్చిచూచినా భారతదేశంలోని పోస్టల్ రేట్లు తక్కువగా ఉన్నాయని, భారతదేశంలో పోస్టల్ సర్వీస్‌లు మానవశ్రమపై ఎక్కువ ఆధారపడి వున్నాయని అన్నారు.

ఈశాఖ అన్నిఖర్చులు తనఆదాయంలోనే భరించు కుంటున్నదని కమ్యూనికేషన్స్ నుండి వచ్చినలోటును కూడా భర్తీ చేయడం జరుగుతున్నదని అన్నారు.

ఈశాఖ గ్రామీణ ప్రాంతాలకు ఎక్కువ సేవచేస్తున్నందుకు ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

వార్తాప్రసారాల ఉపగ్రహం విషయాన్ని ప్రస్తావించి భారతదేశం ఈవిషయమై అంతర్జాతీయ సంస్థకు ఇప్పటికే దరఖాస్తు చేయడం జరిగిందని తెలిపారు.

కొచ్చిన్, ఆగస్టు 20

1976 మొదటి ఆరు నెలలలో జీడిపప్పు, జీడిగింజల ఎగుమతి ద్వారా భారత్ రు. 50.29 కోట్ల విలువగల విదేశీమారక ద్రవ్యం సంపాదించింది. గత సంవత్సరం యిదే కాలంలో వీటి ఎగుమతివల్ల వచ్చిన విదేశీమారక ద్రవ్యం రు 49.45 కోట్లు మాత్రమే.

మోటారు వాహనాల చట్టాన్ని సవరిస్తూ సమగ్ర బిల్లు

రాజ్యసభలో రవాణామంత్రి శ్రీ ఢిల్లాన్ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 21

ప్రస్తుత సమావేశాల చివరలో మోటారు వాహనాల చట్టాన్ని సవరించేందుకు ఒక సమగ్రమైన బిల్లును ప్రవేశ పెట్టనున్నట్లు కేంద్ర రవాణా మంత్రి శ్రీ జి. యస్. ఢిల్లాన్ నిన్న రాజ్యసభలో చెప్పారు.

మోటారు వాహనాల బిల్లును సవరించేందుకు ఉద్దేశించిన ఒక అనధికార బిల్లుపై చర్చలో జోక్యం చేసుకుంటూ ఈ సమావేశాల ఆఖరులో ప్రవేశ పెట్టనున్న బిల్లులో రోడ్డు రవాణాలో భద్రతకు సంబంధించిన అన్ని విషయాలను చేర్చటం జరుగుతుం దని మంత్రి చెప్పారు. అనధికార బిల్లును శ్రీ ఖుర్షిద్ ఆలంఖాన్ ప్రవేశ పెట్టారు.

మోటారు సైకిల్, స్కూటర్‌లను నడిపే వారు శిరస్త్రాణాలు ధరించడం తప్పని సరిగా చేయబడుతుందని ఆయన చెప్పారు. శిక్కులకు మాత్రం ఈ నిబంధన వర్తింప చేయరాదని ప్రభుత్వంనిర్ణయించినట్లుఆయన చెప్పారు.

మద్యం సేవించి మోటర్‌కార్లు నడిపే డ్రైవర్లపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసు కుంటుందని, అలా డ్రైవ్ చేయడాన్ని నిషేధించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

అనధికార బిలును ప్రవేశ పెడుతూ స్కూటర్, మోటర్ సైకిల్ డ్రైవర్‌లకు హెల్మెట్స్ నిర్బంధం చేయాలని, హైవేలపై ఓవర్ లోడ్ చేసిన వాహనాల ప్రయాణాలను నిషేధించాలని, డ్రైవర్‌లకు శిక్షణ యివ్వాలని శ్రీ ఖాన్ సూచించారు.

శ్రీ ఖాన్ సూచనలను ప్రవేశ పెట్టనున్న బిల్లులో చేర్చడానికి మంత్రి అంగీకరించిన అనంతరం అనధికార బిల్లును ఆయన ఉప సంహరించు కున్నారు.

స్వాతంత్ర్య సమర యోధులకు పింఛను పథకం

న్యూఢిల్లీ, అగస్టు 21

ప్రస్తుతం జీవించివున్న స్వాతంత్ర్య యోధులకు వారి జీవితాంతం పింఛనును మంజూరుచేసి వారిని గౌరవించాలనే ధ్యేయంతో ఒక పథకాన్ని చేపట్టింది. ఈ పథకం 1972 లో జరిగిన స్వాతంత్ర్య దిన రజతోత్సవాల సందర్భంగా మన ప్రభుత్వం రూపొందించింది.

1972 లో నమోదు చేసుకున్నవారిలో 1,11,909 మంది స్వాతంత్ర్య సమర యోధులకు ప్రభుత్వం ఈ సంవత్సరం పింఛనును మంజూరు చేసింది. 13,550 మంది మాజీ సైనికోద్యోగులకు కూడా ఈ పింఛను మంజూరయింది. ఇది యిలా ఉండగా ఇప్పటికి సుమారు 59,000 మంది స్వాతంత్ర్య సమరయోధులకు మన ప్రభుత్వం తామ్రపత్రాలిచ్చి గౌరవించింది.

1981 నాటికి సాగర్ నిర్మాణం పూర్తి

పెరుమాళ్ళపల్లివద్ద సాగర్ కుడికాలువ 13వ బ్లాకుకు నీటిని విడుదలచేస్తూ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

వినుకొండ, ఆగస్టు 21

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ పను లన్నీ 1981 నాటికి పూర్తి చేయడం జరుగుతుందని, ఈ లోగా ప్రతి సంవత్సరం 2 లక్షల ఎకరాలకు అదనంగా నీటిని సరఫరా చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ హామీ యిచ్చారు.

రైతులు పండించే ధాన్యాల వుత్పత్తులకు గిట్టుబాటు ధరలు యిప్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందనికూడా ఆయన చెప్పారు.

పెరుమాళ్ళపల్లి వద్ద నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాలువ 13వ బ్లాకు వద్ద నీటిని విడుదలచేస్తూ ముఖ్యమంత్రి పై హామీ యిచ్చారు. ఈకాలువకు నీటి విడుదలవల్ల 15 గ్రామాలలో మొత్తం 20 వేల ఎకరాలకు అదనంగా నీటి పారుదల సౌకర్యం లభిస్తుంది.

20 సంవత్సరాల క్రితం నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు శంకు స్థాపన చేస్తూ అప్పటి ప్రధాన మంత్రి నెహ్రూ దీనిని పవిత్ర దేవాలయమని ప్రవచించిన విషయాన్ని గుర్తుచేస్తూ 1981 నాటికి దీనిని అన్ని దశలలో పూర్తి చేయడానికి రు. 450 కోట్లు వ్యయమవుతుందని శ్రీ వెంగళరావు చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేనందువల్ల యీ ప్రాజెక్టు నిర్మాణం ఆలస్య మయిందని కమాండ్ ఏరియా అథారిటీ నిర్ణయించిన విధంగా ఏ పంటలు వెయ్యాలన్న నిర్ణయాన్ని తీసుకోవాలని ఆయన రైతులను కోరారు.

వ్యవసాయాభివృద్ధిలో పంజాబ్‌ను అధిగమించి 4, 5 సంవత్సరాలలో దేశంలో విశిష్టమయిన స్థానాన్ని ఏర్పరచుకోవా లన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన ప్రకటించారు.

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య ప్రసంగిస్తూ డిప్ కట్‌ను త్వరగా పూర్తిచేసి ప్రజలకు నీరు అందించాలని ముఖ్యమంత్రి తీవ్రంగా కృషి చేస్తున్నారని, మెట్టతాలూకాలలో బాగా వెనుకబడిన తాలూకా అయిన వినుకొండ ప్రస్తుతం సస్యశ్యామలం కాబోతుం దన్నారు.

వినుకొండ తాలూకాతోపాటు గుంటూరు పట్టణం చుట్టుప్రక్కల రైతులకు కూడ నీటిసరఫరా చేయవలసిందిగా ఆయన యింజనీరింగ్ శాఖను కోరారు.

సభకు అధ్యక్షత వహించిన కోస్తా ఆంధ్ర ప్రణాళికాభివృద్ధి సంఘం అధ్యక్షురాలు, వినుకొండ శాసనసభ్యురాలు శ్రీమతి భవనం జయప్రద ప్రసంగిస్తూ గోదావరి ఆనకట్టను నిర్మించిన సర్ ఆర్థర్ కాటన్ ఉత్తేజంలో మన యింజనీర్లు నాగార్జునసాగర్ ప్రాజెక్టును సత్వరం పూర్తి చేయడానికి పూనుకోవాలని విజ్ఞప్తి చేశారు.

1967 లో సాగర్ ప్రాజెక్టు కాలువలకు నీరు విడుదలచేసే ఈ ప్రాంతాలకు రావడానికి 9 సంవత్సరాలు పట్టిందని, ఐస్తుపాలెం, అనవ గ్రామాల ప్రజలు తమ గ్రామాల ప్రక్కల సాగర్ నీరు ప్రవహిస్తున్నా తమ పొలాలకు వినియోగించుకో లేకపోయారని, ఈ రోజు వినుకొండ తాలూకా ప్రజలకు సుదినమని అన్నారు.

శ్రీ నాగిరెడ్డి ప్రసంగం

శాసన సభ్యులు శ్రీ మందపాటి నాగిరెడ్డి ప్రసంగిస్తూ కృష్ణ, గుంటూరు, ప్రకాశంజిల్లాల రైతులు నీటిని వృధాచేయరని అనుభవం తెలియ జేస్తోందని యిప్పటి కైనా లోకలైజేషన్‌ను సక్రమంగా నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు.

రైతులకు తాము పండించిన ధాన్యాలకు న్యాయమైన ధరలు లభించడం లేదని మరో వైపు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పోతున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. పెరిగి పోతున్న ధరలను అదుపుజేయడానికి ప్రభుత్వం మరిన్నిచర్యలు తీసుకోవాలని కోరారు.

శ్రీశైలం ద్వారా రాయలసీమలోని 8లక్షల ఎకరాలకు నీటి సౌకర్యం కల్పించడంపట్ల హర్షం ప్రకటిస్తూ దీర్ఘకాలంగా అపరిష్కృతంగా వున్నకృష్ణా, గోదావరి నదీజలాల వివాదం పరిష్కారానికి ముఖ్యమంత్రి ఎంతో కృషి చేశారని అభినందనలు తెలిపారు.

నాగార్జునసాగర్ నిర్మాణానికి ఎంతో కాలం నిర్విరామంగా పోరాడిన ప్రముఖ కమ్యూనిస్టు యోధులు శ్రీ పులుపుల శివయ్య నేడు సజీవంగా మన మధ్య లేకపోవడం దురదృష్టకరమని, నేడు వినుకొండ తాలూకాకు సాగర్ నీటి విడుదలవల్ల ఆయన ఆత్మకు సంతృప్తి కలుగుతుందని అధికార భాషా కమిషన్ చైర్మన్ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు

నాగార్జునసాగర్ ప్రజల ప్రాజెక్టు అని, దానిని ప్రజలు సాధించుకున్నారని, రు. 92 కోట్లు కేటాయించివుంటే దాని నిర్మాణం 1966 లోనే పూర్తిగా అయిపోయి వుండేదని ప్రస్తుతం రు. 400 కోట్లు ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు.

ప్రాజెక్టు నిర్మించిన మొదటి సంవత్సరంలోనే 4 లక్షల ఎకరాలకు నీటిసరఫరా చేయడం ప్రపంచంలో మరెక్కడా లేదని ఆయన చెప్పారు.

వెల్లూరు, దరిశి, ఆత్మకూరులకు కూడా సాగర్ నీటిని సరఫరా చేయాలని ఆయన కోరారు.

చీఫ్ ఇంజనీర్ శ్రీ జి. కె. అయ్యంగార్ నివేదిక చదివారు.

విద్యుత్ సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన

అనంతరం వినుకొండ ఆర్. టి. సి. బస్‌స్టాండ్‌కు సమీపంలో రు. 15.5 లక్షల ఖర్చుతో ఏర్పాటు చేస్తున్న విద్యుత్ సబ్ స్టేషన్‌కు ముఖ్య మంత్రి శంకుస్థాపన చేశారు.

దీనివల్ల తాలూకా మొత్తానికి విద్యుత్ సరఫరా పంపుసెట్ల ద్వారా వ్యవసాయాభివృద్ధికి వీలవుతుంది.

గుండ్లకమ్మపై రోడ్‌బ్రిడ్జికి శంకుస్థాపన

గుండ్లకమ్మపై రోడ్ బ్రిడ్జి నిర్మాణానికి ముఖ్యమంత్రి నేడు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా శ్రీ వెంగళరావు ప్రసంగిస్తూ టోల్‌టాక్స్ వల్ల వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వం యిటువంటి వంతెనల నిర్మాణానికి వినియోగిస్తోందని, గత సంవత్సరం ఈ పన్నువల్ల రు. 40 నుండి రు. 50 లక్షలు వసూలైందని ఆ మొత్తంనుండే ఈ బ్రిడ్జి నిర్మించబడుతోందన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం 12, 13 నెలలలో పూర్తవుతుందని ఆయన హామీయిచ్చారు.

రవాణా మంత్రి శ్రీ హనుమయ్య ప్రసంగిస్తూ అవసరమైతే వాహనాలపై టోల్ టాక్స్‌ను పెంచి యిటువంటి బ్రిడ్జిలను రాష్ట్ర మంతటా నిర్మించవలసి వుందన్నారు.

యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొప్పూరి గోవిందరావులు ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించారు.

ఇంజనీర్ శ్రీ డి. సి వెంకటేశ్వర్లు బ్రిడ్జినిర్మాణ నివేదికను చదివారు.

రక్షిత మంచినీటి పథకానికి శంకుస్థాపన

సాగర్ ప్రాజెక్టు పూర్తి చేయడానికి ప్రపంచ బ్యాంకునుండి రు. 140 కోట్లు అప్పు తీసుకోవటం జరుగుతుందని ఆయన చెప్పారు.

అనంతరం వినుకొండ పంచాయతీ కార్యాలయంలో రక్షిత మంచినీటి పథకానికి శ్రీ వెంగళరావు శంకుస్థాపనచేశారు.

ఈ సందర్భంగా జరిగినసభలో వెనుకబడిన వర్గాలకు, సన్నకారు రైతులకు రు. 47 లక్షల రుణాలను ఆయన పంపిణీ చేశారు.

500 ఎకరాల మిగులు, బంజరు భూములను భూమిలేని పేదలకు ముఖ్యమంత్రి పట్టాలు యిచ్చారు వీరు భూమిని సాగుచేసేందుకు అవసరమైన రుణాలను యిప్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుం దన్నారు.

భూములను ఎవరైనా కొనుగోలుచేస్తే వారికి జైలు శిక్ష విధించేందుకు ప్రభుత్వం చట్టం తీసుకు వస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు.

రక్షిత మంచినీటి పథకానికి తన వాటా ధనాన్ని ప్రజలు పూర్తిగా చెల్లిస్తే ఈ పథకం ఒక సంవత్సరంలో పూర్తవుతుం దన్నారు.

హరిజనులు, గిరిజనులకు నూటికి 99 మందికి ప్రభుత్వం యిళ్ళస్థలాలనుకల్పిస్తోం దన్నారు

రాష్ట్రంలో వచ్చే డిసెంబరునాటికి ఐదు లక్షల ఎకరాల మిగులు భూమిని సేకరించి పేదలకు, వెనుకబడిన వర్గాల ప్రజలకు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన చెప్పారు,

సమావేశానికి శ్రీమతి భవనం జయప్రద అధ్యక్షత వహించారు. ఆర్య వైశ్యసంఘం తరపున ముఖ్యమంత్రికి సన్మానపత్రం సమర్పించారు.

జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. పర్వతరావు ముఖ్యమంత్రికి స్వాగతంచెపుతూ గుంటూరు జిల్లాలో యింతవరకు పేద బలహీన వర్గాల ప్రజలకు రు. 90 లక్షలు రుణాలను యిచ్చామని త్వరలో గవర్నర్ గుంటూరుజిల్లా పర్యటన జరపనున్న సందర్భంగా ఆ సమయానికి రు. కోటిరుణాలను యివ్వడం జరుగుతుందని చెప్పారు.

వినుకొండలో ముఖ్యమంత్రికి మెమోరాండం

వినుకొండ, ఆగస్టు 21

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు వినుకొండ వచ్చిన సందర్భంగా తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ శివప్రసాద్, రైతుసంఘ కార్యదర్శి శ్రీ వై. ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ గోవిందు వినుకొండ తాలూకాకు సంబంధించిన సమస్యలపై మెమోరాండం అందచేశారు.

ఆ మెమోరాండంలో వినుకొండలో 30 పడకలతో ఆసుపత్రిని, డిగ్రీ కాలేజిని ఏర్పాటుచేయాలని, మిగులు భూములను వెంటనే పంచాలని, గరికపాడు, కారుమంచి గ్రామాల్లో పట్టాలు ఇచ్చిన భూములను సర్వే చేయించాలని, ఉమ్మడివరంలో పేదల భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు.

అంతేగాకుండా తంగిరాల గ్రామంలో పేదలు సాగుచేసిన భూములకు పైరుదారీ లెక్కలు స్థానిక అధికారులు తయారుచేయక పోవడంవల్ల నిరసన తెలుపుతూ, పేదలకు బ్యాంకుద్వారా రుణాలు ఇచ్చే ఏర్పాట్లు చేయాలని కూడా కోరారు

లక్ష మందికి కుటుంబనియంత్రణ ఆపరేషన్లు కర్ణాటకలో

బెంగుళూరు, ఆగస్టు 21

కుటుంబ నియంత్రణకు కర్ణాటక ప్రభుత్వంఅనుసరించిన వ్యూహము, ప్రోత్సహించడం మూలంగా ఈ సంవత్సరం ఏప్రిల్‌నుంచి లక్షమందికి పైగా కుటుంబ నియంత్రణా ఆపరేషన్లు చేయించుకోవడం జరిగిందని కర్ణాటక ఆరోగ్య కుటుంబ నియంత్రణశాఖ అడిషనల్ డైరెక్టర్ డా॥ వై. పి. రుద్రప్ప నేడిక్కడ తెలియచేశారు,

నెలకు 25 వేల ఆపరేషన్లు లక్ష్యంగా పెట్టుకొనగా క్రితం నెలలో రాష్ట్రంలో 35037 ఆపరేషన్లు జరిగాయని ఆయన తెల్పారు.

అంతకుముందు నాలుగు నెల్లలో చేసిన మొత్తం ఆపరేషన్లు 21922 కన్నా ఈనెల మించాయని తెలిపారు.

ఈ సంవత్సరం కుటుంబ నియంత్రణ ఆపరేషన్లలో దక్షిణ రాష్ట్రాల్లో కర్ణాటక ప్రథమస్థానం పొందిందని అన్నారు, ఆపరేషన్ల సంఖ్య ప్రతి నెలా పెరుగుతూనే వుందని కూడా తెలియచేశారు.

రాష్ట్రంలోనిప్రాథమికఆరోగ్యకేంద్రాలు [illegible] అనువర్తులు ఆపరేషన్ల విషయంలో వార్షిక లక్ష్యాలను ఇప్పటికే అధిగమించాయని కూడా తెలియచేశారు.

ఇటీవల గుల్బర్గాజిల్లా షహాపూర్‌లో 12 రోజులపాటు చేసిన కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల శిబిరంలో 15[illegible]4 ఆపరేషన్లు జరిగాయని, అదేవిధంగా బెల్గాంజిల్లాసంకేశ్వర్‌లో 5రోజులపాటు నిర్వహించిన శిబిరంలో 1385 ఆపరేషన్లు జరిగాయని తెలిపారు

వచ్చే 4 నెల్లలో రాష్ట్రంలోని 261 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చట్టరీత్యా గర్భస్రావాలు చేయడానికి అవసరమైన పరికరాలు సమకూర్చబడతాయని ఇందుకు ప్రభుత్వం రు. 21 లక్షలు కేటాయించిం దని తెలిపారు.

కుటుంబనియంత్రణలకు హెచ్. ఎం. టి. ప్రోత్సాహం

కొచ్చిన్, ఆగస్టు 21

కుటుంబనియంత్రణను సమర్థవంతంగా అభివృద్ధి పరచే తన ఉద్యోగులకు నగదు బహుమతులు సెలవు సౌకర్యాలను యివ్వాలని కలమశ్శేరిలోని హెచ్. ఎం. టి. నిర్ణయించింది.

రెండవ బిడ్డ తరువాత ఒక ఉద్యోగి ట్యూబెక్టమీ లేదా వేసెక్టమీ ఆపరేషన్ చేసుకున్నచో ఉద్యోగికిగాని ఉద్యోగిభార్యకుగాని రు. 250 నగదు బహుమతి యిస్తుంది. మూడవబిడ్డ తర్వాత చేయించుకొన్నచో రు. 200 నాల్గవ బిడ్డ తర్వాత రు 150 ఐదవ బిడ్డ తర్వాత అయినచో రు 50 యిస్తుంది.

అలీన ఉద్యమ సూత్రాలపట్ల సభ్యదేశాల్లో మరింత సంఘీభావం

కొలంబో మహాసభలో వ్యక్తమైందని శ్రీ చావన్

న్యూఢిల్లీ, ఆగస్టు 21

గత గురువారం కొలంబోలో ముగిసిన అలీనదేశాల అయిదవ శిఖరాగ్ర మహాసభలో అలీన సూత్రాలకు సంబంధించి సభ్య దేశాల మధ్య మరింత సంఘీభావం వ్యక్త మయిందని విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చావన్ నేడిక్కడ చెప్పారు. అలీన సూత్రాల పట్ల ఖచ్చితమైన వైఖరిని అవలంబించా లన్న దృఢ విశ్వాసాన్ని వ్యక్తం చేసిం దన్నారు.

పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ అలీన ఉద్యమాన్ని నీరుగార్చేందుకు కొన్ని కుట్రలు జరిగినప్పటికీ మహాసభ అలీన ఉద్యమ ప్రయోజనాలకే ప్రాధాన్యత యిచ్చిందని ఆయన చెప్పారు,

ప్రపంచం నలుమూలల నుండి, వివిధ రాజకీయ వ్యవస్థలు, అభివృద్ధిలో వివిధ స్థాయిలలో వున్న అనేక దేశాల ప్రతినిధులు హాజరైన ఈ మహాసభ విజయవంతం కావటంపట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు,

కొన్ని దేశాలకు అతిథి స్థాయిని యివ్వడాన్ని ప్రశ్నించగా సైనిక కూటాలలో సభ్యులుగావున్న దేశాలకు అంతకన్నా ఎక్కువ స్థాయిని యివ్వరాదని మహాసభ నిర్ణయించిందని, ఈ నిర్ణయంపట్ల ఆ దేశాలు సంతృప్తి చెందాయని అన్నారు.

అలీన ఉద్యమం విదేశీ ఒత్తిడులకు లోనయ్యే అవకాశం వుందా అని ప్రశ్నించగా, ఉద్యమం ఎంతో పెద్దదైనందున; అటువంటి అవకాశం లేకపోలేదని అన్నారు. అయితే అంతా కలిసి ఐక్యంగా కృషి చేయాలన్న భావన వ్యక్తమైందని చెప్పారు. సమస్యలను సృష్టించే సమస్యలు అనేకం వున్నాయి. అయితే అలీన దేశాలను ఐక్యం చేసిన సమస్యలకే ప్రాధాన్యం యివ్వటం జరిగిందన్నారు.

అలీనదేశాలు, సైనిక కూటాలతో పొత్తు గల దేశాలతో కలిసి తృతీయ ప్రపంచదేశాల శిఖరాగ్ర సమావేశం ఏర్పాటుకు జరుగుతున్న ప్రయత్నాలను గురించి ప్రశ్నించగా ఈ విషయంపై ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి భారత వైఖరిని స్పష్టం చేశారనీ అన్నారు

మహాసభ ముగిసిన అనంతరం వ్యక్తిగతంగా మీరు ఏ విధంగా భావిస్తున్నారని ప్రశ్నించగా వ్యక్తిగతంగా తాను విలువైన రాజకీయ అనుభవాన్ని సంపాదించానని అన్నారు.

శిధిలాల్లో టొమాటోల్తో 2 వారాలు బతికిన కార్మికుడు

పెకింగ్, ఆగస్టు 21

చైనా భూకంపంలో శిథిలాల క్రింద చిక్కుకున్న మనిషి 14 రోజుల పాటు టొమటోలు తిని అక్కడే బ్రతికాడని అభిజ్ఞ వర్గాల కథనం.

పెకింగ్ ఫ్యాక్టరీలోని కార్మికుడు తన బంధువుల కోసం సంచెడు టొమాటో బస్తాను టాంగ్‌షాన్ తీసుకెళ్ళాడు. పెకింగ్‌లో టొమాటోలు ఎక్కువ వుంటాయి గనుక బహుమతిగా యిద్దామనుకున్నాడు.

కానీ అతను టాంగ్‌షాన్ వచ్చిన కొద్ది గంటలో భూకంపం నగరంలో బీభత్సం సృష్టించింది. ప్రాణాలు రక్షించుకోవడానికి ఒక బల్ల క్రిందికి దూరాడు. ఆ పైన అంతా శిథిలాలు పడ్డాయి అప్పట్నుంచి రెండు వారాలపాటు టొమాటోలు తింటూనే బతికాడు

శిథిలాలు తొలగించేసరికి అతను స్పృహా తప్పి పడివున్నాడు, అతనికి తిరిగి తెలివి తెప్పించారు. ఇప్పుడు మామూలుగా పనిలో చేరుతున్నాడు.

న్యూఢిల్లీ, ఆగస్టు 21

బీహారు ముఖ్యమంత్రి శ్రీ జగన్నాథ మిశ్రా నేడు ప్రధాని శ్రీమతి గాంధీని కలుసు కొన్నారు.

ప్రణాళికా వ్యయానికి సంబంధించిన రాష్ట్ర ప్రతిపాదనలో కోత పెట్టరాదని ఆయన కోరినట్లు తెలుస్తోంది.

సంఘర్షణ కేంద్రం కానున్న దక్షిణాసియా

అలీన శిఖరాగ్ర సభ ఆందోళన

కొలంబో, ఆగస్టు 22

ఇండోచైనా విముక్తి పోరాటం చారిత్రక విజయం సాధించడంతో అగ్రరాజ్యాల సంఘర్షణకు ఆగ్నేయాసియా స్థానంలో దక్షిణాసియా కేంద్రం కానుందని అలీన శిఖరాగ్ర సభ తీవ్ర ఆందోళన వెలిబుచ్చింది

హిందూ మహాసముద్రంలో నౌకాబలగం ఆధిపత్యంకోసం అగ్రరాజ్యాల మధ్య ఉద్రిక్తతలు, సంఘర్షణలకు ఇది దారి తీస్తుందని తీర్మానం తెలిపింది.

గార్షియాపై ఖండన

ముఖ్యంగా డిగోగార్షియా సైనిక స్థావరాన్ని తీర్మానం ప్రస్తావించింది. అక్కడ సైనిక స్థావరాల విస్తరణను తీవ్రంగా ఖండించింది. గార్షియా వద్ద అగ్రరాజ్యాల శత్రుత్వం తీరప్రాంత, లోతట్టు దేశాల రాజకీయార్థిక సంక్షేమానికి భంగకరమని తెలిపింది.

కనుక హిందూ మహాసముద్రాన్ని శాంతి మండలంగా ప్రకటించడానికి ఈ అంశంపై మహాసభ ఏర్పాటుకు వచ్చే ఐరాస సమావేశంలో అలీన దేశాలన్నీ ఐక్యంగా కృషి చేయాలని పిలుపిచ్చింది.

శుక్రవారం ముగిసిన మహాసభ చేసిన 28 తీర్మానాలను నిన్న మధ్యాహ్నం పత్రికలకు విడుదల చేశారు.

భద్రతా మండలిలో వీటో హక్కు రద్దు విషయమై పునఃపరిశీలనకు ఐరాస సభ్య దేశాలన్నీ కలసి ప్రయత్నించాలని లిబియా ప్రవేశపెట్టిన తీర్మానం కోరింది.

పశ్చిమాసియాపై శిఖరాగ్రసభ చాలాచర్చించింది. ఇజ్రాయిల్‌కు మూకుమ్మడి హత్యాకాండ, విధ్వంసక సాధనాలివ్వడాన్ని ఖండించింది ఆఫ్రికా, ఆసియాల్లోనూ ద్వితీయ ప్రపంచంలోనూ వలసవాద జాత్యహంకార పెత్తనం సాగించడానికే ఇజ్రాయిల్‌ను సంఘటితం చేస్తున్నదని తెలిపింది ఐ రా. స. లో ఇజ్రాయిల్ సభ్యత్వం రద్దు చేయడంతో సహాఆదేశాన్నివిరోధించే ఉచిత చర్యలు తీసుకోవాలని పేర్కొంది పాలస్తీనావారి అనుల్లంఘనీయమైన హక్కుల పునరుద్ధరణను కోరింది.

ఆఫ్రికా విముక్తి

దక్షిణాఫ్రికా విముక్తికే మొత్తం ఆఫ్రికా ఖండం విముక్తికి పోరాటం అలీన దేశాలకు ప్రధానాంశ మవుతుందని మరో తీర్మానం చెప్పింది.

అల్జీర్స్ సభ పిలుపు మేరకు దక్షిణాఫ్రికా సంఘీభావ నిధికి అలీన దేశాలన్నీ విరాళాలివ్వాలని తెలియజేసింది. ఐరాస 31వ సమావేశం సందర్భంగా నిధుల ప్రకటించే సభను ఏర్పాటు చేసేందుకు అధ్యక్షుడికి అధికారమిచ్చింది.

నిరాయుధీకరణ

అణ్వాయుధాల ఉత్పత్తి, నిల్వ, వినియోగాన్ని తక్షణం నిషేధించాలని డిమాండ్ చేసింది

ఇలాగా అణ్వాయుధాలు లేని దేశాలను అణ్వాయుధ దేశాలు బెదిరించరాదు. అణ్వాయుధ ప్రయోగాలన్నీ బంద్ చేయాలి. అణ్వాయుధాలులేని దేశాల భూభాగం నుండి వాటిని క్రమంగా ఉపసంహరించాలి

రసాయన ఆయుధాల వినాశకర ఆయుధాల ఉత్పత్తిని బంద్ చేయాలి కొత్తగా ఉత్పత్తి చేయకుండా అపుచేయాలి. నిరాయుధీకరణపై ఐ రా. స ప్రత్యేక మహాసభ జరపాల అని పేర్కొంది.

అంగోలా సభ్యత్వానికి తోడ్పాటు

ఐ రా. సలో అంగోలా ప్రవేశాన్ని అడ్డుకొట్టిన అమెరికా వీటోపట్ల ఆఫ్రికా ఐక్యతాసంస్థ ప్రవేశ పెట్టిన తీర్మానం ఆగ్రహాన్ని ప్రకటించింది. అంగోలా వరిభాషను అలీన దేశాలన్నీ బలపరచాలని ఆదేశించింది.

12 కోట్ల మంది శిశు సమగ్రాభివృద్ధి

శ్రీ పాయ్ వెల్లడి

ఉడిపి, ఆగస్టు 22

దేశంలో 6 సంవత్సరాల లోపు వయస్సుగల పిల్లలు 12 కోట్ల మంది ఉన్నారని వారి సమగ్రాభివృద్ధి అవసరమని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి ఎ పాయ్ నిన్న ఇక్కడ తెలిపారు.

ప్రస్తుతం కేంద్ర శిశు సమగ్రాభివృద్ధి పథకం క్రింద దేశంలో 33 బ్లాకులు పని చేస్తున్నాయని, కాని ప్రస్తుతం సమస్య తీవ్రతను గమనించినట్లయితే వాటి సేవలు చాలా స్వల్పమని ఆయనచెప్పారు. ఈ సమస్యను ప్రభుత్వం ఒంటరిగా ఎదుర్కోవడం చాలా కష్టమైన పని, అందువల సాంఘిక సేవా సంస్థలు ముందుకువచ్చి సమస్యను పరిష్కరించాలని, వీరిని దేశ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు.

ఉడిపి ద్వారకలో సమగ్ర కుటుంబ సంక్షేమ పథకాలకు ఆయనప్రారంభోత్సవం చేస్తూ పైవిధంగా పేర్కొన్నారు ఈరెండు ప్రాజెక్టులను కర్నాటక ప్రభుత్వం నిర్వహిస్తుంది.

ఈ రెండు ప్రాజెక్టుల వలన 200 మంది బాలికలకు ఉద్యోగావకాశాలు కలుగుతాయని కర్నాటక శిశు సంక్షేమశాఖా మంత్రి ఈ సందర్భంలో ఏర్పాటైన సభకు అధ్యక్షత వహిస్తూ చెప్పారు

ఆహారధాన్యాల నిల్వకు గొడౌన్ల కొరత

కలకత్తా, ఆగస్టు 22

ఆహార ధాన్యాల నిల్వ చేసేందుకు కావలసిన గోడౌన్లు ప్రభుత్వాలకి సమస్యగా తయారైందని కేంద్ర వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్ నిన్న రాత్రి ఇక్కడ తెలిపారు.

ఆయన నిన్నరాత్రి ఢిల్లీ నుండిఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన కలకత్తా విమానాశ్రయంలో పత్రికలవారితో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 1.7 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు సేకరించాయని, మరో రెండు మాసాల్లో రెండవపంట కూడా అందబోతుందని అన్నారు.

నిల్వ చేసేందుకు గోడౌన్లవసతి లేనందువల్ల సుమారు 70 లక్షల టన్నుల వరకు బహిరంగ ప్రదేశాల్లోనే ఉంచవలసి వచ్చిందని ఆయన చెప్పారు. గోడౌన్లు నిర్మించేందుకు ప్రయివేటు రంగంలోని వ్యక్తులు ముందుకు రావలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. గోడౌన్ల నిర్మాణానికి ప్రభుత్వం రుణాలను కూడా ఇస్తుందని చెప్పారు.

దేశం గతసంవత్సరం 40 లక్షలటన్నుల ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకుందని, అయితే ఈ సంవత్సరం దిగుమతి చేసుకున అవసరంలేదని ఆయన చెప్పారు.

రిజర్వు బ్యాంక్ గవర్నర్‌తో ఆర్థిక మంత్రి చర్చలు

న్యూఢిల్లీ ఆగస్టు 21

ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు రిజర్వుబ్యాంకు గవర్నర్ శ్రీ కె ఆర్. పూరి తోను, సీనియర్ అధికారులతోను చర్చలు జరిపారు.

ధరలు, పంటల పరిస్థితి, ద్రవ్య, రుణ సంబంధమైన అంశాలపై ఆయన చర్చించినట్లు తెలుస్తుంది.

వరదల పరిస్థితిని ఎదుర్కోవాలని సైన్యానికి పిలుపు

న్యూఢిల్లీ ఆగస్టు 22

వరదల్లో సంభవించిన ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ కిషన్ చంద్ విజ్ఞప్తి చేశారు

ఎనిమిదవ డ్రైన్, ఛవన్‌స్కేప్ డ్రైన్ లను పెంచిన మరమ్మత్తు చేయించి పటిష్టంగా ఆయన వరద నిరోధక శాఖను కోరారు. పైన పేర్కొన్న రెండింటికి గండ్లు పడినట్లయితే ఇంకా ఎక్కువగా నీరు వచ్చి కేంద్రపాలితప్రాంతం వరదల్లో మునిగిపోయే ప్రమాదం వుందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

అనకట్టల అనకట్టలకు గండ్లు పడటం మూలంగా పరిస్థితి ఆధ్వాన్నంగా తయారవుతుందని ఆ వర్గాలు తెలిపాయి

అన్ని ప్రదేశాల్లోను మరమ్మత్తు చేసేందుకు చర్యలు గైకొనడం జరిగిందన్నారు.

ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ శ్రీ చౌదరి హీరా సింగ్ డిప్యూటీ కమిషనర్ శ్రీ బి కె. గోస్వామి లెఫ్టినెంట్ గవర్నర్ కార్యదర్శి శ్రీ నవీన్ చావ్లా అధికారులు ఛవన్ ఎస్కేప్‌ను పరిశీలించారు.

లండన్ ఆసుపత్రిలో మౌలానా భసానీ

న్యూఢిల్లీ, ఆగస్టు 21

మూత్రకోశాల వ్యాధితో బాధపడుతున్న బంగాదేశ్ నాయకుడు మౌలానా అబ్దుల్ హమీద్‌ఖాన్ భసానీ చికిత్సకై లండన్ ఆసుపత్రిలో చేర్పించబడ్డారు.

బంగ్లాదేశ్ డాక్టర్ల సలహాపై గత శనివారం ఆయన లండన్ వెళ్ళినట్లు బంగ్లాదేశ్ 'అబ్జర్వర్' తెలిపింది.

అంతకుముందు రెండు వారాలు ఢాకా ఆసుపత్రిలో శ్రీ మౌలానా చికిత్స పొందారు

నిత్యకల్యాణం కట్నం తగ్గింపు

భద్రాచలం ఆగస్టు 21

యాత్రికుల సౌకర్యార్థం నిత్యకల్యాణం కట్నాన్ని రు 616 నుండి రు 301 లకు తగ్గించాలని భద్రాచలం దేవస్థానం ట్రస్టీ బోర్డు నేటి సమావేశంలో నిర్ణయించింది సమావేశానికి బోర్డు అధ్యక్షులు శ్రీ కె. చంద్రమౌళి అధ్యక్షత వహించారు

హుండీలలో వున్న ఆభరణాలతో పాటు వినియోగించకుండా వున్న మరో 16కిలోల బంగారు ఆభరణాలను అమ్మివేయాలనికూడా బోర్డు నిర్ణయించింది. అమ్మగా వచ్చిన సొమ్మును అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తారు

వెంపు సమయంలో మరో అర్చకుని ఏర్పాటు చేయగలిగిన అర్చకులకు కాజువల్ లీవు సౌకర్యం కల్పించాలనికూడా నిర్ణయించారు.

భుట్టో, దావూద్‌ల చర్చలు

పాక్ రేడియో వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 22

రెండుదేశాల మధ్యనున్న విభేదాలను పరిష్కరించేందుకు ప్రస్తుతం నెలకొని ఉన్నసుహృద్భావపూరిత వాతావరణంకొనసాగగలదన్న ఆశాభావాన్ని అఫ్ఘనిస్తాన్ అధ్యక్షులు మొహమ్మద్ దావూద్, పాకిస్తాన్ అధ్యక్షులు జడ్ ఎ భుట్టోలు వ్యక్తం చేసినట్లు నేడు పాక్ రేడియో ప్రకటించింది.

రావల్పిండిలో ఒక విందులో అఫ్ఘన్ అధ్యక్షులు దావూద్ మాట్లాడుతూ రెండు దేశాలమధ్య వున్న విభేదాలు శాంతి పరమైన పరిష్కారం కుదిరేదినం వస్తుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

పాక్ నాయకులతో చర్చలు జరిపేందుకు దావూద్ నాలుగు రోజుల పర్యటన నిమిత్తం ఇక్కడకు వచ్చారు.

రాజ్యాంగ సవరణలపై ఉన్నతస్థాయి చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 21

రాజ్యాంగానికి ప్రతిపాదించిన సవరణలపై నేడు మూడు గంటలపాటు ఉన్నత స్థాయి చర్చలు జరిగాయి.

చర్చలు సోమవారం కూడా కొనసాగుతాయి.

కాంగ్రెస్ అధ్యక్షులు నియమించిన స్వరణ్‌సింగ్ కమిటీ చేసిన సిఫారసులను, ఇతరులు చేసిన సూచనలను దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగానికి కేంద్రన్యాయమంత్రిత్వశాఖ పలు సవరణలను రూపొందించినట్లు తెలియ వచ్చింది

భారత కమ్యూనిస్టుపార్టీ, అన్నాడి ఎం కె తదితరులతో రాజ్యాంగ సవరణలపై ప్రభుత్వం చర్చలు జరిపింది

ట్రిబ్యునల్ సభ్యులుగా కర్తార్‌సింగ్, గోవింద నారాయణ్

హైద్రాబాద్, ఆగస్టు 21

శ్రీయుతులు కర్తార్ సింగ్ (ఐ.ఎ.ఎస్. రిటైర్డు), గోవింద నారాయణ్ (ఐ సి.ఎస్. రిటైర్డు)లు ఈనెల 1వ తేదీనుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సిబ్బంది ట్రిబ్యునల్ సభ్యులుగా తమబాధ్యతలు నేడుస్వీకరించారు.

శ్రీ ఎం. నాగభూషణరావు ట్రిబ్యునల్ రిజిష్ట్రారుగా వ్యవహరిస్తారు.

తాంగ్‌షాన నగరంలో మృతుల సంఖ్య లక్ష

పెకింగ్, ఆగస్టు 22

గతనెల తాంగ్‌షాన్ నగరంలో సంభవించిన భూ కంపంలో సుమారు లక్షమంది మృతి చెందారని చైనీస్ అధికార్లు విదేశీయులకు తెలిపినట్లు కొన్ని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి

మొదట సంభవించిన భూకంపంలో నగరంలోనే 80 వేల మంది మృతి చెంది వుంటారని దౌత్యాధికార్లు తెలిపారు. ఈ విషయాన్ని అంతకు ముందు చైనీయులు వారికి వివరించారు.

ఆర్థిక కార్యక్రమం అమలుకు చిత్తశుద్ధితో కృషి

శ్రీ పి. సి. సేథీ పిలుపు

ఇండోర్, ఆగస్టు 21

20 అంశాల కార్యక్రమం క్రింద అణగారిన ప్రజల అభివృద్ధికి కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు చిత్తశుద్ధితో పని చేయాలని రసాయనాల ఎరువులశాఖ మంత్రి శ్రీ పి. సి. సేథీ నిన్నిక్కడ పిలుపిచ్చారు.

ఇక్కడ భగీరథపుర కార్మికుల కాలనీలో జరిగిన ఒక సభలో ప్రసంగిస్తూ కార్మికులు త్రాగుడు, జూదంలాంటి వ్యసనాలను విడిచిపెట్టి, 20 అంశాల ఆర్థిక కార్యక్రమం క్రింద లభించిన అవకాశాలను పూర్తిగా వినియోగించుకొని అభివృద్ధి చెందాలని కోరారు.

ఆర్థిక కార్యక్రమం అమలుకు కృషి సల్పడానికి బదులు కేవలం ఊకదంపులు, నినాదాలతో కాలం వెళ్ళబుచ్చుతున్న కాంగ్రెసు కార్యకర్తలను ఆయన విమర్శించారు.

కాంగ్రెస్. యువజన కాంగ్రెసు కార్యకర్తలు గ్రామీణ ప్రజలను కలుసుకొని, వారి పరిస్థితులను మెరుగు పరచడానికి పూనుకోవాలని కోరారు.

లారీ ప్రమాదంలో ఒకవ్యక్తి మృతి

ఒంగోలు, ఆగస్టు 21

ఒంగోలు తాలూకా త్రోవగుంటలో ఈనెల 19న యర్రమనేని గంగయ్యకు లారీ ఢీకొన్న ఫలితంగా మృతి చెందాడు.

ప్రమాదం సంభవించిన వెంటనే ఆయనను ఒంగోలు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించ అనంతరం ఈ దుర్ఘటన జరిగింది. ఆయన వయస్సు 60 సంవత్సరాలు.

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ టి. ధర్మయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు. (వి. వి.)

ఉదయం పూట సినిమా హాళ్ళలో ప్రవేశంపై పరిమితి

డి. ఆర్. ఓ. ప్రకటన

విజయవాడ, ఆగస్టు 22

18 సంవత్సరాల లోపు వయస్సుగల బాల బాలికలను ఉదయంపూట (మధ్యాహ్నం రెండు గంటలకు ముందుగా) ప్రదర్శించే సినిమాలకు అనుమతించరాదని ఈ విషయాన్ని అన్ని థియేటర్ల యజమానుల దృష్టికి తీసుకు వచ్చారు. ప్రత్యేకించి విజయవాడ మచిలీపట్నం, గుడివాడ పట్టణాల్లో విధిగా ఈ నియమాన్ని పాటించాలని కృష్ణాజిల్లా రెవిన్యూ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. అయితే ఈ నియమం ప్రభుత్వం ప్రకటించిన సెలవు దినాల్లోను ఆదివారం,శనివారాలలో వర్తించదు. సినిమా థియేటర్లకు ఇచ్చిన లైసెన్సులోని 44 సెక్షన్ 'బి' నిబంధన ప్రకారం ఇదికూడా నిషిద్ధమే.

విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకొని థియేటర్లకు ఇచ్చే లైసెన్సుల్లోనే ఈ నిబంధన ఉంచారు.

కనుక 18 సంవత్సరాల లోపు వయసు గల వారిని ఉదయం ఆటలకు అనుమతించినట్లయితే లైసెన్సులోని నిబంధనలను ఉల్లంఘించినట్లవుతుంది. పైన చెప్పిన విషయాలపై ప్రజలు సహకరించాలని, ఈ విషయాన్ని ఉల్లంఘించిన సినిమా ప్రదర్శకుల యెడల తగిన చర్య తీసుకోబడుతుందని తెలిపారు.

రు. 2½ లక్షలతో గుడ్డుపొదిగించే కేంద్రం

విశాఖపట్నం వద్ద

విశాఖపట్నం, ఆగస్టు 22

స్థానిక స్టేట్‌బ్యాంక్ ఆర్థిక సహాయంతో రు 2½ లక్షల ఖర్చుతో పట్టణ సరిహద్దులో గుడ్డు పొదిగే కేంద్రాన్ని నిర్మించనున్నట్లు బ్యాంక్ ప్రతినిధి ఒకరు తెలిపారు బలహీన వర్గాల ఆర్థిక పరిస్థితులు మెరుగు పరచేందుకు బ్యాంకి అనేక ప్రతిపాదనలు చేసింది.

పట్టణంలో నివసించే పేదల సౌకర్యం కొరకు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ సహకారంతో బ్యాంక్ అనేక పథకాలను రూపొందిస్తున్నట్లు తెలిపారు.

ఎండు చేపలవ్యాపారంకొరకు 22మందికి ఋణాలను ఆంధ్రప్రదేశ్ చర్మ పరిశ్రమ కార్పొరేషన్ గుర్తించిన 40 మంది చర్మకారులకు ఋణాలను అందజేసేందుకు బ్యాంక్ పథకాలు రూపొందించింది

చర్మకారులకు కార్పొరేషన్ 22 శాతం, 8 శాతం పరిశ్రమల నెలకొల్పేవారు, తక్కిన మొత్తాన్ని బ్యాంక్ భరిస్తుందని తెలిపారు.

సన్నకారు రైతుల నిజాయితీ

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాదు ఆగస్టు 21

భూమిశిస్తు చెల్లింపులలో, సన్నకారు రైతులు ఎప్పుడూ మొట్టమొదట వుంటారు. వారు తాము చెల్లించాల్సినదాన్ని నిజాయితీతోచెల్లిస్తారు. అందువల్ల వారికిచ్చిన డబ్బు ఎక్కడికీపోదు అని రెవిన్యూ మంత్రి శ్రీ [illegible] నేడు రిజర్వు బ్యాంకు ఉద్యోగుల సభలో చెప్పారు.

పేద ప్రజలకు అప్పు లివ్వడానికి సంకోచించే అధికారుల వైఖరిని ప్రస్తావిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ఈ మధ్యకాలంలో చాలా హెచ్చు మొత్తంలో అప్పు లిచ్చినట్లు లెక్కలు చూపడాన్ని ప్రస్తావిస్తూ 'గత సంవత్సరం 10 మార్కులు వచ్చిన మా అబ్బాయి పరీక్ష తప్పాడు. ఈ ఏడు 20 మార్కులు వచ్చాయి గతంతో పోలిస్తే ఎక్కువే అయినా అబ్బాయి పైకి వెళ్ళలేదు కదా'' అని నవ్వుల మధ్య వ్యాఖ్యానించారు,

మూసల పరిశ్రమలో ఆధునికీకరణ

శ్రీ జి. రామన్ వెల్లడి

రాజమండ్రి, ఆగస్టు 21

జాతీయ అంతర్జాతీయ వ్యాపారరంగంలో రాజమండ్రి మూసలకి గిరాకీ ఏర్పడాలంటే ప్రస్తుత క్రూసిబుల్ తయారీలో ఆధునికీకరణ పద్ధతి అవసరం. అందుకు తగిన యంత్రాలు, సాంకేతిక సలహా విదేశీ నిపుణులసేవలు అవసరమనిభారతప్రభుత్వం నియమించిన నిపుణుల బృందం నాయకులు భారత ప్రభుత్వ చిన్నతరహా పరిశ్రమలశాఖ ఆధునీకరణ సలహాదారు శ్రీ జి. రామన్ ఇటీవల స్థానిక పోలీస్ గెస్టుహౌస్‌లో జరిగిన పత్రికలవారి సమావేశంలో చెప్పారు.

ఆలిండియా క్రూసిబుల్ మాన్యుఫాక్చరర్స్ ఎసోసియేషన్ తరఫున శ్రీ పొలుగు లక్ష్మణరావు స్వాగతం చెప్పారు.

భారత ప్రభుత్వం తలపెట్టిన పరిశ్రమల ఆధునికీకరణ కార్యక్రమంలో పది పరిశ్రమలను ఎంపికచేసింది. అంతేకాక ప్రతి రాష్ట్రంలోను కేంద్రీకృతమైన పరిశ్రమల అధునీకరణను త్వరితం చేయతలపెట్టింది ఆ విధంగా ప్రత్యేకంగా చేర్చబడిందే ఆంధ్రప్రదేశ్‌లోని మూసల పరిశ్రమ అని శ్రీ రామన్ అన్నారు.

మధ్యప్రాచ్య, ఆఫ్రికన్ దేశాలకు ఎగుమతి చేయడానికి వీలుగా గ్రాఫైట్ మూసల పరిశ్రమను భారతప్రభుత్వ స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ కూడా చేపట్టడం అవసరమని కూడా యీ నిపుణుల బృందం అభిప్రాయపడింది

భారత ప్రభుత్వం నియమించిన యీ నిపుణుల బృందంలో శ్రీ జి. రామన్‌తో పాటు కేరళ రాష్ట్రం త్రిచూర్‌లో గల చిన్నతరహా పరిశ్రమల సేవా కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ యం. కె. నాయర్ రాజమండ్రి, సామర్లకోటలలో గల మూసల పరిశ్రమలను సందర్శించారు.

ఆంధ్రప్రదేశ్ చిన్నతరహా పరిశ్రమల శాఖ అసిస్టెంటు డైరెక్టర్ శ్రీ కుమారి కూడా వీరితో వున్నారు.

రాష్ట్ర ప్రభుత్వాధికార్లు మూసల పరిశ్రమల యజమానులతో మూసల పరిశ్రమ ఆధునీకరణ గూర్చి చర్చలు జరిపారు.

అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి శ్రీ గంధా బసవరాజు విజ్ఞాపన పత్రాన్ని బృందానికి సమర్పించారు.

పరిశ్రమల ప్రాంతీయాభివృద్ధి అధికారి శ్రీ బి ఆర్. సోమయాజులు, ఏంగిణీ పరిశ్రమాభివృద్ధి అధికారి శ్రీ ఎం. కృష్ణారావు పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ వి. వి. ప్రసాదరావు. ఇంకా పలువురు అధికార్లు చర్చలలో పాల్గొన్నారు. (వి.వి.)

రు.50 వేల అక్రమ పుగాకు పట్టివేత

రాజమండ్రి, ఆగస్టు 21

రాజమండ్రి సెంట్రల్ ఎక్సైజు కలెక్టర్ శ్రీ కె సుబ్బారావు ఆదేశాలపై ప్రివెంటివ్ సూపరింటెండెంటు శ్రీ హైదర్ రాయ కల్యాణ కొత్తపేట తాలూకా ఆత్రేయపురంలో ఒక వ్యక్తి నుండి రు. 50 వేల విలువచేసే అక్రమంగా నిల్వచేయబడ్డ 200 కే. జీ. ల పుగాకును ఈ నెల 13 వ తేదీన స్వాధీనపరచుకున్నట్లు తెలుస్తున్నది.

జడ్జి శ్రీనివాసరావు మృతి

స్థానికసబ్‌జడ్జి శ్రీ ఇ శ్రీనివాసరావు యిటీవల గుండె పోటుతో ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించారు. వీరికి భార్య ముగ్గురు కుమారులు వున్నారు.

బార్ అసోసియేషనులో శ్రీ వి. ఎస్. శాస్త్రి అధ్యక్షతన జరిగిన సంతాపసభలో శ్రీ శ్రీనివాసరావు మరణానికి ప్రగాఢ సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానించారు.

వీరు సబ్‌జడ్జిగా నియమింపబడి మూడు మాసాలైంది.

అటవీశాఖలో చెక్‌పోస్టులో మొదటి బొగ్గుడిపో

అటవీశాఖ ఆధ్వర్యాన ప్రజలకి నేరుగా బొగ్గును సప్లయి చేయడానికి అటవీశాఖ చెక్ పోస్టులో ఏర్పాటైన మొదటి బొగ్గు డిపోకు స్థానిక సబ్‌కలెక్టర్ శ్రీ ఆర్ పి అగర్‌వాల్ ప్రారంభోత్సవం చేశారు. డిపోలో బొగ్గు నిల్వలు ఎల్లప్పుడూ వుండేలా చూస్తామన్నారు.

లాగింగ్ ప్రాజెక్టు సర్కిల్ అటవీశాఖ కన్సర్వేటర్ శ్రీ వి భూషణం. యీ కేంద్రంలో బొగ్గు బస్తాలతో అమ్మబడుతుందని, 30 కె జి ల బస్తా రు. 16/-లని బస్తా తిరిగి యిస్తే 75 పైసలు వాపసు యిస్తారని, ఇంతవరకూ బొగ్గును రాజమండ్రి, కాకినాడ సూపర్ బజార్లు సప్లయి చేస్తున్నాయని తెలిపారు,

వనస్పతి ధర పెరగదని మంత్రి హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 21

వచ్చే పండగ సీజనులో వనస్పతి ధర పెరగదని పౌర సరఫరాలశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. సి. జార్జి నేడిక్కడ హామీయిచ్చారు. పై మేరకు తమకు వనస్పతి ఉత్పత్తిదారు హామీ ఇచ్చారని ఆయన తెలిపారు 16 కిలో గ్రాముల వనస్పతి టిన్ను ధర రు 113 కంటె ఎక్కువ వుండదని స్థానిక పన్నులు, పంపిణీదార్ల పన్నులు కలిపి ఆ టిన్ను ధర రు 130 కంటె ఎక్కువ అమ్మరాదని ఉత్పత్తిదార్లు హామీయిచ్చారన్నారు. దిగుమతి చేసుకున్న నూనెలో 20 శాతం ప్రభుత్వం ఎస్. టి. సి. ద్వారా వనస్పతి ఉత్పత్తిదార్లకు సరఫరా చేస్తుందని శ్రీ జార్జి తెలిపారు.

సాంఘిక సంక్షేమ హాస్టల్ భవనానికి శంకుస్థాపన

శ్రీకాళహస్తి, ఆగస్టు 21

నెల్లూరుజిల్లా సూళ్ళూరుపేటలో సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి సాంఘిక సంక్షేమ బాలికల హాస్టలుకు ఇటీవల శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ పి వెంకటసుబ్బయ్య (ఎం. ఎల్. ఎ) అధ్యక్షత వహించారు

గత సంవత్సరాల్లో ప్రభుత్వం 114 హాస్టలు భవనాలను మంజూరు చేసిందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

తడ, కొత్తకుప్పాం, సర్వంచేడుగ్రామాలకు 60 మంది హరిజనులకు నైలాన్ దారం కొనేనిమిత్తం స్టేట్ బ్యాంకుఆఫ్ఇండియా మంజూరు చేసిన రు 25000 రుణ పత్రాలను మంత్రి అందచేశారు. కోటపాలూరుకు చెందిన 15 మంది గిరిజనులకు ఇళ్ళ స్థలాలకు పట్టాలిచ్చారు.

గత దశాబ్దం నుండి హరిజన - గిరిజనుల్లో అక్షరాస్యులు పెరుగుతున్నారని రాష్ట్రం వారి విద్యపై 140 కోట్లు ఖర్చు చేస్తున్నదని మంత్రి అన్నారు.

సోమశిల నీరు కురుకట్ల గ్రామ సరిహద్దు వరకు లభ్యమగునట్లు చూస్తామని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు శాసన సభలో హామీ యిచ్చారని ఈ సందర్భంగా ప్రసంగించిన శాసన సభ్యులు శ్రీ ఎస్. శ్రీనివాసులరెడ్డి అన్నారు.

సమావేశంలో సమితి మాజీ అధ్యక్షులు శ్రీ వి పేర్రెడ్డి, సర్పంచ్ శ్రీ ఎ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. (వి. వి.)

బహుళజాతి కార్పొరేషన్లపై సమాచార కేంద్రం

కొలంబో మహాసభ ఆమోదం

కొలంబో. ఆగస్టు 21

బహుళజాతి కార్పొరేషన్లపై సమాచార కేంద్రాన్ని నెలకొల్పాలన్న క్యూబా ప్రతిపాదనను ఆమోదించడం ద్వారా అసమానంగావున్న ఆర్థిక సంబంధాల వ్యవస్థ మార్పుకు కొలంబో మహాసభ మరో ముందడుగు వేసింది.

ఇతర దేశాల ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకోరాదన్న అలీన సూత్రాన్ని పటిష్టవంతంచేసే ప్రతిపాదనకు మహాసభకు హాజరైన అలీన దేశాల ప్రభుత్వాధినేతలు హృదయపూర్వక తోడ్పాటును ప్రకటించారు.

బహుళజాతి కార్పొరేషన్లపై నెలకొల్పనున్న సమాచార కేంద్రం ప్రధాన కార్యాలయం క్యూబా రాజధాని హవానాలో ఏర్పాటు చేయబడుతుంది.

ఈ సమాచార కేంద్రంనిబంధనలలో ఈ క్రింది లక్ష్యాలుంటాయి:

ఈ కార్పొరేషన్ల పట్ల తమ విధానాలను రూపొందించుకొనేందుకు వీలుగా వీటిపై సమాచార వ్యవస్థను నెలకొల్పడం,

సహజ వనరులపై తమ శాశ్వత సార్వభౌమాధికార సూత్రాన్ని అమలుజరిపేందుకు అవసర మనుకొన్నప్పుడు వాటిని జాతీయం చేసే సార్వభౌమాధికార హక్కును వినియోగించుకునేందుకు యితర దేశాలకు సహాయపడటం.

అలీన దేశాలమధ్య సహకారాన్ని, అనుభవాన్ని సమగ్ర మార్పిడిని సాధించడం, ఆ అనుభవాన్ని అనేక దేశాలకు వివరించడం.

వాయవ్య సరిహద్దు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంఏర్పరచాలి

దావూద్ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 21

వాయవ్య సరిహద్దు రాష్ట్రం, బెలూచిస్తాన్‌లలో ప్రజా ప్రభుత్వం ఏర్పడాలని ఆఫ్ఘనిస్తాన్ అధ్యక్షుడు మహమ్మద్ దావూది అన్నారు.

కొలంబో నుండి పాకిస్తాన్‌లో నాలుగు రోజుల పర్యటనకు బయల్దేరే ముందు బి, బి. సి కి ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. అలాంటి పరిష్కారం 'న్యాయమైంది, స్నేహపూరిత"మైనది అని చెప్పారు.

"పాకిస్తాన్. ఆఫ్ఘనిస్తాన్‌ల మధ్య పూడ్చడానికి వీల్లేనంత అంతర మేమీలేదు" అని చెప్పారు.

వాయవ్య సరిహద్దు రాష్ట్రం బెలూచిస్తాన్‌లలో నేషనల్ అవామీపార్టీ, జమాయతె ఇస్లామీల మిశ్రమ ప్రభుత్వాన్ని 1973 ఫిబ్రవరిలో రద్దు చేశారు.

ఎం. సి. అంజనేయులు మృతి

కడప ఆగస్టు 20

కడపజిల్లా ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు, కందిమల్లాయపల్లె జిల్లా పరిషత్ హైస్కూలు హెడ్‌మాస్టరు శ్రీ యం. సి. అంజనేయులు ఈనెల 18 న గుండెపోటుతో మరణించారు.

రాజంపేటలో జరిగిన ఆయన అంత్యక్రియలకు పలువురు జిల్లా తాలూకా కమ్యూనిస్టు నాయకులు, టీచర్స్ ఫెడరేషన్, టీచర్స్ గిల్డు నాయకులు హాజరై శ్రద్ధాంజలి ఘటించారు.

శ్రీయుతులు విజయరామరాజు, సుబ్బరామిరెడ్డి, ఎల్లారెడ్డి, చంద్రహాస, కె సుబ్బన్న, శ్రీనివాసులరెడ్డి, దివాకర్ రెడ్డి ప్రభృతులు అంత్యక్రియలకు హాజరయ్యారు.

విజయరామరాజు, సుబ్బరామి రెడ్డి, వి సుబ్బయ్య.అంజనేయులు సేవలను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

శ్రీ అంజనేయులు జీవితాంతం వరకు కమ్యూనిస్టు ఉద్యమంతో సన్నిహిత సంబంధాలున్న వ్యక్తి.

ఆయన జిల్లా హెడ్ మాస్టర్ల అసోసియేషన్ అధ్యక్షులు, జిల్లా టీచర్సు గిల్డు నాయకులు, (వి. వి.)

క్రీడారంగం

నూజివీడులో అఖిలభారత చెడుగుడు (జూనియర్స్) పోటీలు

సెప్టెంబర్ 29 నుండి

నూజివీడు, ఆగస్టు 22

నూజివీడు స్పోర్టింగ్ క్లబ్ ఆధ్వర్యాన సెప్టెంబర్ 29 నుండి అక్టోబర్ 3 వరకూ 21వ అఖిలభారత చెడుగుడు రజితోత్సవ గోల్డ్ మెడల్ జూనియర్స్ పోటీలు నిర్వహించబడతాయి.

పోటీలలో పాల్గొనదలచినవారు సెప్టెంబరు 18 లోగా ఎంట్రీలను శ్రీ బి కొండలరావు కార్యదర్శి, స్పోర్టింగ్ క్లబ్ నూజివీడుకు పంపాలి

అక్టోబరు అయిదవ తేదీన ఫైనల్సులో విజేతలకు సినీనటుడు శోభన్‌బాబు బహుమతులను ప్రదానం చేస్తారు. మొదటి బహుమతికి ఆరు బంగారు పతకాలు రు 400 నగదు యివ్వబడుతుంది, రెండవ బహుమతి ఆరు సిల్వర్ కప్పులు, రు 200 నగదు యివ్వబడుతుంది.

ఇలెందు యువజన సమాఖ్యచే విఠల్‌రావు స్మారక పోటీలు

ఇల్లెందు, ఆగస్టు 20

ఇలెందు యువజన సమాఖ్య 21 వ పిట్‌శాఖ అధ్వర్యాన ఈనెల 13 నుండి 15 వరకు టి. విఠల్‌రావు మెమోరియల్ క్రీడల పోటీలు జరిగాయి.

ఈ పోటీలకు 13 వ తేదీన 21 వ యింక్లైన్ ఎస్. ఎం ఇ. శ్రీ జి. సంగమేశ్వరరావు ప్రారంభోత్సవం చేశాడు.

అనంతరం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ కె. అచ్యుతన్ శ్రీ సంగమేశ్వరరావులు ప్రసంగించారు.

అంతకుముందు యువజన పతాకాన్ని కాలరీ మేనేజరు శ్రీ సత్యనారాయణ ఆవిష్కరించారు.

ఈ నెల 15 వ తేదీన జరిగిన ముగింపు ఉత్సవ సభకు శ్రీ మామిడి రాజయ్య అధ్యక్షత వహించారు. ఆటల పోటీలలో గెలుపొందినవారికి డిస్పెన్సరీ సూపరింటెండెంటు శ్రీ పంచ్ బాబు బహుమతులు ప్రదానం చేశారు. తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ అచ్యుతన్, జిల్లాపార్టీ కార్యదర్శి శ్రీ పుల్వాడ నాగేశ్వరరావులు ప్రసంగించారు.

ఆదర్శ వివాహం

ఆదే వేదికపై శ్రీ టి.బాలరాజు, కోటమ్మల ఆదర్శవివాహం జరిగింది వివాహ కార్యక్రమానికి శ్రీ ఆర్. పోదయ్య అధ్యక్షత వహించారు.

సహజ సంపద రక్షణకు వర్ధమాన దేశాల పోరాటం

మాస్కో, ఆగస్టు 21

విదేశీ నూనె పరిశ్రమలో మిగతా శాఖలన్ని కూడా స్వాధీనం చేసుకోవాలని భారత్ తీసుకున్న నిర్ణయం, సహజ వనరులపై సార్వభౌమాధికారాన్ని పునరుద్ధరించుకొనేందుకు వర్ధమాన దేశాల్లో వస్తున్న ధోరణిని ప్రతిబింబిస్తోందని ఇక్కడ భావిస్తున్నారు.

1960-74 మధ్య 62 వర్ధమాన దేశాల్లో 875 పెద్ద విదేశీ కంపెనీలను జాతీయం చేయడమో ప్రభుత్వ కంట్రోలు క్రిందికి తేవడమో జరిగిందని టాస్ పేర్కొంది. ఈ ధోరణి తృతీయ ప్రపంచ దేశాల ఆర్థికాభివృద్ధిలో ముఖ్యాంశమవుతున్నదని తెలిపింది,

అలీన దేశాలు తమ సహజ సంపదపై సార్వభౌమాధికారాన్ని పటిష్టం చేసుకోవాలని కొలంబో శిఖరాగ్ర సభలో శ్రీలంక ప్రధాని సిరిమావో పిలుపును టాస్ ఉటంకించింది.

వి. రాధాకృష్ణమూర్తి మారిషస్ పయనం

హైదరాబాదు, ఆగస్టు 22

దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఆంధ్ర శాఖా కార్యదర్శి శ్రీ వేమూరి రాధాకృష్ణమూర్తి ఆగస్టు 23వ తేదీన మారిషస్ వెళ్ళుతున్నారు.

ఈనెల ఆఖరు వారంలో మారిషస్‌లో జరుగనున్న ద్వితీయ హిందీ ప్రపంచ మహాసభలలో పాల్గొనేందుకు ఆయన వెళ్తున్నారు

మహాసభల ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ దయానంద వసంతరాయ్ ఆయనను ఆహ్వానించారు. శ్రీ రాధాకృష్ణమూర్తి గత 30 సంవత్సరాలనుండి హిందీ ప్రచారోద్యమంలో పనిచేస్తున్నారు. ప్రపంచ హిందీ మహాసభలు జయప్రదం కావడానికి ఆంధ్ర శాఖకు కన్వీనరుగావుండి ఎంతో కృషి సలిపారు.

అక్టోబరులో స్వాతంత్ర్య సమర యోధుల సదస్సు

నాగపూర్, ఆగస్టు 21

అక్టోబరులో జరిగే అఖిలభారతస్వాతంత్ర్య యోధుల మహాసభకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ప్రారంభోత్సవం చేస్తారని సంఘాధ్యక్షుడు అబ్దుల్ షఫీదార్ నిన్న ఇక్కడ తెలిపారు

10 వేల మందికి పైగా స్వాతంత్ర్య యోధులు హాజరయ్యే ఈసభకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. బి చావన్ అధ్యక్షత వహిస్తారని ఆయన చెప్పారు.

భారత్-సోవియట్ వ్యోమగాముల సంయుక్త అంతరిక్ష యాత్ర

సోవియట్ వ్యోమగామి క్లిముక్ ఆశాభావం

భువనేశ్వర్, ఆగస్టు 22

భారత్ సోవియట్ వ్యోమగాముల సంయుక్త అంతరిక్ష యాత్ర కొద్దికాలం లోనే జరుగగలదనే ఆశాభావాన్ని సోవియట్ వ్యోమగామి సోవియట్, భారత మైత్రి సంఘ ఉపాధ్యక్షులు వి.జె క్లిముక్ నిన్న యిక్కడ వ్యక్తం చేశారు.

ఒరిస్సా ఇస్కస్ శాఖ మన దేశంలో పర్యటిస్తున్న సోవియట్-భారత్ మైత్రి సంఘ ప్రతినిధివర్గ గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో ఆయన ప్రసంగిస్తూ భారత్ తన వ్యోమగాములను త్వరలోనే తయారు చేసుకోగలదనే విశ్వాసాన్నివ్యక్తం చేశారు.

లోగడ జరిగిన సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్ భారత పర్యటన, ఇటీవల జరిగిన శ్రీమతి ఇందిరాగాంధీసోవియట్ పర్యటనతో భారత్. సోవియట్ మైత్రి బలపడిందని ఆయన అన్నారు.

తాను సందర్శించిన వివిధ సాంస్కృతిక, వినోదయాత్ర స్థలాలను ప్రస్తావిస్తూ భారత్ అభివృద్ధి పంథాలోపురోగమిస్తున్నదని తన ప్రజల సంక్షేమానికి, ప్రపంచ శాంతి పటిష్టతకు కృషి చేస్తున్నదని తన ప్రతినిధి వర్గ అభిప్రాయంగా ఆయన చెప్పారు.

ఒంగోలు లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన

పిల్లలకు ఉచిత వైద్యం

ఒంగోలు, ఆగస్టు 22

ఒంగోలు లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన ఒంగోలు గాడుగుపాలెంలో వున్నటువంటి ఘోషా హాస్పిటల్‌లో యీ నెల 22 నుండి ప్రతి ఆదివారం (సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు) పసిపిల్లలకు ఉచితంగా పోలియో మరియు ట్రిపుల్ యాంటిజన్ యింజక్షన్‌లు వేయబడునని ఒంగోలు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ వి. రామయ్య తెలిపారు.

ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రముఖ చిన్నపిల్లల డాక్టర్ శ్రీ యం. సోమసుందరరావుచే పరీక్ష చేయించి తగు మందులు ఉచితంగా యివ్వబడునని, పట్టణ ప్రజల్లెల్లరు ఈ సదవకాశమును వినియోగించుకొనవలసినదిగా ఆయన ఒక ప్రకటనలో ఆయన తెలియజేశారు . (వి. వి.)

అన్నపూర్ణ (A C) థియేటర్
ప్రారంభోత్సవ శుభసమయమున
మా హృదయపూర్వక శుభాకాంక్షలు

★

అన్నపూర్ణ ఫిలింస్

విజయవాడ, సికింద్రాబాద్,
గుంతకల్, తిరుపతి.

అన్నపూర్ణ [ఎ సి] థియేటర్ కు
మా శుభాకాంక్షలు

శ్రీ శ్రీనివాసా శానిటరీ స్టోర్స్

డీలర్లు ఇన్ శానిటరీ వేర్
★ హెడ్డాఫీసు విజయవాడ-1.
బ్రాంచి ఆఫీసు గుంటూరు-2.

అందాల అన్నపూర్ణ (ఎ సి) కి
★ మా శుభాకాంక్షలు

శ్రీ వెంకటేశ్వర జ్యూయలరి మార్టు

ప్రొ॥ జూ ఎల్లి వెంకటేశ్వరరావు
శివాలయం స్ట్రీట్, విజయవాడ-1
ఫోన్స్ ఆఫీసు 74552, రెసిడెన్సు 61956

అన్నపూర్ణ (A C) థియేటర్ ప్రారంభోత్సవ సందర్భముగా
మా శుభాకాంక్షలు

కరుణా స్టెయిన్‌లెస్ స్టీల్ & జనరల్ స్టోర్స్

ఇత్తడి రాగి స్టెయిన్‌లెస్ స్టీల్ మర్చెంట్స్
శాస్త్రి మార్కెట్ సెంటర్,
న్యూ పాత్వంచ

విజయవాడకు వినూత్న కాంతి అన్నపూర్ణ (ఎ సి)
శుభాకాంక్షలతో

అసోసియేటెడ్ మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్

రిటైల్ కెమిస్టు & డ్రగ్గిస్టు
11-31 24 పార్కు రోడ్
విజయవాడ-1. ఫోన్ : 77123

Phone } 7 437 OFF
61528 RES

With The Best Compliments
From

RAJESH MEDICAL AGENCIES

11-34-3 (East) BHAVANARAYANA STREET
VIJAYAWADA
AUTHORISED GOVT SUPPLIERS
For VETERINARRY PRODUCTS
OF
M/s GLAXO LABORATORIES (I) Ltd, BOMBAY

విజయవాడ ప్రేక్షకులకొక కానుక బంగారు కానుక అన్నపూర్ణ (A C)
శుభాకాంక్షలతో

పి. సూర్యచంద్రరావు

అంబికా ఏజన్సీస | డిస్ట్రిబ్యూటర్స్ & డీలర్స్
అంబికా అగరు కంపెని | కాల్‌టెక్స్ (ఇండియా) లిమిటెడ్
ఆఫీసు 73646 బంక్ 74189 ఇల్లు 61833
మరియు శ్రీ సత్యనారాయణ ఆయిల్ కంపెనీ
డీలర్స్ కాస్టార్ & లూబ్రికేటింగ్ ఆయిల్స్
P B No 376 బందరురోడ్డు — విజయవాడ - 2

అన్నపూర్ణ (A C) ప్రారంభోత్సవ సందర్భంగా
మా శుభాకాంక్షలు

శ్రీ కనకదుర్గా గ్లాబ్సు కంపెనీ

ఫోన్ 77621

ప్రొ॥ బట్లంకి బుల్లెబ్బాయి & సన్స్

తాండూర్, కడప, వేతంచర్ల నాపరాయి, పాలిష్ రాయి, పాలరాళ్ళు, బంగాళా పెంకులు దొరుకును
రైల్వే హాస్పటల్ ప్రక్కన
పూర్ణానందం పేట, విజయవాడ-3

GEETHA

[illegible] వినూత్నశోభ "అన్నపూర్ణ" (A.C.)



ప్రారంభకులు
ఎమ్మెల్యే శ్రీ ఎన్. టి. రామారావు

శ్రీ ఎ. కృష్ణమోహన్ రావు
మేనేజింగ్ పార్టనర్

శ్రీ టి. కె. విశ్వనాధరావు
మేనేజింగ్ పార్ట్‌నర్

నేడే 'బంగారు మనిషి' ప్రారంభిస్తున్న అందాల మహల్!

థియేటర్ మొత్తం ఎయిర్ కండిషను ముందున 21/6 అడుగులు గల పోయిర్ కూడా ఎయిర్ కండిషన్

1034 మంది ప్రేక్షకులకు సౌకర్యం గల ఈ థియేటర్ లో నాలుగు తరగతులు ఉన్నాయి

నాలుగు తరగతులకు పుష్ బ్యాక్ కుర్చీలు వాడబడ్డాయి

10 అడుగుల ఎత్తు 60 అడుగుల పొడవు వెండి తెరతో కన్నుల పండుగ చేస్తుంది ఇంత పెద్ద స్క్రీన్ విజయవాడలో ఏ థియేటరుకూ లేదు

థియేటరు ఎయిర్ కండిషన్ అయినప్పటికీ 18 ఫ్యాన్లు కూడా వున్నాయి

ఈ థియేటర్ లో ముందు సట్లపై కళ్ళు పెట్టాడు అనే మాట చెప్పనవసరం లేకుండా ప్రతి వరుసకు మధ్య బాగా ఖాళీ వుంచటం జరిగింది

వెస్టెక్స్ ప్రొజెక్టర్స్‌తో పాటు స్టీరియోఫోనిక్ సౌండ్ సిస్టమ్ ఆటోమేటిక్ డిమ్మర్ స్టార్ అమర్చడం జరిగింది

కొద్ది మార్పులతో 70 ఎం ఎం చిత్రాన్ని ప్రదర్శించుకొనే అవకాశాలు వున్నాయి.

ప్రేక్షకులకు అత్యంత ముఖ్యమైన టాయిలెట్ రూమ్స్ విషయంలో ఈ థియేటర్ కు ప్రత్యేకత వుంది స్త్రీలకు టాయిలెట్ రూమ్ థియేటర్ లోపలి భాగంలో ఏర్పాటు చేశారు

బాల్కనీపైన ప్రత్యేకంగా 16 సీట్లు గల బాక్సు ఒకటి ఏర్పాటు చేశారు

ఈ థియేటర్ నిర్మాణంలో సహకరించిన పెద్దలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు అందరికీ
మా కృతజ్ఞతలు
అన్నపూర్ణ
ఎ. సి. థియేటర్
యాజమాన్యం



అందాలు చిందే
అన్నపూర్ణ A/C
థియేటర్ కు
మా శుభాకాంక్షలు

Limca
is veri veri lime'n' lemoni

[illegible]వాడ బాట్లింగ్ కంపెనీ
రామవరప్పాడు : ఫోన్ నెం. 84-25
విజయవాడ

విజయవాడకే వినూత్న శోభనిచ్చే
అన్నపూర్ణ (ఎ. సి) కి
మా శుభాకాంక్షలు

శ్రీ కాశీ అల్యూమినియం వర్క్సు

ఇత్తడి, రాగి & స్టెయిన్‌లెస్ స్టీల్ వేర్ మాన్యుఫ్యాక్చరర్సు
బందరు రోడ్డు, విజయవాడ-1

With The Best Compliments to Annapurna A/c
SPECIAL MON SOON OFFER

NATIONAL CINEMA CARBONS

Attractive Prices as Follows

Size	*500 Pairs*	*100 Pairs*
6×7	1445-00	295-00
7×8	1710-00	355-00
8×9	2218-00	453-00

NAVRANG AGENCIES

Dist For National ARC Carbons & Emmopezinc Sheets
Nageswara Rao Pantulu Road, Gandhinagar,
VIJAYAWADA-3 PH 61555 Resi 77555

అన్నపూర్ణ (A C) ప్రారంభోత్సవ
శుభ సమయంలో మా శుభాకాంక్షలు
Phone No Off 77178 Resi 72171

విజయా జనరల్ ఏజన్సీస్

ప్రొ॥ పువ్వాడ కృష్ణమూర్తి
డిస్ట్రిబ్యూటర్సు అంబికా అగర్ బత్తీలు
మెయిన్ బజార్, విజయవాడ-1

విజయవాడ పట్టణానికే వినూత్న శోభనిచ్చే అన్నపూర్ణ (A C) కి
మా శుభాకాంక్షలు

సత్యనారాయణ ట్రేడర్స్

ఫోను 73217 P P రెసిడెన్సు 75631
స్టెయిన్‌లెస్ స్టీలు మ్యాన్యుఫ్యాక్చరర్సు
అలీబేగ్ వీధి, విజయవాడ-2

WITH BEST COMPLIMENTS

M/s E I. D Parry (India) Ltd.,

MADRAS-600001

With Best Compliments

★

MASTER ELECTRO PLATINGS

Mfgrs : Stainless steel ware
Autonagar, VIJAYAWADA-7
P No 86/430

WITH BEST COMPLIMENTS

Mohan Stationery Mart

Dealers In Paper & Stationery
Kaleswararao Road, Governorpet,
VIJAYAWADA-520 002
Proprietor B VENKATESWARA ROW
Phones Shop 73477 Resi 76838

With Best Compliments

Grams "RAMSANITARY" *Phone* : H O 76362 pp
B O 73247
Res 77566

SREE RAMA SANITARY STORES

H O sivalayam Street VIJAYAWADA-1
B O Prakasam Road VIJAYAWADA-2
DISTRIBUTORS 'PARRYWARE'
SALES PROMOTORS Hyderabad Asbestas
A. C Presure Pipes & AC Sheets

★

STOCKIST H & R Johnson Tiles Acco,
CP Bath Room Fittings
Leader & Jolete Gun Metal
Fittings

NAVRANG

Available All Kinds of Bath Room Fittings